ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 117, పేజీలు : 10+2 వెల : 8.00

అమెరికాలో ఇక దీపావళి సెలవు? 5లో

మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ




శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన టిడిపి మహానాడులో చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు. హాజరైన ప్రజానీకం

## ప్రపంచంలో ఎక్కడైనా
# తిరుగులేని తెలుగు జాతి

- సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా టిడిపి
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..
- ప్రస్తుతం పాలన రివర్స్ గేర్‌లో ఉంది
- టిడిపి 'మహానాడు'లో పార్టీ అధినేత చంద్రబాబు
- పసుపుమయంగా మారిన రాజమహేంద్రవరం
- అంచనాలకు మించి జనప్రభంజనం

**రాజమహేంద్రవరం బ్యూరో, మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడు పండుగకు అంచనాలకు మించి.. జనం తరలిరావడంతో మహానాడు సభా ప్రాంగణంతో పాటు.. రాజమహేంద్రవరం గోదావరి పరివాహక ప్రాంతం జన సంద్రంతో.. పసుపు రంగుల జెండాలతో పసుపు మయంగా మారడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. వడగాల్పును సైతం లెక్కచేయకుండా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం కిరువైపులా సుమారు పది కిలోమీటర్లు ట్రాఫిక్ స్తంభించింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ≫2

## కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

- ఉదయం 7.30కే పూజా కార్యక్రమం ఆరంభం
- అనంతరం జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ
- పాల్గొననున్న లోక్‌సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు
- స్పీకర్ ఆసనం కుడివైపున కొత్తగా రాజదండం 3లో
- బహిష్కరణ ప్రకటించిన 20 విపక్షాలు



# నీతి ఆయోగ్‌కు హాజరైన సిఎం

## జిడిపి వృద్ధిలో సేవలు, తయారీ రంగాలు కీలకం : సిఎం జగన్

**విజయవాడ,మే27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ సత్వర పురోభివృద్ధిని సాధిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 8వ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం జగన్ వివిధ అంశాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించే విధంగా పత్ర సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భారత్‌లో లాజిస్టిక్ రంగంలో వ్యయం ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యయం గణనీయంగా తగ్గాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సివుందన్నారు. దేశంలో సరుకు రవాణా కారిడార్, జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం చేస్తున్న వ్యయం ప్రశంసనీయమన్నారు. ఏపీలో కూడా పోర్టు ఆధారిత రవాణా అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారంతో ≫2



నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్

# పశువులకు బీమా సౌకర్యం

- బీమా ప్రీమియంలో 80శాతం ప్రభుత్వమే చెల్లిస్తోంది
- పాడి పశువుల ఆరోగ్యం కోసం కెటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు
- అందుబాటులో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలు: సిఎం జగన్



**విజయవాడ,మే27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాడిపశువులన్నింటికీ బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.పాడి రంగంలో ప్రమాదవశాత్తు,రోగాల వల్ల పశువులు చనిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులను అధిగమించాలనే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. పశునష్టం వలన రైతులు నష్టపోకుండా ఏపీ పశు బీమా పథకాన్ని అమలుకు చర్యలు తీసుకుంది.ఈ విషయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలకు అనుగుణంగా అధికారులు కార్యచరణ చేపట్టారు పాడిరైతులకు, జీవాల పెంపకందారులకు బీమా పథకం తోడ్పడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. పశు బీమా మొత్తంలో 80శాతం ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తోందన్నారు. ఇందుకు సంబంధించినంశాలపై సీఎం జగన్ తరచు పశుసంవర్థక శాఖాధికారులతో ఇంటరాక్ట్ అవుతున్నారు.ఆ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో పశువుల సంరక్షణకు ప్రభుత్వం కీలక చర్యలను తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసే సందర్భంలో పశు సంవర్ధక రంగంలో సంచలనాత్మక సంస్కరణలను తీసుకుని వస్తోన్నట్లు వెల్లడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను ఆరోగ్యవంతంగా పెంచడంతోపాటుగా పాల ఉత్పత్తి పెంచుతామన్నారు.పశువులకు ఏ ఆరోగ్య సమస్యలు వస్తే,పాడిదారుల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే కేటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తామన్నారు.

పశువైద్యశాలల్లో నాడు,నేడు కింద పనులు చేపట్టాలన్నారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమను అనుసంధానం చేసి పలు సదుపాయాలను అందుబాటలోకి తీసుకుని వస్తున్నామన్నారు.పాడిపశువులతో పాటు ఇతర పశువులకు.పెంపుడు జంతువులకు సైతం ఉపకరించే రీతిలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇదే అంశంపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారిక ఆదేశాల్లో పశువులు అనారోగ్యానికి గురైతే సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబరు 1962ను ఏర్పాటు చేసామన్నారు.ఈ నెంబరు పాడి రైతులకు కచ్చితంగా తెలియాలన్నారు. ప్రతి పశువుల ఆస్పత్రి,గ్రామ సచివాలయ కేంద్రాల వద్ద ఈ నెంబరు 1962 నెంబరు గురించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం పాడి పశువులతో పాటు, పెంపుడు జంతువులకు అత్యవసరమైన, నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ వాహనాల నిర్వాహణకు కూడా మన ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ... ఒక్కొక్క వాహన ≫2



# 31దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఎంపికి తాత్కాలిక ఊరట

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో అవినాష్ రెడ్డిపై వచ్చే బుధవారం వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో అదే రోజున అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఇస్తామని వెకేషన్ బెంచ్ వెల్లడించింది.

వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న అవినాష్ రెడ్డి సిబిఐ తనను అరెస్టు చేయకుండా వుండేందుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతుండడం విదితమే. ఇదే క్రమంలో ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో గురువారం నుంచి వాదనలు కొన సాగుతుండడం విదితమే. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు మొదలైన వాదనలు మధ్యాహ్నం వరకు సాగాయి. ఈ సందర్భంగా అటు సిబిఐ తరపున, ఇటు వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపున న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. మొదట సిబిఐ తరపున వాదనలు వినిపించిన అదనపు సోలిసిటర్ జనరల్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి సిబిఐకి సహకరించడం లేదని, విచారణకు పిలిచిన ప్రతీ సారి ఏదో ఒక సాకుతో దుమ్మా కొడుతున్నాడని తెలిపారు. వివేకా హత్య కేసు విచారణ ముందుకు సాగకుండా అవినాష్ రెడ్డి అడుగడుగునా అడ్డుకుంటున్నాడని ఆయన వాదించారు. ≫6

## సచివాలయ ఉద్యోగుల బదలీ
# నేటినుంచి ఆరంభం

### ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ 3 వరకు గడువు

**విజయవాడ, మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రక్రియ ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతుంది,ఆన్‌లైన్‌లో బదిలీ దరఖాస్తుల సమర్పణకు ఉద్యోగులకు జూన్ 3వతేది వరకు అవకాశం కల్పించారు.ఆన్‌లైన్‌లో జిల్లాల పరిధిలో గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల సంబంధిత శాఖ ఈ నెల 28 ఖాళీల వివరాలు నమోదు చేస్తోంది.వాటిని బట్టి గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగులు బదిలీలకు ఆన్‌లైన్ చేసుకో వచ్చు. ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తుల సమర్పణకు ఆఖరు తేది జూన్3గా ఉంటుంది.జూన్6వ తేది దరఖాస్తుల పరిశీలనకు చివరి తేదిగా నిర్ణయించారు.

వెబ్ ర్యాంకు లిస్టుతో పాటు బదిలీలో ఉద్యోగికి కేటాయించిన మండలం లేదా పట్టణం వివరాలు అదే రోజు వెల్లడిస్తారు.తిరస్కరించిన దరఖాస్తులు,తిరస్కరణ కారణాలతో కూడిన జాబితాను అదే రోజు తెలిపుతారు. బదిలీ అయిన ఉద్యోగులకు కేటాయించిన మండలం లేదా పట్టణానికి సంబంధించి జూన్ 8,9,10 తేదిల్లో నిర్వహిస్తారు.

ఈ మూడు రోజుల్లోనే బదిలీలో కొత్తగా కేటాయించిన సచివాలయ వివరాలతో ట్రాన్స్‌ఫర్ పత్రాలు అందిస్తారు జూన్10వ తేదిన జిల్లా కలెక్టర్లుకు బదిలీలపై అభ్యంతరాలు ఉంటే తెలుపుకునే అవకాశం కల్పించారు.వేరే జిల్లాలకు బదిలీలకు వెళ్లాలనుకునే వారు ఈ నెల28నుంచి ప్రకటించిన ఖాళీలను అనుసరించి జూన్3లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి.

వారికి జూన్ 8వ తేదిన బదిలీలకు వీరు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు.బదిలీలు అయ్యాక ఉద్యోగులక వ్యక్తిగత కౌన్సిలింగ్‌ను జూన్ 8,9, 10 తేదిల్లో నిర్వహిస్తారు.ఈ మూడు రోజుల్లోనే బదిలీ పత్రాలు ఇస్తారు.

## జగ్గయ్యపేటలో విషం చిమ్మిన కెమికల్ ఫ్యాక్టరీ

### పలువురికి తీవ్ర అస్వస్థత

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ శివారులోగల ఆటోనగర్‌లో ఇటీవల వెలిసిన ఎస్‌ఎల్ ఫార్మాసిటికల్ కెమికల్ ఫ్యాక్టరీలో శనివారం ఉదయం ప్రమాదం సంభవించింది. కార్మికులు పనిచేస్తున్న రియాక్టర్స్ వద్ద విషవాయువులు లీక్ కావటంతో నాలుగురు కార్మికులపై దీని ప్రభావం పడింది. వీరిలో అస్సాంకు చెందిన ఇరువురుకార్మికులు హబిబుల్ రహ్మాన్, జైలూర్ రహమాన్ పరిస్థితి విషమంగా ఉండగా మరో ఇద్దరికి ప్రాణాపాయం తప్పింది. అపాయంలో వున్న ఇరువురు కార్మికులతోపాటు మరోక కార్మికుడు శివప్రసాద్‌లకు ప్రభుత్వవైద్యశాలలో చికిత్స చేసిన అనంతరం వారిని విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకుని నందిగామ ఆర్‌డిఓ రవీంద్రరావు, డిప్యూటిఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఫ్యాక్టరీస్ ≫10



## తిరుమలలో అధునాతన
# భద్రతా వ్యవస్థ!

### గంటకు 5,500మంది భక్తుల్ని తనిఖీచేసేలా బాడీ స్కానర్లు

### వెంకన్న ఆలయ రక్షణపై మరింత దృష్టి

**పి.పద్మనాభమ్/తిరుమల**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయానికి రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం,రాష్ట్రపోలీసుశాఖ అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆలయంలోనికి ప్రవేశించే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 మార్గాల వద్ద, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్ల మధ్యలో విమానాశ్రయం తరహాలో భద్రతలో భాగంగా భక్తులను, లగేజీలను నిశితంగా తనిఖీ చేస్తున్నారు. భక్తుల రద్దీ మరింత ఎక్కువైతే భక్తులను తనిఖీ చేయడంలో భద్రత బలగాలు ఒకింత నిర్లిప్తతో వ్యవహరిస్తున్నట్లు టిటిడి ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. దీన్ని కొంతవరకు నియంత్రించి గంటకు 5,500మంది భక్తులను మరింత క్షుణ్ణంగా పూర్తిస్థాయిలో తనిఖీ చేసేందుకు విదేశాల్లోని విమానాశ్రయాల్లో అమలవుతున్న భద్రతా వ్యవస్థను బాడీస్కానర్స్‌ను ఏర్పాటు చేసేదిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ మార్గంలో ప్రవేశిస్తున్న భక్తులు ఎవరు, వారి కదలికలను మరింత క్షుణ్ణంగా గమనించేందుకు వీలుగా అత్యుత్తమ సాంకేతిక భద్రతా వ్యవస్థను ఏర్పాటుకు కూడా కార్యాచరణ రూపొందించారు. దీనివల్ల మరింతగా భద్రత కట్టుదిట్టం చేయవచ్చనే ఉన్నతాధికారుల ఆలోచనకు కార్యరూపం దాల్చినట్లవుతుంది. సరిగ్గా ఇరవై రోజుల క్రిందట రోజువారీగా భక్తులు పెద్దసంఖ్యలో ఏడుకొండలస్వామి దర్శనానికి రావడంతో ఏకంగా తెలంగాణా కరీంనగర్‌కు చెందిన ఓ భక్తుడు తనిఖీలను దాటుకుని సెల్‌ఫోన్‌తో ఆలయంలోనికి ప్రవేశించాడు. ఆనందనిలయంలోపల బంగారువాకిలి నుంచి వైకుంఠద్వారం, ఆనందనిలయం నలుదిక్కులు, విమానవేంకటేశ్వరస్వామి వరకు వీడియో చిత్రీకరించాడు. ఈ వీడియోను ఆ భక్తుడు తను ప్రయాణించిన బస్సులోనే సెల్‌ఫోన్‌లో వీక్షించాడు. బస్సులో ఉన్న తోటి భక్తులు దీనిపై ఒకింత ఆశ్చర్యం వ్యక్తంచేయడం, చివరకు రెండు రోజులతరువాత సామాజిక మాధ్యమాల్లో ≫2

# అణగారిన వర్గాల అభ్యున్నతికి సిఎం పెద్దపీట



కోకాపేట్‌లో జరిగిన పద్మశాలీ ఆత్మగౌరవ భవన భూమి పూజ సభావేదికపై ప్రసంగిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- ఘనంగా పద్మశాలీల ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమిపూజ

**హైదరాబాద్ (నార్సింగి), మే 27, ప్రభాతవార్త :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు కష్టపడుతున్నారని, బడ్జెట్‌లో ఈ వర్గాలకు పెద్దపీట వేశారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో పద్మశాలీ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీశ్‌రావు మాట్లాడుతూ రాజధాని నగరంలో పద్మశాలీలకు రూ.150 కోట్ల విలువచేసే రెండున్నర ఎకరాల భూమితోపాటు భవన నిర్మాణానికి రూ.5 కోట్లు సిఎం కెసిఆర్ కేటాయించారని స్పష్టం చేశారు.

పద్మశాలీలకు ఈ సంవత్సరం బతుకమ్మ చీరల కోసం రూ.350 కోట్లను కేటాయించామని, ఇప్పటివరకు నేత కార్మికుల సంక్షేమాభివృద్ధికి రూ.5,800 కోట్లను ఖర్చు చేశామని స్పష్టం చేశారు. నేతన్నలకు కార్పొరేషన్లు, బోర్డులు ఏర్పాటుచేసి బీమా, సబ్సిడీలు, పించన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం వారిపై జీఎస్‌టిని విధించ దంతోపాటు జాతీయ జెండాల తయారీలో ఆ కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన పదవులను వదులుకొని తుదిశ్వాస వదిలే వరకు పోరాడారని, ఆయన నుంచి స్ఫూర్తి పొందే సిఎం కెసిఆర్ తనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన అన్ని పదవులు వదులుకొని ఉద్యమించి, స్వరాష్ట్రం సాధించి పెట్టారన్నారు. బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి సముచిత స్థానం కల్పించామన్నారు. అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలువాలని, వచ్చే ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

అనంతరం మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ప్రభుత్వాలన్నీ బీసీ కులాల ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారని, సిఎం కేసీఆర్ మాత్రం ఆత్మగౌరవ భవనాలు కట్టిస్తూ, వేల కోట్ల రూపాయలను వారి సంక్షేమాభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. 350 గురుకులాలు ఏర్పాటుచేసి, అణగారిన వర్గాల బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తున్నారన్నారు.

ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతన్న, నేతన్నలు రెండు కళ్ల వంటి వారన్నారు. ఒకరు అన్నం పెడుతుంటే మరొకరు గుడ్డలు ఇస్తున్నారని తెలిపారు. ఉద్యమం సమయంలో సిఎం కెసిఆర్ నేతన్నల కోసం జోలె పట్టుకొని డబ్బులు తెచ్చి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు బతుకమ్మ చీరలు తయారుచేసే పనిని వారికి ఇచ్చి ఉపాధి పెంచారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వరంగల్ మేయర్ సుధారాణి, పలువురు పద్మశాలీ కుల సంఘం పెద్దలు, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్‌చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్‌లతోపాటు వందలాది మంది పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.



ముగింపు వేడుకల్లో ప్రసంగిస్తున్న చినజీయర్‌స్వామి

## రామకృష్ణ మిషన్ సేవలు మరువలేనివి

### త్రిదండి చినజీయర్‌స్వామి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 27, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా రామకృష్ణ మిషన్ అందిస్తున్న సేవలు మరువలేనివని పద్మభూషణ్ త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. శనివారం దోమలగూడలోని రామకృష్ణమఠంలో రామకృష్ణ మిషన్ 125 సంవత్సరాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చినజీయర్‌స్వామి మాట్లాడుతూ రామానుజాచార్యుడు ఆనాడే నిమ్న జాతులకు దేవాలయ ప్రవేశం చేయించి, అందరినీ సమానంగా ఆదరించారని గుర్తు చేశారు. భారత సనాతన సంప్రదాయాలను, సంస్కృతిని అందరికీ తెలియచేశారని అన్నారు. ఈ సందర్భంగా 11వ శతాబ్దిలో రామానుజాచార్యుడు ప్రతిపాదించిన వేదాంత దర్శనం విశిష్టాద్వైతం గురించి వివరించారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అద్వైతం సిద్ధాంతం గురించి అమెరికా ఆర్ష విద్య గురుకులం ఉపాధ్యక్షులు స్వామి తత్వవిదానంద సరస్వతి, ద్వైత సిద్ధాంతం గురించి కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య వీర నారాయణ, ఎన్.కే.పాండురంగి వివరించగా రామకృష్ణ వివేకానంద వేదాంత సంప్రదాయాల గురించి బేలూరు రామకృష్ణ మిషన్ వివేకానంద ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన స్వామి ఆత్మప్రియానంద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డీజీపీ అంజనీకుమార్, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటులో నిర్లక్ష్యం

### ప్రభుత్వ అధీనంలోనే విద్యుత్ సరఫరా

### బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** బీబీనగర్ ఏయిమ్స్ నిర్మాణం తుది దశకు చేరుకుందని, ఈ నేపథ్యంలో పేద రోగులకు ఆధునిక వైద్యం అందించే విషయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఉండాలంటే సబ్‌స్టేషన్ ఒక్కటే మార్గమని బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి, విద్యుత్ సరఫరా అనేది రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో 33/11 సబ్‌స్టేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్ తదితర పరికరాల సేకరణను యాజమాన్యం ప్రారంభించిందన్నారు. దీని కోసం రూ.1360కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ పరికరాలు సక్రమంగా పనిచేయాలనంటే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రత్యేక సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ఎయిమ్స్-బీబీనగర్ యాజమాన్యం ఇప్పటికే ప్రభుత్వానికి లేఖలు రాసిందని, అయినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. సబ్ ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగిన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

## కల్తీ లేని ఉత్పత్తులే ప్రభుత్వ లక్ష్యం


### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** కల్తీ లేని ఉత్పత్తులే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో విజయ బ్రాండ్ వంట నూనెలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ఉత్పత్తులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన విజయ బ్రాండ్ వంట నూనెలను అందరూ ఆదరించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, రైతు బజార్లలో ఔట్ లెట్ల ఏర్పాకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయిల్ ఫెడ్ ఏటా వెయ్యి కోట్ల రూపాయల లావాదేవీలతో, 100 కోట్ల లాభాల్లో ఉందని తెలిపారు.

## గోబెల్స్ ప్రచారానికి వారసులు మీరు, సిఎం

### మంత్రి హరీశ్‌రావును ప్రశ్నించిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** గోబెల్స్ ప్రచారానికి అసలు సిసలు వారసులు మీరు, మీ ముఖ్యమంత్రి అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రగతిపై ప్రతిపక్షాలు చేసేది గోబెల్స్ ప్రచారం అయితే తొమ్మిది సంవత్సరాలుగా అబద్ధాల పాలన చేసే మిమ్మల్ని ఏమనాలి హరీశ్‌రావుగారూ అంటూ ప్రశ్నించారు. బంగారు తనక అని చెప్పి 4.50 లక్షల కోట్లు అప్పుల కుప్ప చేశారన్నారు. అంత అప్పు చేసినా రుణమాఫీకి డబ్బులేదు, డబుల్ బెడ్ రూం ఇళ్లకు డబ్బులేదు, కొత్త పెన్షనలకు డబ్బులేదు, చిరవకు జీతాలు ఇవ్వడానికి దిక్కులేని పరిస్థితి అన్నారు. మీరు చేసిన అప్పులకు రూ.30వేల కోట్ల మిత్తిలే కట్టాలన్నారు. వెనుకబాటు నుంచి రాష్ట్రాన్ని మీ ధనదాహంతో అంధకారంలోకి నెట్టారన్నారు. మీ అరాచకాలను ప్రశ్నిస్తే అరెస్టులు, గృహ నిర్బంధాలు అన్నారు. మీ గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టి దొంగల పాలనను అంతం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.



గండిపేటలోని యూనియన్ బ్యాంక్ పైఅంతస్తులో ఎగిసి పడుతున్న మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

### గండిపేట్‌లోని యూనియన్ బ్యాంక్‌లో

## భారీ అగ్నిప్రమాదం

### పెద్దఎత్తున ఆస్తి నష్టం

**హైదరాబాద్ (నార్సింగి), మే 27, ప్రభాతవార్త :** శనివారం ఉదయం రంగారెడ్డి జిల్లా గండిపేటలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగింది. అగ్నిమాపక, మున్సిపల్, పోలీసు విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే... గండిపేటలోని యూనియన్ బ్యాంక్ పైన ఉన్న 3,4.అంస్థులలలో యూజుడ్ ఎట్ డాట్ కామ్ ఆఫీసు ఉంది. ఈ ఆఫీసులో ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల రిపేయిర్, రీసేల్ నడుస్తుంటుంది. శనివారం ఉదయం ఒక్కసారిగా మూడో అంతస్థులో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడడంతో స్థానికులు గుర్తించి 100.కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన నార్సింగి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, నార్సింగి మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 4.ఫైర్ ఇంజన్‌లు పెద్ద ఎత్తున నీటిని చల్లి మంటలను అదుపులోకి తెచ్చాయి. కింది అంతస్థులోనే యూనియన్ బ్యాంక్ ఉండడంతో అధికారులు డబ్బులు ఎక్కడ కాలిపోతాయోనని ఆందోళన చెందారు. కిందికి మంటలు వ్యాపించకుండా పకడ్బంధీ చర్యలు తీసుకున్నారు. బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వచ్చి డబ్బులను హెడ్ ఆఫీసుకు తరలించినట్లు తెలిసింది. 3.4,అంతస్థులలోనే పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగింది. సకాలంలో అధికారులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం జరిగిన భవనానికి కేవలం ఒకే వైపు నుంచి ఫైర్ అధికారులు నీటిని చల్లగలిగారు. మిగితా మూడు వైపులకు వెళ్లే వీలు లేకపోవడంతో మంటలు అదుపులోకి తీసుకు రావడానికి సమయం పట్టింది.

### కర్ణాటకలో బిజెపి మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తేస్తామంటే

## సిఎం కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదు?

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** కర్ణాటకలో బిజెపి మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తేస్తామంటే సిఎం కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు వినోద్‌రెడ్డి, నిరంజన్, ఫిరోజ్‌ఖాన్, కార్పోరేటర్ విజయారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వి.హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీలో గొప్ప మార్పు కనిపిస్తుందన్నారు. లారీలో ప్రయాణించి వారి సాధక బాధకాలు తెలుసుకుంటున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ఉన్న సమస్యపై రాహుల్‌గాంధీ గొంతెత్తి మాట్లాడుతున్నారన్నారు. బిసి ప్రధానమంత్రి అని చెప్పుకునే మోడి కనీసం కేంద్రం బిసి శాఖను ఏర్పాటు చేయలేకపోయిందన్నారు. కుల గణన చేయడానికి బిజెపి బయపడుతుందన్నారు. మేము అధికారంలోకి రాగానే జనగణన చేపడతామని చెప్పారు. బిఆర్ఎస్ ఎందుకు కులగణన గురించి మాట్లాడటం లేదన్నారు. జీతాలకు డబ్బులు లేవు కానీ, బిసి బంధు ఇస్తాననడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రయోజనం కోసం ప్రభుత్వం డబ్బును కెసిఆర్ ఖర్చు పెడుతున్నారన్నారు. బిసిలకు 40శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. బిసి గర్జనకు రావాలని సిద్ధరామయ్యను ఆహ్వానిస్తున్నామని, మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. కర్ణాటకలో రిజర్వేషన్లు ఎత్తేస్తామని ప్రకటిస్తే అసదుద్దిన్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కెసిఆర్, అసదుద్దిన్ ఇద్దరు ఒక్కటే అన్నారు.

## లిక్కర్ స్కాంపై చర్చకే కెసిఆర్‌తో కేజ్రీవాల్ భేటీ

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం గురించి చర్చించేందుకు తెలంగాణ సిఎం కెసిఆర్, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ భేటి అయ్యారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాపు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇక్కడ సిఎం కెసిఆర్, అక్కడ ప్రధాని మోడిలు జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. పార్లమెంటు వ్యవస్థపై బిజెపి చిత్తవుద్ధి ఏమిటో చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై మోడికి విశ్వాసం ఉందా అంటూ ప్రశ్నించారు. ప్రజలు తిరగడబడితే నల్ల చట్టాల విషయంలో బిజెపితోక ముడించిందో, భవిష్యత్తులో బిజెపి పరిస్థితి ఇక అంతే అన్నారు. బిజెపి పాలన మాకొద్దు అని జనం చేతులు ఎత్తి దండం పెడుతున్నారన్నారు. దేశంలో ఆర్డినెన్స్‌ల ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బిజెపి ప్రభుత్వం అన్నారు. పార్లమెంటు భవనం ఏదైనా బిజెపి అప్రజాస్వామిక పాలనలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నల్లధనం తెస్తామని చెప్పారు అది ఏమైందని ప్రశ్నించారు. పార్లమెంటులో నల్లధనం గురించి చర్చించే దమ్ము బిజెపికి ఉందా అన్నారు. ఉద్యోగాల గురించి డిబేట్ చేసే ధైర్యం మోడికి ఉందా అంటూ ప్రశ్నించారు. ఆదానీ కంపెనీలలో పెట్టుబడుల గురించి మాట్లాడట మంటే మోడికి ఎందుకు భయపడుతున్నారన్నారు. మోడి లాంటి వారికి పార్లమెంటుపై నమ్మకం లేని వ్యక్తికి పార్లమెంటు కొత్త భవనం అయితే ఏంటి? పాతభవనం అయితే ఏమిటనన్నారు. లిక్కర్ స్కాం గురించి చర్చించేందుకు కెసిఆర్, కేజ్రీవాల్ భేటీ అయ్యారని, కేజ్రీవాల్ పక్కనే ఉండే అన్న హజారే ఎటుపోయారంటూ ప్రశ్నించారు.

### ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇక్కడ కెసిఆర్, అక్కడ మోడీ జిమ్మిక్కులు

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

## బిసిలకు 40శాతం రిజర్వేషన్లపై పిఎసిలో నిర్ణయం హర్షణీయం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పిఏసి సమావేశంలో బిసిలకు 40శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ఈ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం హర్షించదగినదన్నారు. ఇటీవలే రాహుల్‌గాంధీ జనగణణ చేయాలని లేఖ రాశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసి ప్రధానమంత్రి అని చెప్పుకునే మోడి కనీసం కేంద్రం బిసి శాఖను ఏర్పాటు చేయలేకపోయారు. కులగణణ చేయడానికి బిజెపి బయపడుతుందన్నారు. కానీ మేము అధికారంలోకి రాగానే జనగణన చేపడతామని రాహుల్‌హామి ఇచ్చారు. బిఆర్ఎస్ ఎందుకు కులగణన గురించి మాట్లాడటం లేదన్నారు. జీతాలకు డబ్బులు లేవు కానీ, బిసి బంధు ఇస్తాననడం కెసిఆర్ బిసిలను మోసం చేయడమే అన్నారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రయోజనం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ డబ్బును కెసిఆర్ ఖర్చు పెడుతున్నారన్నారు. కెసిఆర్‌కు, మోడికి చిత్తశుద్ది ఉంటే బిసిలకు 40శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.




సికిందరాబాద్ స్టేషన్ నుంచి ప్రారంభిస్తున్న ఐదో భారత్‌గౌరవ్ రైలు

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 5వ భారత్‌గౌరవ్ రైలు ప్రారంభం

**హైదరాబాద్ (మెట్టుగూడ), మే 27, ప్రభాతవార్త:** టూరిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌గా రెండు తెలుగు రాష్ట్రాల ట్రైన్ ప్రాయాణికుల నుంచి మంచి ఆధరణ పొందుతున్న భారత్ గౌరవ్ రైలు ఐదవ ట్రిప్పును అధికారులు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి శనివారం ప్రారంభించారు. భారత్ గౌరవ్ ట్రైన్‌ను నాలుగు ట్రిప్పులు పంపి విజయవంతంగా నడుస్తుండటంతో మరో భారత్ గౌరవ్ ట్రైన్ ట్రిప్‌ను దక్షిణ మధ్యరైల్వే అధికారులు ప్రారంభించారు. ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.ఆర్.కె రెడ్డి జెండా ఊపీ ప్రారంభించారు. అంతకు ముందు ప్రయాణికులకు ఆన్ బోర్డు క్యాటరింగ్ సౌకర్యాలను ఆయన పరిశీలించి టూర్ ప్యాకేజీ వివరాలను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కాగా ఈ ట్రైన్ రెండు తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు దేశంలోని తూర్పు, ఉత్తర భాగంలోని కొన్ని పురాతన, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు రైల్వే ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుంది. కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట మొదలైన 8 ప్రదేశాల ప్రయాణికులు ఈ ట్రైన్ ద్వార ఎక్కేందుకు, దిగేందుకు సౌకార్యాన్ని అందిస్తుంది. 8 రాత్రులు 9 పగల్ల వ్యవధిలో పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ వంటి ఆధ్యాతిక ప్రదేశాలకు తీసుకెళ్లుతారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ భారత్ గౌర్ టూరిస్ట్ రైలుకు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. పర్యాటక ప్రయాణికుల కోరికలను అత్యత అనుకూలమైన రీతిలో ఈ ట్రైన్ నెరవేరుస్తుందన్నారు. సాంస్కృతికంగా, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శిం చేందుకు ప్రయాణికులకు ఈ ట్రైన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పాటు ఐఆర్‌సిటీసీ గ్రూప్ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అబద్ధాలు, దోపిడీకి తొమ్మిదేళ్లు

### ఏఐసిసి అధికార ప్రతినిధి కన్నయ్యకుమార్

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి అబద్ధాల ప్రభుత్వానికి, దోపిడీకి తొమ్మిది సంవత్సరాలు నిండిందని ఏఐసిసి అధికార ప్రతినిధి కన్నయ్యకుమార్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల శివసేనారెడ్డి, బెల్లయ్యనాయక్, రోహిన్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖరరెడ్డిలతో కలిసి మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది సవాళ్ల అనే పుస్తకాన్ని ఏఐసిసి తరుపున ప్రచురించామన్నారు. నౌ పాల్, నౌ సవాల్ అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. మోడీ మాట్లాడిన మాటల్లో నుంచే ఈ తొమ్మిది సవాళ్లను ప్రశ్నిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి ప్రభుత్వం అనడం కంటే మోడి ప్రభుత్వం అనడమే కరెక్టు అన్నారు. 100 రోజుల్లో నల్లధనం బయటకి తీస్తామనిఅన్నారు. అధికారంలోకి వస్తే 100 స్మార్ట్ సిటీలు నిర్మిస్తామన్నారు. మహిళల భద్రత ఉంటుందన్నారు. కానీ ఎక్కడా లేదన్నారు. తొమ్మిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం చేసింది ఏమిటని ప్రశ్నించారు. మేం వేసే తొమ్మిది ప్రశ్నలకు కేవలం మా తరుపున కాదు, దేశ ప్రజల తరుపున అడుగుతామన్నారు. తప్పులు చేసిన వాళ్లంతా బిజెపి వాషింగ్ మిషన్‌లోకి వెళ్లి పవిత్రంగా మారుతున్నారన్నారు. ఆధాని అభివృద్దే దేశ అభివృద్ధి అనుకుంటున్నారన్నారు. రైతులు అభివృద్ధి అవుతుంటే అమిత్ షా తన కొడుకుని రైతుగా ఎందుకు చేయలేదన్నారు. మేకిన్ ఇండియా విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మోడి ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతుందన్నారు. మోడి ప్రధాని అయిన తరువాత పేదవాళ్ల సంఖ్య పెరిగిందన్నారు. ఆదానీ షెల్ కంపెనీల్లో పెట్టుబడులు ఎవరివో ఎందుకు చెప్పడం లేదన్నారు.

తొమ్మిది సంవత్సరాలో మోడి ఒక్క మీడియా సమావేశం నిర్వహించలేదన్నారు. బిజెపి వాళ్లు కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకం అంటామని, కానీ మిత్ర రాజకీయాలకు వ్యతిరేక అని చెప్పలేదన్నారు. పుల్వామా ఘటనకి ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించినా ప్రభుత్వం వినలేదన్నారు. ఓబిసి అని చెప్పుకునే ప్రధాని కులగణనకు ఎందుకు ఒప్పుకోవడం లేదన్నారు. మై పార్లమెట్ మై ప్రైడ్ అంటున్న మోడి మన పార్లమెట్ మన ప్రైడ్ అనలేకపోతున్నాడు అన్నారు. పిఎం కేర్ ఫండ్ పిఎం కోసమే ఏర్పాటు చేశారని, అందుకే వివరాలు బయటకు చెప్పడం లేదన్నారు.

కరోనా వ్యాక్సిన్ కోసం డబ్బులను పెట్రోల్ రేట్ల నుంచి లాగుతున్నారన్నారు. మోడి విశ్వగురువు అయ్యారనే నినాదంతో బిజెపి ఈసారి ఎన్నికలకు వెళ్తుందన్నారు.

# ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ?

- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్
- అమరవీరుల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు
- టిఎస్‌పిఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** తెలంగాణలో గత తొమ్మిదేళ్లకుపైగా నియంత పాలన, ఫామ్‌హౌస్ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయానికి రాకుండానే లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ప్రభుత్వం సీక్రెట్ జీవోలు, చీకటి ఒప్పందాలతో నడుస్తుందని, అసెంబ్లీ సాక్షిగా హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తానన్న హామీ గాలికి కొట్టుకుపోయిందని, అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో వారి కుటుంబాలకు న్యాయం జరుగనేలేదని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేస్తానన్న కెసిఆర్ అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లయినా రుణమాఫీ చేయలేదని, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్ర లీకేజీలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారుల హస్తం, ఆగని రైతుల ఆత్మహత్యలు, మత్స్యకార సంఘాలను బడా కాంట్రాక్టర్ల చేతిలోపెట్టి పేద ముదిరాజ్, గంగపుత్రుల పొట్ట కొట్టింది వాస్తవం కాదా అని శనివారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు.

ధరణి పోర్టల్ ఎవరి ప్రయోజనాల కోసం తెచ్చారు.. ఎంతమంది పేదల అసైండ్ భూమిని నిషేధిత జాబితాలో చేర్చారో తెలపాలని, గిరిజనులు, ఆదివాసీలకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతామన్న హామీ నెరవేర్చలేదని, వారి పోడు పట్టాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాకారమై గడచిన పదేళ్లలో ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలని నిలదీస్తూ వీటిని బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీలో కమిషన్ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి, ఎఐలను ఎందుకు అరెస్టుచేసి జైలుకు పంపలేదని ప్రశ్నిస్తూ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బోర్డును వెంటనే రద్దుచేయాలని, ఆ తర్వాతనే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించాలన్నారు. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం శ్వేపత్రం విడుదల చేయాలని, నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్న అమ్మకందారులపై ఎందుకు పిడి కేసులు నమోదు చేయడంలేదో సమాధానం చెప్పాలని ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. రైతుబంధు ద్వారా భూస్వాములకు ఎన్నికోట్లు ఇచ్చారో. పేదరైతులకు ఎంతిచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న దళితులను పోలీసులు చిత్రహింసలు పెట్టినమాట వాస్తవం కాదా అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ యుగంధర్‌పై ఎమ్మెల్యే అనుచరులు హత్యాయత్నానికి పాల్పడిందని, దీనివెనుక ప్రభుత్వ పెద్దల హస్తముందని ఆయన ఆరోపించారు. సాంస్కృతిక సారథి పేరుతో కవులు, కళాకారులు, రచయితలు కెసిఆర్ చేతిలో బంధీలయ్యారన్నారు. సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సాంబశివగౌడ్, డా. వెంకటేష్‌చౌహాన్, కొంగరి అరుణక్వీన్ తదితరులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, సాంబశివగౌడ్, వెంకటేష్, అరుణ



కొత్త పార్లమెంటు భవనంలోని ప్రధాన సభా మందిరం



స్పీకర్ ఆసనం



పార్లమెంటు భవనంలోని ఎంపీల విశ్రాంతి మందిరం

# కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

**న్యూఢిల్లీ,మే 27:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి అన్ని హంగులు సిద్ధం అయ్యాయి. ఏర్పాట్లను ప్రపంచవ్యాప్తంగా వీక్షించేందుకువీలుగా రెండునిమిషాలపాటు విడియోను కూడా రూపొందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఉదయం 7గంటలకు పార్లమెంటు కొత్తభవనాన్ని పూజాకార్యక్రమాలు అనంతరం ప్రారంభిస్తారు. ముందుగా హవనం అనంతరం విభిన్న మతాల ప్రార్థనలు కూడా నిర్వహిస్తారు. పార్లమెంటు గాంధీ విగ్రహం వద్ద ఈప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ ఇతర సీనియర్ మంత్రులు ప్రభుత్వప్రతినిదులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. పూజల అనంతరం మొత్తం ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్, రాజ్యసభ ఛాంబర్‌లను సందర్శిస్తారు. అలాగే ఉత్తరప్రదేశ్ పురావస్తుశాలలోభద్రపరిచిన సెంగాల్ అంటే రాజదండాన్ని కూడా లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడి వైపున ఏర్పాటు చేయనున్నారు. కొన్ని వేదపారాయణాల అనంతరం తమిళనాడునుంచి వచ్చిన మఠాధిపతులు, ఈ రాజదండాన్ని తయారుచేసిన ఆభరణాల వ్యాపారి ఉమ్మిడిబంగారుశెట్టి వారసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రాజదండాన్ని మోడీకి అఅందచేస్తారు. మొదటిదశ పూజా కార్యక్రమాలు మొత్తం ఉదయం 9.30 గంటలకల్లాపూర్తి అవుతాయి. రెండోవిడతగా మధ్యాహ్నం ప్రారంభం అవుతాయి. ప్రధానితోపాటు ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. రాజ్యసభ డిప్యూటిఛైర్మన్ హరివంశ్ ప్రసంగంతోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ పంపించిన సందేశంతోపాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశాలను చదివి వినిపిస్తారు. ఈ కొత్తపార్లమెంటుభవన సముదాయం నిర్మాణక్రమాన్ని వివరిస్తూఉన్న లఘు విడియోను కూడా ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. ప్రారంభోత్సవం సందర్భంగానే ప్రధానిమోడీ రూ.75 నాణెం, ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేయనున్నారు.

ఆ తర్వాతనే లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఈ కార్యక్రమంలో వందనసమర్పణచేయడంతో ఈకార్యక్రమం ముగుస్తుంది. 20 ప్రతిపక్షాలు ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని ప్రకటిస్తే బిజెపనితోపాటు ఇతర అనేకపార్టీలు ఎఐఎడిఎంకె, అప్నాదళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, శివసేన షిండేవర్గం, ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్ వంటి పార్టీలు హాజరవుతున్నట్లు ప్రకటించాయి. అనేక తటస్థపార్టీలు బిజు జనతాదళ్, టిడిపి, వైఎస్ఆర్‌సిపి పార్టీలుకూడా ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించాయి. విపక్షపార్టీలపరంగాచూస్తే శిరోమణి అకాలిదళ్ పార్టీ, బహుజన్ సమాజ్‌వాదిపార్టీ, జనతాదళ్ సెక్యులర్‌పార్టీలు కూడా హాజరుకానున్నట్లు వెల్లడించాయి. కొత్తపార్లమెంటుభవనం ప్రారంభోత్సవం ఆహ్వానాలను డిజిటల్‌గాను, ప్రత్యక్షంగాను కూడా పార్లమెంటు అధికారులు అందచేసారు. ఈ: ఇన్విటేషన్‌ప్రక్రియను వినియోగించారు. మాజీ లోక్‌సభ స్పీకర్లు, మాజీ రాజ్యభ ఛైర్మన్, అందరూ ముఖ్యమంత్రులకు ఆహ్వానాలువెళ్లాయి. కేంద్ర ప్రభుత్వపరిధిలోని అన్నిశాఖల కార్యదర్శులకు ఆహ్వానాలుపంపించినట్లు లోక్‌సభ సెక్రటరీజనరల కార్యాలయం ప్రకటించింది. పార్లమెంటుభవనం ముఖ్య రూపశిల్పి బిమల్‌పటేల్, నిర్మాణంసంస్థ టాటాకన్‌స్ట్రక్షన్స్‌తో పాటు టాటా అధినేత రతన్



రాజదండం

టాటాకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు.

**అధునాతన వసతులతో కొత్త కాంప్లెక్స్**

కొత్తపార్లమెంటు భవనం రికార్డు వ్యవధిలో పూర్తి చేసారు. మొత్తం 888 మంది సభ్యులు లోక్ సభలో ఆశీనులు కావచ్చు. ప్రస్తుతభవనంలో 543 మందికి మాత్రమే అవకాశం ఉంది. రాజ్యసభలో 250 మందికి మాత్రమే సరిపోతుంది. భవిష్యత్తు అవసరాలదృష్ట్యా మొత్తం 888 మందిసభ్యులు ఆశీనులయ్యేవిధంగా నిర్మించారు. 384 మంది సభ్యులు రాజ్యసభలోను ఆశీనులుకావచ్చు. ఉభయ సభల సంయుక్త సమావేశాలు లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ విస్టాప్లాన్‌లోభాగంగానే కొత్త పార్లమెంటు భవన సముదాయం నిర్మించారు.

సెంట్రల్ విస్టాకు 20వేల కోట్లప్రణాళికను రూపొందించారు. 1927లో నిర్మించిన పాతభవనం కాలపరిమితి ముగుస్తున్నందున అవసరాలుకూడా పెరుగుతున్నందున సెంట్రల్ విస్టాప్లాన్‌ను రూపొందించారు. ప్రభుత్వ మౌళికవసరులను రాజధాని ప్రాంతంలో మెరుగుపరచాలని ఈప్రాజెక్టుపరిధిలో చేర్చారు. ఈ ప్రాజెక్టు మాస్టర్‌ప్లాన్‌ను కూడా 2019 సెప్టెంబరులో ఆమోదించారు. ప్రాథమికంగా టాటా గ్రూప్ ఈప్రాజెక్టును సాధించింది. అప్పట్లో మొత్తం 862 కోట్లరూపాయలు ప్రాథమిక అంచనాగా వెల్లడించారు. ఆ తర్వాత ప్రాజెక్టు వ్యయం 971 కోట్లకు పెరిగింది. గత ఏడాదినాటికి ఈవ్యయం కాస్తా 1250 కోట్లకు చేరుకున్నట్లు ప్రభుత్వమే ప్రకటించింది. సుమారు పదివేలమంది నిపుణులు, రోజువారి కార్మికులు, సిబ్బంది మొత్తం పనిచేసారు. 24.12 లక్షల పనిదినాలను కల్పించినట్లు టాటా సంస్థప్రకటించింది. ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, మరో పదిభవనాలను కేంద్ర ప్రభుత్వ సచివాలయాలు, ఇతర సెక్యూరిటీపరంగా ఈ భవంతులను నిర్మించారు. ఈ మొత్తంప్రాజెక్టు దశలవారీగా 2026 లోపు పూర్తిచేయాల్సి ఉంటుందని సెంట్రల్ విస్టా ప్రాజెక్టునిర్దేశిస్తోంది. ప్రస్తుత పార్లమెంటు భవన సముదాయాన్ని 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనిర్మించారు. 2020 డిసెంబరులో ప్రారంభం అయిన ఈప్రాజెక్టు రికార్డు వ్యవధిలో పూర్తి కావడం నిర్మాణసంస్థ సామర్థ్యం, ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెపుతున్నారు. కొత్త పార్లమెంటు భవనానికి ప్లాటినమ్ రేటెడ్ గ్రీన్ బిల్డింగ్‌గా రేటింగ్‌లభించింది. దివ్యాంగులుసైతం ఈ భవనంలోకి సులువుగా ప్రవేశించేవిధంగా ఏర్పాట్లుచేసారు. మంత్రులకోసం మొత్తం 92 గదులు నిర్మించారు.

**వేదమంత్రాల మధ్యరాజదండం అందజేత**

చోళరాజుల కాలంలో అధికార బదలీకి వినియోగించిన సాంప్రదాయంప్రకారం బ్రిటిష్ రాజ్యంలోని చివరి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్ ఆనాడు పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూకు అందచేసిన రాజదండాన్ని ఇపుడు లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడివైపున అమర్చుతున్నారు. బంగారు వర్ణంతో రూపొందించిన ఈ రాజదండాన్ని తమిళనాడు నుంచి వచ్చిన శివమఠాధిపతులు ప్రధానిమోడీకి వేదమంత్రోఛ్ఛారణల మధ్య అందచేస్తారు. అంతకు ముందు ప్రధాని నివాసంలో ఈమఠాధిపతులు మోడీకి ఆశీస్సులందచేస్తారు. ఇందుకోసం తమిళనాడులోని తిరువావదుతురై సంస్థానాధీశులు మఠాధిపతులు ఇప్పటికే న్యూఢిల్లీకి చేరుకున్నారు. స్పీకర్ ఆసనంముందు ఏర్పాటుచేయడంలో ప్రధాని మోడీకి ఈ మఠాధిపతులు మార్గనిర్దేశనం చేస్తారు.

## 31నుంచి పిసెట్ పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:** ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీసెట్-2023) దేహదారుఢ్య, క్రీడా నైపుణ్య పరీక్షలు ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్‌కు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వారివారి హాల్‌టికెట్‌లను ఉన్నతవిద్యామండలి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పీసెట్‌లో అర్హత సాధించిన వారికి బి.పిఇడి, యూజి.డి.పి.ఇడి కోర్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాయామ విద్య ప్రభుత్వ, ప్రవేట్ అనుబంధ కళాశాలల్లో, యూనివర్సిటీలలో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. పీసెట్ పరీక్షలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పాల్‌కుమార్ వివరించారు.

### వేసవి సెలవులు, వారాంతంలో

## భక్తజనసంద్రం

### శిలాతోరణం చేరిన క్యూలైన్లు

**తిరుమల,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులకు తోడు వారాంతం శని, ఆదివారాలు సెలవులు రావడంతో కలియుగవైకుంఠం తిరుమల శనివారం ఉదయానికి భక్తజనసంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శనివారం ఉదయానికి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం చేరాయి. వైకుంఠమ్ 1,2లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఓ వైపు పెరిగిన భక్తులతో ఏడుకొండలవాడా నీ దర్శనం ఎప్పుడు స్వామీ అంటూ నిరీక్షిస్తుండగా టిటిడి వర్గాలు మాత్రం సర్వదర్శనం భక్తులు సంయమనంతో క్యూలైన్లలో నిరీక్షించి స్వామివారి దర్శన సమయం వరకు వేచివుండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి సెలవుల రద్దీతో తిరుమల ఆలయంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలుచేస్తుండటతో సుప్రభాత సేవ కూడా సిఫార్సు కోటాను రద్దుచేశారు. తిరుమలేశునికి ఎంతోముఖ్యమైన శనివారం రోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవ డంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

# మరో జిఎస్ఎల్‌వి ప్రయోగానికి రెడీ

### నేటి ఉదయం 7.12 గంటల నుంచి షార్‌లో కౌంట్‌డౌన్

### రేపు అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహ ప్రయోగం

### ఇటువంటి శాటిలైట్లు మరిన్ని వదులుతాం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధంగా జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

**శ్రీహరికోట (తడ), మే 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు చుక్కలు చూపిస్తున్న జిఎస్ఎల్‌వి సిరీస్‌లో మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 15వ రాకెట్‌ను సోమవారం ఉదయం 10.42 గంటలకు షార్ నుంచి ప్రయోగించనున్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి 420 టన్నుల బరువు ఉన్న ఈ రాకెట్ నింగికి గురిపెట్టి ఉంది. మూడు దశల నిర్మాణం కలిగిన జిఎస్ఎల్‌వి ఎఫ్ 12 రాకెట్ ప్రయోగ సమయంలో 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. ఇందులో మూడవ క్రయోజనిక్ దశ అత్యంత సంక్లిష్టమైనది. భారత శాస్త్రవేత్తలు స్వయంగా క్రయోజనిక్ ఇంధనాన్ని తయారు చేసుకోవడం ప్రారంభించిన తర్వాత ఇది తొమ్మిదవ ప్రయోగం. ఈసారి పేలోడ్ ఫైరింగ్‌ను కూడా నాలుగు మీటర్ల వెడల్పుతో సిద్ధం చేశారు. మొదటి దశకు నాలుగు శక్తివంతమైన స్ట్రాపాన్ బూస్టర్లను అమర్చిన ఈ రాకెట్ రెండవ దశలో ద్రవ ఇంధనాన్ని కలిగి ఉంది. 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 అనే నావిక్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షంలో ప్రవేశపెట్టాల్సి ఉంది. భూమికి అతి దగ్గరదూరం పెరిజి 170 కిలోమీటర్లు, భూమికి అతి ఎక్కువ దూరం అపోజి 36 వేల 568 కిలోమీటర్ల జియో సింక్రనస్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టేలా ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించారు. ఈ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో ప్రవేశించిన తర్వాత భూకేంద్రాల నుంచి దీన్ని శాస్త్రవేత్తలు నియంత్రిస్తారు. 1120 సెకన్లకు అంటే 18 నిమిషాల 40 సెకన్లకు ఉపగ్రహాన్ని మూడుదశల రాకెట్ మోసుకెళ్లనుంది. రాకెట్ చివరిక్షణాన ఒక్క సెకనుకు ఏకంగా 9750 మీటర్ల వేగంతో దూసుకెళుతుందని ఇస్రో ప్రకటించింది.

**మరిన్ని రీప్లేస్‌మెంట్ ఉపగ్రహాలు**

నావిగేషన్ ఉపగ్రహాలలో కొన్ని కాలం తీరిపోవడంతో మరిన్ని ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం ప్రకటించారు. ఆయన సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో మీడియాతో మాట్లాడారు. జిఎస్ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగించనున్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహ ప్రయోగానికి అంతా సవ్యంగా జరుగుతోందన్నారు. ఈ తరహా ఉపగ్రహాలన్నీ ఒకే శ్రేణిలో చేరి దేశానికి నావిగేషన్ సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇటువంటి ఉపగ్రహాలను మరో నాలుగు తయారు చేసి ప్రతి ఆరునెలలకు ఓసారి శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు.

**ఏది ముందో చెప్పలేము**



మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 రాకెట్లలో ఏది ముందు ప్రయోగిస్తామన్నది ఇప్పుడు చెప్పలేమని ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. ఏ రాకెట్ ముందు సిద్ధమైతే దాన్ని ప్రయోగిస్తామని, మొత్తం మీద ఈ రెండు ప్రయోగాలు అతి త్వరలోనే ఉంటాయన్నారు. గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి పూర్తి స్థాయిలో పరీక్షలు జరగాల్సి ఉందని, దానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు.





## చిన్నశేష వాహనంపై గోవిందరాజుని రాజసం

**తిరుపతి,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మొదలైన బ్రహ్మోత్సవాలలో రెండవరోజు శనివారం ఉదయం స్వామి వారు చిన్న శేషవాహనంపై అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. చిన్నశేషవాహనం స్వామివారి వ్యక్తరూపమైన పాంచభౌతికప్రకృతికి సంకేతం. ఈవాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. శేషవాహనోత్సవాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలాలు తొలిగి సుఖశాంతులతో వర్ధిల్లుతారని ప్రతీతి. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## నేడు రాయలసీమ మహాకవి సమ్మేళనం

**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ కీలక సమస్యలు-భవితవ్యంపై వివిధ ప్రాంతాల నుంచి 52 మంది కవుల కవితాగానం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీమ మహాకవి సమ్మేళనం సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తొమ్మిదిన్నరకు అంతర్జాల వేదికన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వేదికపై కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

జూమ్ లింక్ తదితర కార్యక్రమ వివరాల కోసం 9963917187 నెంబర్‌కు సంప్రదించాలని సభ్యులు వాసంతి, రవికుమార్, నిర్మల తదితరులు పేర్కొన్నారు.

# దొంగ దెబ్బతీసిన వారే దండలు వేయడమా?

### మంత్రి జోగి రమేష్



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మహానేత ఎన్టీఆర్‌ను రాజకీయంగా దొంగ దెబ్బతీసి, పరోక్షంగా ఆయన మరణానికి కారణమైన వారు,ఇప్పుడు దండలు వేసి నివాళులర్పిస్తున్నారని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు.వారి కపట ప్రేమకు ఎన్టీఆర్ ఆత్మ తీవ్రంగా క్షోభిస్తుందన్నారు. టిడిపి మహానాడు వేదిక తెలుగుదేశం పార్టీ నేతలు ప్రభుత్వంపైన, సిఎం జగన్‌పై చేస్తున్న విమర్శలను జోగి రమేష్ తీవ్ర స్థాయిలో తిప్పికొట్టారు.శనివారం వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ రాజమండ్రి మహానాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి ప్రాణం పోస్తే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబును రాజకీయంగా సమాధి చేయమని దేవున్ని కోరుకుంటారన్నారు.తామే చెప్పులు వేసి, చిత్రవధ చేసి చంపిన వ్యక్తికి శత జయంతి పేరుతో వాళ్లే దండలు వేసి,దండాలు పెడుతున్నారన్నారు. మనుషులేనా వీళ్లని ప్రశ్నించారు. బిసిలకు మేలు చేసానని చంద్రబాబు చెబుతున్నాడన్నారు.ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బిసిలు గుర్తుకు వస్తారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలను అమరావతిలో ఇస్తే అందులో సెంటు స్థలం తాను పడుకోవడానికి చాలదని అచ్చెన్న మాట్లాడటం చూస్తుంటే ఎంత అహంకారంతో వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టిడిపి పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు.జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయసమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ల నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సిఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్లి న్యాయపోరాటం చేసారన్నారు. నిన్నటి రోజున వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు.సామాజిక అమరావతిని ఆవిర్భవం చేసారన్నారు.జూలై 8 నాటికి ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. టిడిపి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు.

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్ర బాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టిడిపి మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుం టుందన్నారు.అది జరిగే పని కాదన్నారు.సిఎం జగన్‌ను జనం నమ్మారు.ఆయన జనాన్ని విశ్వసిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

## అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతోపునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.

అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.

ఇక రోడ్డు ప్రమాదాలు పెరగడానికి మరో కారణం ప్రమాదకర మలుపులు. ఇందులో జాతీయ రహదారుల విషయానికివస్తే బెంగుళూరు, విజయవాడ, నిజామాబాద్, ముంబాయి రహదారులు, అవుటర్ రింగురోడ్డుపై ప్రమాదకర మలుపులు పెద్దసంఖ్యలో వున్నాయి. ప్రమాదకర మలుపుల వద్ద ఎక్కడా హెచ్చరికల బోర్డులు లేక పోవడం ఒక ఎత్తుకాగా ఈ మార్గాలలో రోడ్ల వెడల్పు అంతంత మాత్రంగానే వుండడం మరో ఎత్తు. కామారెడ్డి జిల్లా టేక్రియాల్ వద్ద ఏడేళ్ల క్రితం జరిగిన ఘోర ప్రమాదంలోరెండు లారీల మధ్య ఓ కారు నలిగిపోయి అందులోని ఆరుగురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదం జరగడానికి కారణం ఎవరనేదానిపై పలు విభాగాలు చాలాకాలం పాటు పరిశీలించినా చివరకు ఏ విషయాన్ని తేల్చకుండాపోవడం గమనార్హం. ఒకే ప్రాంతంలో నాలుగు వైపులా వాహనాలు వెళ్లేందుకు వీలున్న ఈ చౌరస్తా వద్ద ఎలాంటి భద్రతాప్రమాణాలు లేకపోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. ఈ కారణంగానే ఇక్కడ జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు అసువులుబాశారు. ఇక చాలా వరకు ప్రాంతాలలో రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, హైటెన్షన్ విద్యుత్తు తీగలున్న స్తంభాలు, టవర్లువుండడం ఇంకో ఎత్తుగా చెప్పాలి. జాతీయ రహదారులపై ఇది పెద్దసమస్యగా మారింది. అనేక మలుపుల వద్ద కచ్చితంగా విద్యుత్ స్తంభాలతోపాటు టవర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అక్రమంగా వాహనాల పార్కింగ్ వుంటుండడంతో ఈ మార్గాలలో ప్రయాణిస్తున్న వాహనదారులు ఏమరపాటుగావున్నా ప్రమాదాలకు లోనవుతున్నారు. ప్రమాదకరమలుపుల వద్ద భద్రతాచర్యలను మరింత పటిష్టం చేస్తే ఇక్కడజరిగే ప్రమాదాలసంఖ్య చాలావరకు తగ్గేవీలుంది. ఈ ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయడంతో పాటురోడ్లను వెడల్పు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించే విధంగా చిన్నపాటి స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల దారులపై చర్యలు తీసుకోవాలనిచెబుతున్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో ఆ మాటకు వస్తే దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, మైనర్లు వాహనాలు నడపడం, మద్యంమత్తులో వాహనాలను నడపడం, రోడ్డు పక్కన వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి వుంచడం, రోడ్డు ఇంజినీరింగ్ సవ్యంగా లేకపోవడం, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేకపోవడం వీటన్నింటిని పర్యవేక్షించాల్సిన సర్కారీ విభాగాల అధికారులు సవ్యంగా వ్యవహరించకపోవడం వంటి కారణాల వల్ల దేశంలో రోడ్డుప్రమాదాల సంఖ్య ఏయేటికాయేడు పెరిగిపోతూనే వున్నాయి. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతున్నట్లు పుస్తకాల్లో కనిపిస్తున్నా వాస్తవంలో మాత్రం దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. గత ఏడాది అంటే 2022లో దేశవ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాలలో లక్షా 55వేల 622 మంది మృత్యువాతపడగా సుమారు ఐదు లక్షల మందివరకు గాయపడ్డారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య 6690గా వుంది. ఎపిలోఈ సంఖ్య ఐదున్నర వేలవరకు వుంది. వాస్తవానికి నిపుణుల సూచనల ప్రకారం కొద్దిపాటి జాగ్రత్తలతో 80 నుంచి 90 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించేవీలున్నా ఈ విషయంలో అటు సర్కారీ విభాగాలు కానీ ఇటు వాహనదారులు కానీ క్రమశిక్షణతో మెలగకపోవడం వల్ల ప్రమాదాల నివారణ కాగితాలకే పరిమితమవుతోంది. ఆశ్యర్యకరమైన అంశం ఏమిటంటే ఆర్టీసీ బస్సులవల్ల కూడా ఇటీవల ప్రమాదాలు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు వాటిపైనియంత్రణ కోల్పోతుండడం ప్రమాదకర పరిణామంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారికంటే ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాల్లో చనిపోతున్న వారి సంఖ్యే తక్కువగా వుండడం మరో ముఖ్యమైన విషయంగా చెప్పాలి. హైదరాబాద్ శివార్లలోని ఖానాపూర్ వద్ద ఇటీవల రోడ్డు పక్కన ఆగివున్న లారిని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా ఢీకొనడంతో ఇద్దరు అమ్మాయిలతో పాటు మరో ముగ్గురు కుర్రాళ్లు దుర్మరణం చెందడం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. కేవలం ఏడుగురు మాత్రమే ప్రయాణించే వీలున్న కారులో 12 మంది కలిసి వెళ్లడంతోపాటు కారు నడిపిన 19 ఏళ్ల యువకుడు వంద కిలోమీటర్లకు పైగా వేగంతో వెళుతూ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొనగా ఘటనా స్థలంలోనే నలుగురు, ఆ తరువాత ఆసుపత్రిలో మరొకరు మరణించాడు. ఈ ప్రమాదానికి కారును నడిపిన 19ఏళ్ల కుర్రాడు మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తేలింది.



ఒక్క ఖానాపూర్ ఘటనేకాదు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీలు లేదా ఇతర వాహనాలను వెనకాల నుంచి వచ్చిన వాహనాలు ఢీకొంటున్న ఘటనలు పెరిగిపోసాగాయి. ఈతరహా ఘటనలో నలుగురు లేదా అంతకు ఎక్కువ సంఖ్యలో మరణిస్తున్నారు. దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణ చేబట్టడం, ఇందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగి వాహనాల రాకపోకలు మరింతగా పెరగడంతోపాటు వీటివేగం కూడా పెరిగాయి. గతంలో వీటి వేగం సగటున 40 నుంచి 50 కిలో మీటర్లు వుండగా నేడు రమారమి వంద అంతకు ఎక్కువగా వుందంటే రహదారుల వైశాల్యం, విస్తరణ ఎంతగా పెరిగిందో ఊహించుకోవచ్చు. అయితే సరిగ్గా ఈ సమయంలోనే రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోవడం గమనార్హం. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తుండగా మరెన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది కిలోమీటర్ల మేరకు రహదారులను అభివృద్ధి పరుస్తున్నారు. ఈ క్రమంలోనే అనేకచోట్ల కొత్తగా మెరుగైన రహదారులు ఏర్పడ్డాయి. తెలంగాణ వరకు వస్తే 4714కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు వుండగా ఇందులో 2418కిలోమీటర్ల మేరకు రహదారులను జాతీయ రహదారుల సంస్థ, 2422 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర పిడబ్ల్యుడి నిర్వహిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో మరో 2712 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర హైవేలు, 2301 కిలోమీటర్ల మేరకు జిల్లాల రహదారులు వున్నాయి. వీటిని సర్కారు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో గతంతో పోలిస్తే జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, జిల్లాల రహదారులు భారీగా పెరిగాయి. ఇదే సమయంలో అనేక రహదారులు విమానాశ్రయాల రన్‌వేలను తలపించే విధంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే వాహనాల సగటు వేగం ఎక్కువగా వుంటోంది. ఒకప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడ, కర్నూలుకు వెళ్లాలంటే ఆరు నుంచి ఎనిమిది గంటల సమయం పట్టేది. కానీ నేడునాలుగు గంటల వ్యవధిలోనే చేరుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు ఈ రహదారి వారధిగా మారడంతో నిత్యం ఈ మార్గం వాహనాల రాకపోకలతో కిక్కిరిసిపోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యా సంస్థలు, ఐటి కంపెనీలు, వ్యాపార సంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. ఇంతవరకు బాగానే వున్నా వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, వాహనాలపై నియంత్రణ కరువవడం, ఎంతసేపు వేగంగా వెళ్లాలనే ఆతృతవుండడం, రహదారులపై ఆగివున్న వాహనాలను గమనించకపోవడం, ఓవర్‌టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ఇక రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాలలో 44 శాతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనే వుంటుండడం గమనార్హం. గత ఏడాది రాష్ట్రంలో 7559 ప్రమాదాలు జరగగా ఇందులో 44 శాతం ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోనే జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ వాటా 12 శాతం అయితే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల వాటా 32 శాతంగా వుంది. ఇక ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలలో రాచకొండ పరిధిలో 10శాతం, సైబరాబాద్‌లో 12 శాతం, సంగారెడ్డి పరిధిలో ఆరుశాతంగా వున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య ఈమూడు ప్రాంతాలలోనే ఎక్కువగా వుంటున్నాయి. మొత్తం మరణాలలో 28శాతం ఈ ప్రాంతాలలోనే వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఏడాది క్రితం తెలంగాణ రవాణా శాఖ అధికారులు బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా సుదూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణీకులను బస్సులో తరలిస్తున్న పది మంది డ్రైవర్లు మద్యం మత్తులో వున్నట్లు తేలింది. వీరిని వెంటనే అదుపులోకి తీసుకున్న రవాణాశాఖ అధికారులు వారిపై కేసులు నమోదు చేసి, బస్సుల యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అంతకు ముందు రోజు రాత్రే వీరు మద్యం సేవించినట్లు తేలింది. అంతకు ముందు విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద అంబర్‌పేట్ వద్ద ఇలాంటి తనిఖీలు జరగగా విజయవాడ, వైజాగ్ నుంచివస్తున్న ప్రైవేటు బస్సులకు సంబంధించి మరో పది మంది డ్రైవర్లు మద్యంమత్తులోపట్టుబడ్డారు. జాతీయ రహదారిపై వెళుతున్న పలు బస్సులు రాత్రివేళ అడ్డదిడ్డంగా వెళుతున్న విషయాన్ని గుర్తించారు. ఇలాఎందుకు వెళుతున్నాయనే దానిపై ఆరాతీసిన రవాణా శాఖ అధికారులు చాలా బస్సుల డ్రైవర్లు నిద్రలేమితో బాధపడుతూ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇంకొందరు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని తేలింది. ఇది అత్యంత ప్రమాదకరమని తేల్చిన అధికారులు దీనిపై సర్కారుకు నివేదిక కూడా ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకుంటున్నారు. అయితే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఆపలేకపోవడం గమనార్హం. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సుల డ్రైవర్లకు స్టార్టింగ్ పాయింట్‌తో పాటు మధ్యలో ఒకసారి, ఎండింగ్ పాయింట్‌వద్ద రైల్వేశాఖ నిర్వహించినట్లు డ్రంకన్‌డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని రవాణా శాఖ ఎప్పటినుంచో చెబుతున్నా ఇది ఆచరణలో అమలవడం లేదు. ఈ కారణంగానే ఈతరహా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ●

# మళ్లీ పోరుబాట..

ఢిల్లీ

**ఎ.వి.వి ప్రసాద్**

కేజ్రివాల్ మళ్లీ పోరుబాట పట్టారు. ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడం, దానికి వ్యతిరేకంగా కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సవాల్ ఏస్తూ దేశవ్యాప్తంగా బిజెపియేతర విపక్షాల మద్దతు కూడ గట్టుకొనే పనిలోకి ఆయన దిగారు. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో కేజ్రివాల్ ఇటువంటి 'ఉద్యమం' ఆరంభించడంతో అది సహజంగానే రాజకీయవాదులందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుప్రీం కోర్టు ఒక తీర్పు చెప్పిన తర్వాత ప్రభుత్వంలో ఎవరు ఉన్నా వారు సాధారణంగా దానిని అమలు చేయడానికే ప్రయత్నిస్తారు. కానీ వ్యతిరేకించారంటే దానికి బలమైన కారణాలు ఉంటాయనే అనుకోవాలి. ఢిల్లీలోని అన్ని అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపైనా తనదే పెత్తనం అంటూ అధికారంలోకి వచ్చిన యేడాదిలోగానే మోడీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పట్లో అది తీవ్ర విమర్శలకు గురయింది కూడా. కేంద్రం ఆదేశాలను సవాల్ చేస్తూ కేజ్రివాల్ ప్రభుత్వం హైకోర్టుకు, తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ మధ్యలో, ద్విసభ్య ధర్మాసనంలో ఒకరైన అశోక్ భూషణ్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి పెత్తనం లేదనే తీర్పును ఇచ్చారు. అదికూడా తీవ్ర విమర్శలకు గురయింది. తర్వాత విచారణ కొనసాగుతూ వచ్చింది. చివరికి సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇటీవల ఢిల్లీ ప్రభుత్వానికే అధికారాలు కట్టబెట్టింది. అయితే దానిని అంగీకరించని కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేస్తూ గతంలో కేంద్రానికి ఏ అధికారాలైతే ఉన్నాయో అవి కొనసాగుతాయంటూ పేర్కొంది. ఆ ఆర్డినెన్స్ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందితే కథ మళ్లీ మొదటికి వస్తుంది. అది కేజ్రివాల్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ అనేచెప్పాలి. అందుకే ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా అడ్డుకొనడానికి అన్ని రాజకీయ పక్షాల మద్దతును సాధించాలనే లక్ష్యంతో ఇప్పుడు ఒక్కొక్క పార్టీ అధినేతను ఆయన కలుసుకొంటూ వస్తున్నారు. గతవారం తొలుత నితీష్‌తో ఆయన భేటీ అయ్యారు. తర్వాత మమతాబెనర్జీ, ఆ తర్వాత ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్, ఆ వరుసలోనే కాంగ్రెస్ అగ్రనేతలు, కెసిఆర్‌తో ఆయన భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపారు. వారందరు కూడా ఆయనకు మద్దతుగానే మాట్లాడారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈయన కలవడం, వారు మద్దతు ఇవ్వడం మామూలే. కేజ్రివాల్ ఇప్పటికే కొన్నికష్టాల్లో ఉన్నారు. ఆయన మంత్రివర్గ సభ్యులలో కొందరిపై అవినీతి ఆరోపణలు పెరిగిపోతున్నాయి. మాజీ మంత్రులు సత్యేంద్రజైన్, సిసోడియా వివిధ అవినీతి ఆరోపణల కింద ఇప్పటికే జైలుపాలయ్యారు. కేజ్రివాల్‌పై కూడా కొన్నిఆరోపణలున్నాయి. ఆయన ప్రభుత్వంలోని చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇడినిఘాలో ఉన్నారు. లిక్కర్ స్కాంలో సిసోడియా చిక్కుకొనడంతో కేజ్రివాల్ చాలా ఇరుకునపడ్డారు. ఎందుకంటే కేజ్రివాల్‌కు సిసోడియ కుడిభుజంలాఉండేవారు. ఇద్దరి మధ్యన దాపరికం ఉండదనీ, అందువల్ల సిసోడియా ఏం చేసినా కేజ్రివాల్‌కు తెలియకుండా, ఉండదనీ, అందువల్లే లిక్కర్ స్కాం గురించి ఆయనకూ తెలిసే ఉండొచ్చనీ అంటూంటారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడంతో తెరపినపడ్డట్లనుకొన్నారు గానీ, అంతలోనే కేంద్రం దానిని వమ్ము చేస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంతో దానిపై ఆయన మళ్లీ యుద్ధం ప్రకటించవలసి వచ్చింది. ఇప్పటివరకు ఆయన కలిసిన విపక్ష నేతలందరు పైకి మద్దతు ప్రకటించినా, ఎవరి అజెండా వారికి ఉండనే ఉంటుంది. వారి అజెండా పరిధిలో కేజ్రివాల్‌కు మద్దతు ఇవ్వవలసి ఉంటుంది. సభలోకి వచ్చేసరికి అవి ఎంతవరకు ఫలిస్తాయన్నది అందుకే పెద్ద సందేహం. బీహార్ సిఎం నితీశ్‌కుమార్ కూడా విపక్షాల మద్దతు కూడగట్టే పనిలోనే ప్రస్తుతం ఉన్నారు. ఆయనకూడా పెద్దనేతలు చాలా మందిని ఇప్పటికే కలిసి హామీలు పుచ్చుకున్నారు కూడా. ఆయన ప్రయత్నమంతా మోడీ ప్రభుత్వాన్ని పడగొట్టే విపక్ష ఫ్రంట్ తయారు చేయడం కోసమే. ఆ ఫ్రంట్ ఏర్పాటు విషయంలో మళ్లీ ఎవరి రిజర్వేషన్లు వారికి ఉన్నాయి. అయినా ఒక వేదిక మీదకు రావాలనే ఉద్దేశంతో నితీశ్ ప్రయత్నాలకు వారు కూడా వంత పలుకుతున్నారు. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ వంటివారు నితీశ్‌బాటలోకి రాబో మని నిష్కర్షగా చెప్పేశారు. ఇంకా కొందరు అటువంటి వారున్నారు. అంటే బిజెపియేతర పక్షాలలో కొన్ని విపక్ష ఫ్రంట్ ఆలోచన పరిధిలోకి రావనే అనుకోవాలి. దానిని బట్టి ఆఫ్రంట్ కూడా పాక్షికమే. నితీశ్ విషయంలో కూడా చాలా మందికి సానుకూలత లేదు. బెంగాల్ సిఎం మమతాబెనర్జీ నితీశ్‌కు కూడా గతంలో మద్దతు ప్రకటించినా ఆమె సొంత అజెండా ఆమెకు ఉంది. తన నాయకత్వంలో ఫ్రంట్ ఏర్పడాలనే కాంక్ష కూడా ఉంది. ముందు నితీశ్ కలిసినా, తర్వాత కేజ్రివాల్ వచ్చినా ఇద్దరికీ ఆమె మద్దతు ప్రకటించి హామీలైతే ఇచ్చేశారు. పవార్ కూడా అంతే. విపక్ష నాయకత్వం తనకే దక్కాలనే ఆలోచన ఆయనది. అన్ని విపక్షాల మద్దతు లభించి, కేంద్ర ఆర్డినెన్స్ బిల్లును రాజ్యసభలో ఓడించడం జరిగితే, తర్వాత కేజ్రివాల్ హీరో అయిపోతారు. ఆయన అలా కావడాన్ని, ఇప్పుడు ఆయనకు మద్దతునిచ్చే నేతలు అంగీకరిస్తారా? చెప్పలేం. బిల్లునెగ్గితే, కేజ్రివాల్ మరింత బలహీనమవుతారు. అప్పుడు విపక్ష ఫ్రంట్ కూడా బలహీనమవుతుంది. ఇదంతా పెద్దగేమ్. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కేజ్రివాల్ సమస్యల్లో చిక్కుకోవడం, వాటిపై ఆయన పోరుబాటపట్టడం ఎంతవరకు అనుకూల ఫలితాలను ఇవ్వగలదో చూడాలి. తాను బలపడడం కంటె విపక్షాలను బలహీనపరచడం బిజెపికి తేలికైన పని. ఏం జరుగుతుందో మరి! ●




కేజ్రివాల్

# అధ్యక్షరేసులో పెరుగుతున్న పోటీ

అమెరికా

**గన్ని మోహన్**

అగ్రరాజ్యం అధ్యక్ష పదవికి రానున్న ఎన్నికల్లో జరిగే పోటీ తీవ్రతరంగా మారుతోంది. ప్రత్యేకించి ప్రస్తుత డెమొక్రాట్లకంటే ప్రత్యర్థులు రిపబ్లికన్లలోనే ఈపోటీ ఎక్కువ ఉందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికిప్పుడు చూస్తే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన పోటీదారుగా తనకుతాను ప్రకటించుకున్నారు. ఆయనపై నమోదవుతున్న లెక్కలేనన్ని కేసులు, క్యాపిటల్ హిల్స్ భవనంపై దాడికి కుట్రలు వంటికేసులు ఆయన్ను ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ఆయన పదవీకాలంలో రెండుపర్యాయాలు అభిశంసన తీర్మానం కూడా ఎదుర్కొన్నారు. ఈసారి రిపబ్లికన్లపరంగా ఆయనకు ఛాన్స్‌రాకపోవచ్చన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అదే పార్టీనుంచి మరి కొందరు ప్రముఖులు రేసులోకి వచ్చారు. వీరిలో అధ్యక్షపదవి రేసులోకి ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్ హఠాత్తుగా తెరపైకి వచ్చారు. 2024లో జరిగే ఈ అధ్యక్ష ఎన్నికలకు పోటీకి ఈ ఫ్లోరిడాగవర్నర్ చాలా కాలం నుంచి ప్రయత్నిస్తున్నారు. ఈసారి ఆయన ట్విట్టర్‌లోని లైవ్ ఈవెంట్‌లో పాల్గొని తాను రేసులో ఉన్నట్లు ప్రకటించాలని భావించారు. అయితే ఈ లైవ్ ఈవెంట్ సక్రమంగా జరక్కపోవడంతో ఆయనకు నిరాశకలిగింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రాన్‌డిశాంటిస్ 1.5 మిలియన్ ఓట్లతో మళ్లీ గెలిచారు. అమెరికా చరిత్రలో గడచిన నాలుగుదశాబ్దాల్లో ఇంత భారీ ఎత్తున గెలిచిన అభ్యర్థి ఈయనే అని చెప్పాలి. మీడియా మొఘల్ రూపర్ట్ మర్డోక్‌పేరు కూడా ఒక దశలో బయటకు వచ్చింది. అయితే ఆయనస్వయంగా తన మద్దతును రాన్‌డిశాంటిస్‌కే అందిస్తానని రిపబ్లికన్ అభ్యర్థి అయితే రాన్‌డిశాంటిస్‌కే గెలిచేఅవకాశాలు మెండుగా ఉన్నాయంటూ కితాబునిచ్చారు. ప్రస్తుతం 44 ఏళ్ల డిశాంటిస్ రిపబ్లికన్ల తరఫునే ఆయన కొనసాగుతున్నారు. యేల్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ చేసిన డిశాంటిస్ వర్సిటీలో బేస్‌బాల్‌టీమ్ కెప్టెన్‌గా కూడా కొనసాగాడు. ఆ తర్వాత ఒక స్కూలులో చరిత్ర, క్రీడలు పాఠ్యాంశాలపై బోధనచేసారు. హార్వర్డ్ లా స్కూలులో చదువుకుని 2005లో జ్యూరిస్ డాక్టర్ కమ్ లాడ్ సాధించారు. అమెరికా నౌకాదళానికి చెందిన న్యాయ విభాగంలో జెఎజి అధికారిగా చేరారు. 2010లో విధుల నుంచి బయటికి వచ్చి రాజకీయాల్లోకి అరంగేట్రం చేసారు. 1978 సెప్టెంబరు 14న ఫ్లోరిడాలోని జాక్సన్ విల్లేలో జన్మించిన రాన్‌డిశాంటిస్‌కు ఇటాలియన్ మూలాలున్నాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన డిశాంటిస్ ఉన్నతవిద్యతోపాటు రాజకీయాలవైపు కూడా ఎక్కువ ఆసక్తిని చూపించారు. 2012లో ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. 2018లో గవర్నర్‌గా ఎన్నికయిన డిశాంటిస్ గత ఎన్నికల్లో ట్రంప్‌కు ఎన్నికల ప్రచారంలో మద్దతుగా నిలిచారు. 2022లో ఫ్లోరిడాకు గవర్నర్‌గా మళ్లీఎన్నికయ్యారు. డెమొక్రాట్ల నామినీ ఛార్లీ క్రిస్ట్‌ను 19.6శాతం ఓట్ల మెజార్టీతో ఓడించి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. చివరివరకూ ఉత్కంఠగా జరిగిన ఫ్లోరిడా ఎన్నికలు ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. రాన్‌డిశాంటిస్‌కు 59.4శాతం ఓట్లు లభిస్తే డెమొక్రాట్ చార్లీ క్రిస్ట్ అభ్యర్థికి 40శాతం ఓట్లు రాగా ఇతరులకు 0.6శాతం ఓట్లు లభించాయి. అబార్షన్‌బిల్లుపైనా, ఎల్జీబిటిక్యూల హక్కులపైనా తన ధృఢమైన వైఖరితో కొనసాగారు. ఇపుడు రిపబ్లికన్ల తరపున అభ్యర్థిగా వస్తుండటంవల్ల అన్ని రాష్ట్రాల్లో ఆయన భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడంతోపాటు చర్చలు, ముఖాముఖీల్లో పాల్గొని తాను చేపట్టే కార్యాచరణను కూడా తెలియజేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో సిద్ధం అవుతున్నారు. తనకు పోటీగా డిశాంటిస్ వస్తున్నట్లు తెలియడంతోనే మాజీ అధ్యక్షుడు ట్రంప్ అప్పుడే ఆయనపై విమర్శలు పతాకస్థాయికి తీసుకెళుతున్నారు. పోటీకి వస్తే అతడే భారీ స్థాయిలో ప్రతిష్ట కోల్పోతాడని, దెబ్బతింటాడంటూ ఎందుకు నీకు శ్రమ అన్నట్లు ఎద్దేవా చేస్తున్నారు. పెన్సిల్వేనియాలో జరిగిన ర్యాలీలో ఇదే తరహా వ్యాఖ్యలు చేసారు. వాస్తవానికి రిపబ్లికన్ పార్టీలో ట్రంప్ లాంటి వారిని అధిగమించి అధ్యక్షరేసులోకి రావడం అంత తేలికకాదు. ట్రంప్‌కి మొండి పట్టుదల ఎక్కువ. తన మాటే నెగ్గాలన్న స్వభావం ఆయనది. గత18 నెలలుగా డిశాంటిస్ ట్రంప్ అడుగుజాడల్లోనే నడుస్తూ ట్రంప్ స్వయంగా రేసు నుంచి తప్పుకునే విధంగా ఆయన వ్యూహాలు మారుస్తున్నారు. ఇపుడు ట్రంప్‌తో డిశాంటిస్ బుజ్జగింపుల పర్వానికి తన సన్నిహితులను వినియోగించారు. అధ్యక్ష అభ్యర్థిగా నన్ను నామినేట్ చేస్తే 2025 జనవరి 20వ తేదీ యుఎస్ క్యాపిటల్ హిల్‌లోకు చరిత్ర ఏర్పడుతుందని, 47వ అధ్యక్షుడుగా ఎలాంటి జంకులేకుండా తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తానని డిశాంటిస్ స్పష్టంగా చెపుతున్న తీరును చూస్తుంటే ఆయనకే రిపబ్లికన్లు మొగ్గుచూపిస్తారాఅన్నంత ధీమా ప్రజల్లో వచ్చేటట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అమెరికా జాతీయ మీడియాల్లో ఎక్కువ కనిపిస్తున్న డిశాంటిస్ అధికార డెమొక్రటిక్ నేతలు, వ్యాపారవేత్తలు, ప్రొఫెసర్లపై తన పదునైన విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తమ భావజాలాన్ని అమెరికన్లపై డెమొక్రాట్లు బలవంతంగా రుద్దుతున్నారని విమర్శలు తీవ్రస్థాయిలో చేస్తున్నారు. ఇదే తీరుతో ఆయన అధ్యక్షపదవికి నామినేట్ కాగలరా? మాజీ అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఆయనకు ఎదురయ్యే సవాళ్లు ఎలా ఉంటాయి? అన్న అంశాలే ఇపుడు అమెరికా అధ్యక్ష ఎన్నికల రాజకీయాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఇక డెమొక్రాట్లపరంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్, కమలాహ్యారిస్‌లు మళ్లీ పోటీచేసే ఆలోచనలో ఉన్న సంగతి తెలిసిందే.. డెమొక్రాట్లకంటే ఇపుడు ప్రత్యర్థి పార్టీ రిపబ్లికన్ అభ్యర్థులపైనే ఉత్కంఠ ఎక్కువ నెలకొన్నది. అమెరికా పౌరుల్లోకూడా రిపబ్లికన్ల అభ్యర్థిపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతున్నాయని ప్రస్తుత రాజకీయాలు చెప్పకనే చెపుతున్నాయి. ●




రాన్‌డిశాంటిస్

# ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే!

**డాక్టర్ తిరునహరి శేషు**

ఒకనాడు దేశంలో రెండు లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమైన భారతీయ జనతాపార్టీ నేడు 303 లోక్‌సభ స్థానాలు గెలిచి కేంద్రంలో వరుసగా రెండోసారి సొంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశంలోనే కాదు ప్రపంచంలోనే 13 కోట్ల సభ్యత్వాలు కల అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదగడానికి వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీలు పునాదులు వేస్తే మోడీ అమిత్‌షాల ఆధ్వర్యంలో ఒక బలమైన పార్టీగా రూపుదిద్దుకుంది. ఒక వర్గం పార్టీగా రాష్ట్రీయ స్వయం సేవక్ భావజాల నీడలో కేంద్రంతోపాటు 11 రాష్ట్రాలలో అధికారంలో ఉండి ఒకబలమైన పార్టీగా ఎదగటం అంత తేలికైన విషయంకాదు. 1990లో ఎల్‌కె అద్వానీ రథయాత్ర చేపట్టిన తరువాత బలం పెంచుకోవడం ప్రారంభించిన బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగింది. 2024లో జరిగే 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేసి వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని బిజెపి అడుగులు వేస్తుంటే ఎలాగైనా బిజెపి విజయాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్‌తోపాటు దేశంలో వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన రాజకీయ పక్షాలు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈసారి కూడా భారతీయ జనతాపార్టీ అప్రతిహత విజయాన్ని నమోదు చేస్తే బిజెపి దేశంలో ఒక అజేయశక్తిగా ఎదగటమే కాదు విపక్షాలు భవిష్యత్తులో రాజకీయ ఉనికి కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, చంద్రశేఖర్ రావులు బిజెపిని ఓడించడానికి విపక్షాల ఐక్యతకోసం రాజకీయ వ్యూహాలు రూపొందించే ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి వ్యతిరేకంగా విపక్షాలను ఐక్యం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్ ముక్తభారత్ మోడీ, అమిత్‌షాల స్వప్నానికి కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు అడ్డుకట్ట వేశాయనే చెప్పాలి. ఈరెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ముఖ్యంగా కర్ణాటక ఎన్నికల ఫలితాలు మూడు విషయాలను స్పష్టం చేశాయి. ఒకటి అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరిపోశాయి. రెండోది దక్షిణాదిలో విస్తరించి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగాలనే బిజెపి కాంక్షను దెబ్బ కొట్టింది. మూడోది గట్టిగా పోరాడితే బిజెపిని ఓడించడం అసాధ్యమేమికాదనే ఆత్మవిశ్వాసం విపక్షాలకి కల్పించిందనే చెప్పాలి. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు రాజకీయంగా ఎంత ప్రతిష్టాత్మకమో భారతీయ జనతా పార్టీకి మోడీకి తెలుసు. కాబట్టి ఎన్నికలకు ముందే ఓటమి సంకేతాలు కనపడినా ఓటమిని అంత తేలికగా స్వీకరించడానికి సిద్ధపడని భారతీయ జనతాపార్టీ గెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడింది. స్వయంగా ప్రధానమంత్రి రంగంలోకిదిగి ఎన్నికలను వంటిచేత్తో నడిపించినా కర్ణాటక బిజెపి పాలనా నిర్వాకంతో మోడీ ఇమేజ్ కూడా భారతీయ జనతాపార్టీని కాపాడలేక గెలుపు ముంగిట చతికిలబడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బిజెపికి తీవ్ర నిరాశ కలిగించాయి. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రం నుండి 25లోక్‌సభ స్థానాలు గెలిచిన పార్టీ ప్రస్తుత రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఓటమిపాలవడం రాబోయే లోక్‌సభ ఎన్నికల పైన దక్షిణాది రాష్ట్రాలపైన పడటమే కాదు, కర్ణాటకలో వచ్చిన గెలుపుతో ఆత్మవిశ్వాసం నింపుకున్న కాంగ్రెస్ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కూడా గెలుపు సాధిస్తే కాంగ్రెస్ కూడా 100 లోక్‌సభ స్థానాలను గెలిచే అవకాశం ఆ పార్టీకి లభిస్తుంది. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కి బిజెపికి ముఖాముఖి పోరు జరగబోతుంది. కాబట్టి ఈ నాలుగు రాష్ట్రాలలో 93 లోక్‌సభ స్థానాలు ఉంటే 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి దాని మిత్రపక్షాలు 89 స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ కేవలం నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే గెలిచింది. ఇప్పుడు ఈ నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పుంజుకుంటే బిజెపికి పెద్దఎత్తున నష్టం జరగటమేకాదు కేంద్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావలసిన మెజార్టీని సాధించలేకపోవచ్చు. బిజెపిని మూడోసారి అధికారానికి దూరం చేయాలంటే కర్ణాటక గెలుపు ఇచ్చిన జోష్‌తో కాంగ్రెస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలలో కూడా గెలిచి తీరాలి. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీకి వ్యతిరేక పక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ స్థాయిలో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ఏర్పాటైన నేషనల్ ఫ్రంట్, యునైటెడ్‌ఫ్రంట్ తరహాలో అంత బలంగా బిజెపి వ్యతిరేకంగా ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఎలాంటి ఫ్రంట్ ఏర్పాటు కాలేదు. కానీ బలమైన జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేక్రమంలో కాంగ్రెస్‌పాత్ర ఏమిటనే దానిపై విపక్షాలలో ఏకాభిప్రాయం లేకపోవడమే గందరగోళానికి దారితీస్తుంది. నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని భావిస్తుంటే కె.చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు ఆ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎలో లేని బిజెపి వ్యతిరేకపక్షాలు మూడో ప్రత్యామ్నాయంగా ఏర్పడినా ఎన్నికల తరువాత ప్రభుత్వ ఏర్పాటుకి యూపిఏతో మూడవ ప్రత్యామ్నాయం కలవాల్సిన అనివార్యత ఏర్పడుతుంది. ఎన్నికలకు ముందు కె. చంద్రశేఖర్‌రావు, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణించడానికి ఇష్టపడటం లేదు. వీరు బలంగా ఉన్న రాష్ట్రాలలో వీరికి కాంగ్రెస్‌తో పెద్దగాపనిలేదు. కాబట్టి చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, మమతాబెనర్జీ అఖిలేష్ యాదవ్, దేవగౌడ, ఓం ప్రకాశ్ చౌతాల, జయంత్‌సింగ్ వామపక్షాలు ఒక కూటమిగా ఏర్పడే అవకాశం లేకపోలేదు. మరొకవైపు కాంగ్రెస్ నితీష్ కుమార్, తేజస్వియాదవ్, శరత్‌యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత సోరన్, స్టాలిన్‌లతో యూపిఏ కూటమి కూడా బలంగానే కనిపిస్తుంది. యూపిఏ పక్షాలతోపాటు మిగతా బిజెపి వ్యతిరేక పార్టీలు జట్టుకడితే బిజెపికి బలమైన ప్రత్యర్థిగా నిలబడే అవకాశం ఉంది. బిజెపి మరొకసారి గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తే విపక్షాల ఉనికికే ప్రమాదమని వారికి కూడా తెలుసు. కాబట్టి కాంగ్రెస్‌తో సహా ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విపక్షాలు బిజెపిని ఓడించడానికి సర్వశక్తులొడ్డుతున్నాయి. యూపిఏ పక్షాలు అధికారంలో ఉన్న ఏడు రాష్ట్రాలలోని 157 లోక్‌సభ స్థానాలలో బిజెపి వ్యతిరేక పక్షాలు అధికారంలో ఉన్న ఐదురాష్ట్రాలలోని 98 లోక్‌సభస్థానాలలో అంటే మొత్తం 255 లోక్‌సభ స్థానాలతోపాటు మహారాష్ట్రలో మహారాష్ట్ర అగాడి, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గట్టిగా పోరాడగలిగితే బిజెపిని మూడోసారి అధికారంలోకి రాకుండా నిలువరించే అవకాశం ఉంది. భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉన్న 11రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లే పెద్ద రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో కూడా యూపి గుజరాత్‌లో మాత్రమే బిజెపి ప్రతిపక్షాల కంటే బలంగా కనపడుతుంది. ఈ రెండు రాష్ట్రాలలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపిని ఓడించే సత్తా విపక్షాలకి ఉందనే విషయాన్ని గమనించాలి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజూ జనతాదళ్ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఏ పార్టీతోనైనా ఏ కూటమితోనైనా కలిసి నడిచే అవకాశాలు ఎక్కువ. అందుకే బిజెపిని ఓడించగల శక్తి ఆయా రాష్ట్రంలోని విపక్షాలకి కూడా ఉందనేది వాస్తవం. గుజరాత్‌లో కాంగ్రెస్ యూపిలో ఎస్పీ పుంజుకుంటే బిజెపిని అధికారానికి దూరం చేసే అవకాశం దక్కుతుంది. ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మోడీ ఎదిగారని మార్నింగ్ కన్సల్ట్ అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదిగిందని వాల్‌స్ట్రీట్ జనరల్ లాంటి సంస్థలు చెబుతున్న నేపథ్యంలో మోడీ ప్రధానమంత్రి కావాలని దేశంలో 64 శాతం మంది కోరుకుంటున్న సందర్భంలో మోడీ ఇమేజ్ చరిష్మా బిజెపిని మరొకసారి గద్దెనెక్కిస్తుందా లేక బెంగాల్ కర్ణాటక రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో ఎదురైన ఓటమి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కూడా పునరావృతం అవుతుందా అనే సందేహాలకి 2024 లోక్‌సభ ఎన్నికలు సమాధానం చెప్పబోతున్నాయి. ఇప్పటికైతే మోడీకి సరితూగే వ్యక్తిని విపక్షాలు చూపెట్టలేకపోతున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తనకు అలవాటు లేని త్యాగాలకు సిద్ధపడి నితీష్‌కుమార్ లేదా స్టాలిన్ లాంటి వాళ్లను మోడీకి ప్రత్యామ్నాయంగా తెరపైకి తెస్తే కొంతమేరకు ఆశావాద ఫలితాలు రాబట్టవచ్చు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపికి సీట్లు తగ్గినా మెజార్టీకి కావలసిన272 లోక్‌సభ స్థానాలు గెలవగలుగుతుందని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు చెప్తున్నాయి. కానీ ఎంత బలమైన వ్యక్తులైనా పార్టీలైనా ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి తలవంచక తప్పదు. అంతిమ నిర్ణేతలు ప్రజలే. అదే ప్రజాస్వామ్యానికి ఉన్న బలం. 10 సంవత్సరాల ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే అది మోడీ ప్రభుత్వానికి దక్కిన డిపాజిట్ ఓటుగానే భావించాలి. అలాకాకుండా ప్రజలు కర్ణాటకలోలాగా మార్పును కోరుకుంటే మరొక సంవత్సరంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం లేకపోలేదు. ●



# వర్సిటీలో ఎన్‌సిసి శిక్షణా శిబిరం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:**
వర్సిటీలో 25వ ఆంధ్ర బెటాలియన్ గుంటూరు యన్‌సిసి ఆధ్వర్యంలో 10రోజుల వార్షిక శిక్షణా శిభిరం శనివారం ప్రారంభమైంది. క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సి.యస్. శిద్దు



ప్రారంభించారు. శిభిరంలో 630మంది వివిధ కళాశాలల నుంచి క్యాడెట్‌లు పాల్గొన్నారు. ఈ శిభిరాన్ని ఉద్దేశించి కల్నల్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా యన్‌సిసికి సంబందించిన వివిధ పాఠ్యాంశాల్లో శిక్షణ జరుగుతుందని అన్నారు. క్యాడెట్లకు జాతీయభావం, ఐఖ్యతను పెంపేలా క్రమశిక్షణతో కూడిన అంశాలను బోధించనున్నారు. శారీరక శిక్షణ, డ్రిల్, ఆయుధశిక్షణ, మిలటరీ సంబందించిన శిక్షణ నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రథమ చికిత్స, యోగా, పోటీ తత్త్వం అలవర్చుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ అర్జిడెంట్ కెప్టెన్ పి.కుమార్‌రాజా, సుబేదార్ మేజర్ విజయమోహిత్, యన్‌సిసి అధికారులు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

# ఆచార్య అశోక్‌కుమార్‌కు అభినందన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:**
వర్సిటీలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్ దుబాయ్‌లో ఐక్యరాజ్యసమితి అనుబంద సంస్థ బెస్ట్ డిప్లమాట్స్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని వర్సిటీకి గుర్తింపుతీసుకువచ్చారు. ఈసదస్సులో అనేక అంశాలపై విలువైన,



ఆదర్శనీయమైన సూచనలు అందించారు. ఆయన పరిశోధనా పత్రంపై వివిధ విభాగాల ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. 67దేశాల నుంచి ఆర్థిక, సోషియాలజీ, సోషల్‌వర్క్ వంటి విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్‌లు, న్యాయ విద్యార్థులు పరిశోధనా పత్రాలను సమర్పించిన ఈసదస్సు ఈనెల 19 నుంచి 24వరకు జరిగింది. ఈసందర్భంగా అశోక్‌కుమార్‌ను విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కనపర్తి అబ్రహం లింకన్, వివిధ విభాగాల అతిధి అధ్యాపకులు డా॥ యం.వసంతరావు, డా॥డి.రాజశేఖర్, డా॥పి.రాజ్‌కుమార్, పరిశోధకులు ఘనంగా సన్మానించారు. దుబాయ్ సదస్సుతో వర్సిటీ ఖ్యాతితో పాటు అంబేద్కర్ చైర్ ప్రతిష్ట కూడా పెరిగిందనా న్నరు.

# ఏఎన్‌యు వద్ద ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:**
దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు వర్సిటీ వద్ద ముందస్తుగా నిర్వహించారు. తెలుగునాడుట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఏర్పాటుచేసిన



భారీకేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణుప్రసాద్ మాట్లాడుతూ ఎన్.టి.రామారావు యుగపురుషుడని అందరు కొనియాడుతున్నారన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగంలోకి వచ్చి తెలుగుదేశం పార్టీని ప్రారంభించి అప్పటివరకు అగ్రవర్ణాలకే ఉన్న రాజకీయ ప్రవేశాలను పేదలకు, అట్టడుగు వర్గాలకు దగ్గర చేర్చారన్నారు. సినీ రంగంలో ఓ వెలుగు వెలిగిన ఆయన రాజకీయ రంగంలో పేదల పక్షాననిల్చుని వారి అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఆయన శతజయంతి సందర్భాన్ని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎనలేని కృషిచేసిన ఎన్‌టిఆర్‌కు భారతరత్న పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని కోరారు. ఈ సందర్భంలో డాక్టర్ మండూరి వెంకటరమణ, డాక్టర్ శ్రీనివాస్, గోవింద్, నూతక్కి వెంకటేశ్వరరావు, నంబూరు కోటేశ్వరరావు,ఎన్.శ్రీనివాస్, సి.హెచ్.సాంబశివరావు, మురళీ,సుధీర్, వంశీ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ప్రభుత్వంపై పెత్తనం చేసేందుకే తెచ్చిన ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలి

**గుంటూరు కల్చరల్, మే 27, ప్రభాతవార్త :**
అధికార యంత్రాంగంపై అజమాయిషీతో సహా ప్రధాన పాలకరంగాలపై ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్న హక్కులను పరిరక్షిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కేందుకు మొండిగా ఆర్డినెన్స్ జారీ చేసిన కేంద్రం తీరు సమాఖ్యస్ఫూర్తికి తీవ్ర విఘాతం కల్పించడమేనని అవగాహన సంస్థ ఖండిస్తుంది.ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటినుంచి అక్కడి ప్రభుత్వ అధికారాలన్నీ హరించడానికి కేంద్రం చేయని ప్రయత్నం లేదని ప్రజలచేత ఎన్నికైన ప్రభుత్వంకంటే కేంద్రం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారాలుండాలని కోరుకుంటుందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.కేంద్ర రాష్ట్రవ్యవహారాలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని శాంతి భద్రతలు పోలీసువ్యవస్థ,భూ సంబంధం అంశాల్లో మినహా మిగతా అన్ని విషయాల్లో ఢిల్లీ ప్రభుత్వానికే అధికారం ఉంటుందని స్పష్టంగా తీర్పు నిచ్చిందని,ఆ తీర్పుపై ఆగ్రహించిన కేంద్రం ఈనెల 20వ తేది అర్ధరాత్రి మరో ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ఇది కేవలం ఢిల్లీ ప్రభుత్వం,ప్రజలకు సంబంధించిన అంశమేకాదని ఈ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించేలా జనమంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# రాజదండం అవసరం గురించి విజ్ఞత గలిగిన ప్రజలే ఆలోచించాలి

**గుంటూరు కల్చరల్, మే 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ కావలసిన పార్లమెంట్‌లో రాజదండం అవసరం ఏమిటో విజ్ఞత కలిగిన ప్రజలే ఆలోచించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.రాచరిక వ్యవస్థలో అధికారం దేవుడు ఇచ్చాడనేందుకు గుర్తుగా మతగురువులు రాజదండాన్ని రాజుకు ఇచ్చేవారని,ప్రజాస్వామ్య దేశంలో రాజదండం ఎలా వాడతారని అవగాహన సంస్థ ప్రశ్నిస్తుంది.భారత్‌కి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో రాజులు ఒక రాజదండాన్ని అప్పటి ప్రధాని నెహ్రూకి కానుకగా ఇస్తే వేలాదిమంది అమరుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని గమనంలో పెట్టుకున్న నెహ్రూ ఆ దండాన్ని అలహాబాద్ మ్యూజియంలో పెట్టించారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.బ్రిటిష్ వారి నుండి పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్నామని అది రాజమార్పిడి కాదని జవహర్‌లాల్ నెహ్రూ తేల్చి చెప్పగా ఇప్పటి ప్రభుత్వం దాన్ని తిరిగి ప్రతిష్ఠించడం తమకు అధికారం దేవుడు ఇచ్చాడని చాటుకునేందుకేనని,అధికారాన్ని ఇచ్చిన ప్రజల్ని,ప్రజాస్వామ్యాన్ని గేలి చేసేందుకేనని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

# గుంటూరు వార్త

## నేడు అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మే 27, ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం చెవి,ముక్కు,గొంతు సమస్యలపై సభను ఏర్పాటు చేసింది.28వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా ప్రముఖ ఇఎన్‌టి సర్జన్,డాక్టర్ కె.రవికుమార్ పాల్గొంటారన్నారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా స్థలాలను గుర్తించాలి

**బాపట్ల.మే27,ప్రభాతవార్త :**
పరిశ్రమలు ఏర్పాటు జరిగేవిధంగా ఎపిఐఐసికి జిల్లాలో స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అదికారులను అదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శనివారం జిల్లా స్థాయి పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాశం కింద జిల్లాలో స్థాపించిన పరిశ్రమలకు రూ.13.62 కోట్లు రాయితీ మంజూరు కు అమోదించటం జరిగిందన్నారు. అద్దంకి, వేమూరు,బాపట్ల ,చీరాల,పర్చూరు,రేపల్లె నియోజకవర్గాల్లోని 8 ప్రాంతాలు పరిశ్రమలకు అనువైనవిగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో కనీసం 25 ఏకరాల భూమిని గుర్తించే బాధ్యత ఆర్డీఓలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల కార్పోరేషన్ కేంద్రం నిధులతో అ ప్రాంతాలను అభివృద్ది చేస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 3 ఏకరాల స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాశం కింద జిల్లాలో 197 మంది లబ్దిదారులకు రూ.13,62 కోట్లు మంజూరుకు అమోదించామన్నారు. ఇందులో 54 మంది ఎస్సీ,6 ఎస్టీ లబ్దిదారులు ఉన్నారన్నారు. మిగిలినవి బీసిలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటైన చుక్కజల కేంద్రాలన్నింటిని ఆర్డీఓలు తనీకీ చేసి ప్రభుత్వ అనుమతులను పునపరిశీలించాలన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిపెట్టుకుని ఈ కార్యక్రమాన్ని అతిక్రమిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అదికారులు తక్షణమే చేపట్టాలన్నారు.నిబందనలు వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాశం కింద 21 మండలాల్లో 67 యూనిట్లు మంజూరు చేశామన్నారు. గ్రామీణ ఖాధీబోర్డు కింద రేపల్లెలో రూ.2కోట్లతో చేనేత క్లస్టర్ నిర్మాణం జరుగుతుందన్నారు. అదే విదంగా చీరాల ,చెరుకుపల్లి మండలాల్లో ఎస్‌హెచ్‌డిపి క్లస్టర్ అభివృద్దికి ప్రభుత్వానికి ప్రతిపాధనలు వంపించామన్నారు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ఔత్సాహికులు దరఖాస్తు చేసుకున్న వెంటనే పర్యావరణ అనుమతులు,లైసెన్స్ నిబందనలన్నింటిని పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపన కోరకు గడిచిన 56 రోజుల్లోనే 119 దరఖాస్తులు రాగా అందులో 110 దరఖాస్తులను అమోదించినట్లు ఆయన తెలిపారు.చీరాల,అద్దంకి,వేమూరు,.బాపట్ల మండలాల్లో నూతనంగా స్థాపిస్తున్న పరిశ్రమలకు అధికారులు సహకరించాలన్నారు. దరఖాస్తులు చేసుకునే ఔత్సాహికులకు అధికారులు సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మదన్‌మోహన్,ఏడి సూరిబాబు,అనుభంద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

# చెత్త నుంచి దళితులకు విముక్తి జరగేనా

**కర్లపాలెం,.మే27,ప్రభాతవార్త :**
కర్లపాలెం మండలంలోని జాతీయ రహదారి వెంట అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వ కాలంలో మాజి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణాన్ని ప్రారంబించారు. అయితే కర్లపాలెం ఏట్రావారిపాలెం పంచాయితీ అ అంబేద్కర్ భవన పరిశరాలను డంపింగ్ యార్డు గా ఉపయోగిస్తున్నారు. దీనిపై అనేక సార్లు దళిత సంఘాలు అందోళన వ్యక్తం చేసినప్పటికి ఎవరూ పట్టించుకోలేదు,ఈ క్రమంలో బాగంగా బాపట్ల శాసన సభ్యులు మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయింపు చేసి డప్పింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి కర్లపాలెం పంచాయితి కి డంప్పింగ్ యార్డు కొరకు చేరే ఒక చోట స్థలాన్ని కేటాయించారు.అనంతరం అంబేద్కర్ భవన పరిశరాలను శుభ్రం చేయించి మెరక తోలించి ఎంతో సుందరంగా తయారు చేశారు. అయినప్పటికి ఇంకా అక్కడ పంచాయితి చెత్త వేస్తూనే ఉన్నారు. దీనిపై దళిత సంఘాలు అగ్రహం వ్యక్తం చేస్తునా న్నరు. దీనిపై అందోళన చేయడానికి దళిత సంఘాలు సిద్దమవుతున్నారు. అక్కడ చెత్త వేయకుండా నివారించాలని,లేదంటే అందోళన ఉదృతం చేసి సమస్యను పరిష్కరించుకుంటామని దళిత సంఘాలు హెచ్చరిస్తున్నారు.



# అభ్యర్థులకు పలు సూచనలు సలహాలు

**గుంటూరు విద్య, మే 27, ప్రభాతవార్త :** ఈనెల 28 ఆదివారం 10గంటలకు సివిల్స్ గ్రూప్స్ పరీక్షలకు సంబంధించి ఉచిత ఆన్‌లైన్ అవగాహన సదస్సుకు హాజరయ్యేవారు పలు సూచనలు పాటించాలని టార్గెట్ ఐఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి తెలిపారు.

-మీ మొబైల్‌లో తప్పనిసరిగా గూగుల్ మీట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఉండాలి

-మీరు రిజిస్టర్ చేసుకున్న వాట్సాప్ నంబర్‌ను టార్గెట్ ఐఎస్ అకాడమీ అనే గ్రూప్‌లో యాడ్ చేశాము.లింక్ ఆ గ్రూప్‌కి వస్తుంది.

-ఈగ్రూప్‌కి లింక్ వచ్చిన తర్వాత దానిపై క్లిక్ చేస్తే ఆస్కటు జాయిన్...ప్రజెంట్ అని మీకు కనిపిస్తుంది.మీరు ఆస్క్ టు జాయిన్‌పై మాత్రమే క్లిక్ చేయాలి,అప్పుడు మీరు ఆన్‌లైన్‌లోనికి వస్తారు.

-ఆన్‌లైన్‌కి వచ్చినవారు వాయిస్ మ్యూట్‌లో ఉండాలి,వీడియో ఆన్‌లో ఉంచాలి.లింక్ ఎవరికి షేర్ చేయకూడదు.ఒకవేళ మా నుంచి ఏదైనా టెక్నికల్ సమస్య వచ్చిన ఆన్‌లైన్ ఆగినా,మీరు ఎవరూ కూడా మా నుండి మీకు సమాచారం వచ్చేంతవరకు ఆన్‌లైన్ నుండి వెళ్ళవద్దు..ఒక 15నిమిషాలు వేచి ఉండండి.ఎవరికైనా లింక్ ఓపెన్ కాకపోతే 9030562728, 9440989629 నంబర్లకు ఫోన్ చేసి తెలియచేయగలరు అని అన్నపురెడ్డి,ఉషారాణి జి.శ్రీనివాసరావు తెలిపారు.

# తెదేపా పసుపు పండుగకు తరలివెళ్లి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల పార్టీ శ్రేణులు

**ఎ కొండూరు, మే 27, ప్రభాత'వార్త' :**
రాజమహేంద్రవరంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్న టిడిపి మహానాడు (పసుపు పండగ)కు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాజమండ్రి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు పుట్టినరోజు (మే 28)న ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నిర్వహిస్తున్న శత జయంతి ఉత్సవం మహానాడు తెలుగుదేశం పార్టీకి పండుగ అని ఈ సారి రాజమహేంద్రవరం మహానాడు పసుపు పండుగకు వేదిక అయిందని ఈ మహానాడుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా వచ్చే ప్రతినిదుల కోసం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ రాజమండ్రి మమానాడు మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ వెంట ఉభయ కృష్ణాజిల్లాల పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి మాజీ ఎఎంసి చైర్మన్ ప్రముఖ న్యాయవాది తాళ్లూరి రామారావు సంకురాత్రి జనార్ధనరావు (అడ్వకేట్) నాళ్ల సురేంద్ర తదితరులు ఉన్నారు.

# పెత్తందారులపై పేదల విజయం

**తుళ్లూరు, మే27, ప్రభాతవార్తః** పెత్తందారులపై పేదల విజయమని ఉమ్మడి గుంటూరు జిల్లాల చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా పేర్కొన్నారు. శనివారం తుళ్లూరు మండల పరిధిలోని మందడం లే అవుట్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తొలుత తుళ్లూరు తుళ్లూరు తహసీల్దార్ ఫణీంద్రబాబు మాట్లాడుతూ మందడం లేఅవుట్‌లో ఉద్దండరాయుని పాలెం, లింగాయపాలెం, తాళ్లాయిపాలెం గ్రామాలకు చెందిన 340 మందికి పట్టాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం గుంటూరు ఆర్‌డీవో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ముఖ్యమంత్రి, కలెక్టర్ చొరవతో లే అవుట్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్ పేదలకు మంచి చేయాలన్న తపన వలనే విజయం వరించిందన్నారు. తాడికొండ నియోజవకర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ పేదలకు ఇళ్ల స్థలాల రాకూడదని కోర్టులకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నాలు చేసినా సీఎం జగన్ అన్ని సమస్యలను ఎదుర్కొని పేదలకు పట్టాలు అందేలా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైసీపీ నేతలు శృంగారపాటి సందీప్, తుమ్మూరు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నవపాల్ నవ సవాల్..

## పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**విజయవాడ, ఏప్రియల్ 27, ప్రభాత'వార్త' :**
తొమ్మిది సంవత్సరాల కాలంలో తొమ్మిది ప్రశ్నలు అంటూ విలేకరుల సమావేశంలో బిజెపి ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తొమ్మిది ప్రశ్నలకు జవాబు చెప్పాలని పార్లమెంట్ సభ్యులు ఎన్ ఉత్తమ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం



విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జరిగి విలేకరుల సమావేశంలో ఆయన నవపాల్, నవసవాల్ అను పుస్తకాన్ని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగబోయే పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్ నూతన భవనాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా జరుగవలసిన ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించడం చరిత్రలో ఎక్కడా కూడా కనివిని యెరుగమని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏఐసిసి ఆదేశాల ప్రకారం దేశంలోని అన్ని నగరాల్లోను ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు నరహరిశెట్టి నరసింహారావు, లామ్ తాంతియా కుమారి, మేడా సురేష్, కొలనుకొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్డీఎఐ జీవిత భీమా అవగాహన

**విజయవాడ, ఏప్రియల్ 27, ప్రభాత'వార్త' :**
2047 నాటికి అందరికి భీమా అనే ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యంలో భాగంగా మిజోరాంలో భీమా చొచ్చుకుపోవడానికి భారతీయ భీమా పరిశ్రమ సమిష్టిగా కలిసి వచ్చింది. టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్, ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస ఉతన్నాయి. మిజోరాం ప్రభుత్వ కార్యదర్శి లాల్రామ్సంగ సాయిలో, ఐఆర్డీఎఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ గౌతమ్ కుమార్ నేతృత్వంలో మిజోరాంలో నిర్వహించిన సమావేశంలో కామన్ సర్వీస్ సెంటర్స్, లైఫ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు చెందిన సీనియర్ అధికారులు, ఏజెంట్లు బ్యాంకు ప్రతినిధులతో సహా కీలక ప్రముఖులు పాల్గొన్నారు.

# మహానాడుకు భారీగా తరలివెళ్లిన తెలుగు యువత

**ఎ కొండూరు, మే 27, ప్రభాత'వార్త' :**
రాజమహేంద్రవరంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్న టిడిపి మహానాడు పార్టీ పసుపు పండగకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షడు పిట్టా చైతన్య నేతృత్వంలో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తెలుగుదేవం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావు ప్రారంభించిన ఈ మహానాడు పార్టీ పండుగను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ ఏడాది ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మరింత అట్టహాసంగా రెట్టింపు ఉత్సాహంతో తెలుగు యువత కదం



తొక్కిందని, ఈ మహానాడుతో రాష్ట్రంలో వైసిపి సైకో అరాచకపాలనకు ప్రజలు చరమగీతం పాడతారని శనివారం ప్రెస్‌మీట్‌లో పిట్టా చైతన్య విమర్శించారు. పిట్టా చైతన్య వెంట తెలుగు యువత శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ మహానాడుకు మంచి జోష్‌గా తెలుగు యువత రోహిణి ఎండను సైతం లెక్క చేయకుండా తరలివెళ్లారు.

నుండి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాజమండ్రి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు పుట్టినరోజు (మే 28)న ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నిర్వహిస్తున్న శత జయంతి ఉత్సవం మహానాడు తెలుగుదేశం పార్టీకి పండుగ అని ఈ సారి రాజమహేంద్రవరం మహానాడు పసుపు పండుగకు వేదిక అయిందని ఈ మహానాడుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా వచ్చే ప్రతినిదుల కోసం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ రాజమండ్రి మమానాడు మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ వెంట ఉభయ కృష్ణాజిల్లాల పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి మాజీ ఎఎంసి చైర్మన్ ప్రముఖ న్యాయవాది తాళ్లూరి రామారావు సంకురాత్రి జనార్ధనరావు (అడ్వకేట్) నాళ్ల సురేంద్ర తదితరులు ఉన్నారు.

# రానున్న రోజుల్లో వాలంటరీ వ్యవస్థ ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతుంది



**కర్లపాలెం,. మే27,ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో వాలంటరీ వ్యవస్థ ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతుందని మాజీ డిప్యూటీస్పీకర్ ,శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు. మండల పరిదిలోని కర్లపాలెంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోనా మాట్లాడుతూ తనకున్న సమాచారం మేరకు 2024 ఎన్నికల్లో వాలంటరీ వ్యవస్థ ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతుందని కీలక వాఖ్యలుచేశారు. అందువలన వాలంటీర్లు బాధ్యతతో పనిచేసి ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పుడు ఈ వాఖ్యలు పట్ల తీవ్ర చర్చ జరుగుతుంది.అంటే 2024 లో మరళా వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాలంటరీ వ్యవస్థకు మరిన్ని అధికారాలు ఇస్తారా,లేక వారిని కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తిస్తారా, అవనే చర్చ వాలంటీర్ల మద్య జరుగుతుంది.

# క్రీడా స్వరూపం కన్నుమూత

## - వ్యాయామ అధ్యాపకులు కెఎల్ స్వరూప్-స్వరూపల్ మృతికి పలువురు ధ్రిగ్బాంతి



**బాపట్ల.మే27,ప్రభాతవార్త :** జాతియ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా రత్నం రాలిపోయింది,ఎందరో విద్యార్థులను సుశిక్షితులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయామ అధ్యాపకులు కెఎల్ స్వరూప్ అనారోగ్యంతో చికిత్స పోందుతూ శనివారం ఉదయం హైదరాబాద్ ప్రవేటు వైద్యశాలో మృతి చెందారు.బాపట్ల మండలం మరుగుగొండపాడు గ్రామానికి చెందిన స్వరూప్ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా,వ్యాయామ అద్యాపకులు,బాపట్ల ఎడ్యుకేషన్ సోసైటీ సభ్యులుగా పనిచేశారు. సాధారణ బదిలీలలో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వ్యాయామ అధ్యాపకునిగా బదిలీ అయ్యారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం వైద్యశాల్లో చికిత్స పోందతూ కన్నుమూసారు. వేలాది మంది విద్యార్థులకు ఆయన క్రీడా రంగంలో తర్ఫీదును అందించారు. ఆయన శిష్యరికంలో ఆనేకమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలను సాధించారు.పాఠశాల స్థాయినుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకున్న స్వరూప్ అదే క్రీడా స్పూర్తితో ఎందరికో మార్గదర్శకుడు అయ్యారు. చదువుకున్న కళాశాల్లోనే వ్యాయామ ఉపాధ్యాయుడిగా,ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చెపట్టారు.స్వరూప్ శిష్యులుగా అనేకమంది ఇండియన్ ఆర్మీ,పోలీస్ శాఖలల్లో ఉదోయ్గ అవకాశాలు సాధించారు.విద్యార్థులను మంచి క్రీడా కారులుగా తయారు చేయాలని నిరంతరం తపన పడేవారన్నారు. జాతీయ స్థాయిలో ఆయనకు అనేక ప్రశంశా పత్రాలు,అవార్డులు అందుకున్నారు. క్రీడా రంగంలో అనేక మంది అనిముత్యాలను తయారు చేయడంలో స్వరూప్ కృషి మరువలేనిదన్నారు. అటువంటి క్రీడా స్వరూపం నేటితో ముగిసింది.,ఆయన మృతిపట్ల బాపట్ల ఎడ్యుకేషన్‌సోసైటీ అధ్యక్ష,కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు,మానం నాగేశ్వరరావు,కమిటి సభ్యులు,బాపట్ల క్రీడా కారులు సంతాపాన్ని తెలియజేసారు.

# దేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర కీలకం



**బాపట్లరూరల్,మే27,ప్రభాతవార్త :** భారత దేశ స్వాతంత్రం అనంతరం తోలి ప్రధానిగా బాధ్యతలు చెపట్టిన నెహ్రూ దేశ అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు తెలిపారు.స్థానిక పాత బస్టాండ్ వద్దగల అంజుమన్ కాంప్లెక్స్ లోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం నెహ్రూ 59వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలిప్రధానిగా నెహ్రూ బాధ్యతలు చెపట్టినప్పుడు దేశం మొత్తంలో కేవలం 50గ్రామాల్లో మాత్రమే విద్యుత్ అందుబాటులో ఉందన్నారు. అదే విధంగా దేశం మొత్తం కేవలం 4 విమానాలు 20 రైల్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండేవన్నారు. ప్రజలకు అవసరమైన విద్యా,వైద్యం ఎటువంటి సదుపాయాలు అందుబాటులో ఉండేవి కాదన్నారు. అటువంటి పరిస్థితుల్లో ఉన్న భారత దేశాన్ని ఆయన అంచెలంచలుగా దేశాన్ని అభివృద్ధి చేస్తూ దేశ పురోగతికి నాంది పలికారన్నారు. అనాడు రూ.5 కోట్ల రూపాయలతో ప్రారంబించిన జీవిత భీమా నేడు లక్షల కోట్ల రూపాయలతో ప్రజల ప్రాణాలకు భద్రతనిస్తుందన్నారు. నెహ్రూ ప్రాంరంబించిన జీవిత బీమాను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రవేటు రంగానికి అప్పగిస్తూ పేద ప్రజల భద్రతపై నీల్లు చల్లారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు పఠాన్‌రాజేష్,శీలం సాగర్,దండు రేణుక,నళిని,శంకర్‌రెడ్డి,రవి,తాజుద్దీన్,అశ్వీని,మత్తయ్య,తదితరులు పాల్గోన్నారు.

# మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు


**మంగళగిరి, మే 27, ప్రభాతవార్త :** ఈ భూమిపై వెలసిన కారణజన్ముడు ఎన్టీఆర్ అని సినీ దర్శకుడు ప్రెగడ రవీంద్రనాథ్ అన్నారు.మంగళగిరి సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో పాతమంగళగిరి పొట్లబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ ఎన్టి రామారావు శతజయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవీంద్రనాథ్ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు నిలువుటద్దం నందమూరి తారక రామారావు అని కొనియాడారు.తాను సినీరంగంలో ప్రవేశించే ముందు ఎన్టీఆర్ ఆశీస్సులే నాకు రక్షగా నిలిచాయన్నారు.ఎన్టీఆర్ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మంగళగిరి సాహితీ కళావేదిక అధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు తన స్వాగత ఉపన్యాసంలో ప్రపంచంలో తెలుగువారు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా తెలుగువారి గుండెల్లో నిలిచి ఉంటుందని నటుడిగా ఎన్టీ రామారావు పోషించిన పాత్రలు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర నాటకకళాపరిషత్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు,మంగళగిరి పట్టణ ప్రముఖులు నందం అబద్దయ్య,రాష్ట్ర ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి పాలెపు రామారావు,మానవ వికాసం మండలి కన్వీనర్ రేఖా కృష్ణార్జునరావు,ప్రజానాట్యమండలి కళాకారులు కంచర్ల కాశయ్య,విశ్వశాంతి కళాపరిషత్ కన్వీనర్ పొట్లబత్తుని లక్ష్మణరావు,ఆలపాటి లక్ష్మీపెరుమాళ్ళు,గోలి మోహనరావు(పాలంచలి),జొన్నాదుల నాగమల్లేశ్వరరావు,అభ్యుదయ కవి గోలి మధు, ప్రముఖ న్యాయవాది వాకా రామ్‌గోపాల్ గౌడ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటిన ఎన్టీరామారావు తెలిసావల్లో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగిగా చేసిన మంగళగిరిలో నిర్వహించిన ఆయన శతజయంతి వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రగడ రవీంద్రనాథ్‌తో పాటు గాయని కవిత,ప్రముఖ కవి రచయితలు సందిపట్ల భూపతి,అల్లక తాతారావు,వేమూరి ధనుంజయరావు,యువటూరి ప్రసాద్‌బాబు లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.



# ఘనంగా భారత ప్రథమ ప్రధాని నెహ్రూ వర్ధంతి

**మంగళగిరి, మే 27, ప్రభాతవార్త :**

మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నెహ్రూ చిత్రపటానికి మంగళగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ షేక్ సలీం పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా భారత ప్రథమ ప్రధాని నెహ్రూ చేసిన అనేయ ప్రజా ప్రయోజన కార్యక్రమాలను స్మరించుకుని నివాళులర్పించారు.నెహ్రూ నిర్మించిన అనేక ప్రాజెక్ట్స్ వైద్య విద్యా విధానాలు గురించి మరియు భారతదేశ అభివృద్ధి గురించి స్మరించుకుంటూ నివాళులర్పించారు.కార్యక్రమంలో కొప్పాకుల కృష్ణారావు చౌదరి,మేళ్ళ రత్నగోపాల్,గోలి సాంబశివరావు,మాణిక్యాల కృష్ణయ్య,కూరగంటి చిక్కయ్య,తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు,బొట్టు రామారావు,కుక్కమళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అర్హులందరికి సంక్షేమం జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యం

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



**తెనాలి, మే 27, ప్రభాత వార్త :** అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు చేరువ చేయడం జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమని ప్రతి గడపలో జగనన్న సంక్షేమ ఫలం ఎంతో కొంత ఏదో విధంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా మండలంలోని అంగలకుదురు గ్రామంలో శనివారం ఉత్తరపల్లె నుండి 3వరోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ కొనసాగించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపిటిసి 1 ముప్పవరపు సంధ్యారాణి, ఎంపిటిసి 2 పేరం అరుణ, పలువురు వైసిపి నాయకులు వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తమ దృష్టికి వచ్చిన ఉన్న సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా గడచిన మూడున్నర సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారునికి లబ్ధిచేకూరుతుందని, మధ్య దళారి వ్యవస్థను రూపుమాపిన ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. మెరుగైన పాలన ప్రజలకు అందించే ప్రభుత్వానికి ప్రజల మద్దతు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి వైసిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించాలి



**తెనాలి, మే 27, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు చేయాలన్న సంకల్పంతో ఏర్పరచిన వాలంటీర్ వ్యవస్థ సత్ఫలితాలను ఇస్తుందని అందుకే వారి సేవలను గుర్తించి తగు విధంగా సత్కరించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం పట్టణంలోని 26వ వార్డు నుండి 40వార్డుల పరిధిలో గల వార్డు వాలంటీర్ల సేవలను గుర్తించి సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులతో సత్కరించే కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్ల సేవలను ప్రశంశిస్తూ వారికి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# తెలుగులోనే పాలనా పరమైన విధానాలు అమలు చేయాలి



**తెనాలి,మే 27, ప్రభాత వార్త :** పార్లమెంట్‌లో రాజ్యాంగ రూపకల్పనలో 22బాషలున్నాయని హిందీ జాతీయ బాష కాదని, అలాగే తెలుగు రాష్ట్రాల్లో మాతృభాష అయిన తెలుగు బాషకు తగు ప్రాధాన్యం కల్పించాలని తెలుగు బాషోద్యమ సమితి స్థానిక పెన్షనర్స్ హాలులో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కాకతీయ సొసైటీ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు అధ్యక్షత వహించిన సభలో శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ తెలుగుబాష ఔన్నత్యాన్ని వివరిస్తూ తెలుగు రాష్ట్రాల్లో తప్పని సరిగా ప్రాదమిక విద్య తెలుగులోనే కొనసాగించాలన్నారు. ఆంగ్లబాష పట్ల మక్కువ పెరిగిన క్రమంలో తెలుగు బాషను తక్కువ చేయడం సరికాదన్నారు. ఆంగ్లబాష ప్రాధాన్యత ఎంత ఉన్నా మాతృభాషలో పట్టు ఉంటేనే ఆంగ్లబాషలో కూడా విద్యార్థులు రాణించగలుగుతారన్నారు. తెలుగుబాషను అధికార బాషగా 1966 మే 14న ప్రకటిస్తూ చట్టం వచ్చిందని దీన్ని పూర్తిగా పాటించడం పాలకులు విధి అని అయితే ప్రభుత్వాన్ని కదలించి పని చేయించుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక చర్య కాదని, రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కు అని తెలుగుబాష విధిగా అమలయ్యేందుకు ప్రభుత్వ పరంగా కార్యనిర్వాహక శాఖ శాసన నిర్మాణశాఖ, న్యాయ శాఖల్లో తెలుగు బాషకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం విడుదల చేసే జీవోలను తెలుగులోనే విడుదల చేయాలని మెజిస్ట్రేట్, జిల్లా న్యాయస్థానాల్లో తీర్పులను కూడా తెలుగులోనే ఇవ్వాలని ఆ విధమైన ఒత్తిడిని ప్రభుత్వంపై తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇందుకు తన వంతుగా తెలుగు బాషోద్యమ సమాఖ్యకు సహకరిస్తానని లక్ష్మణరావు తెలిపారు. ఇదే సభలో తెలుగు బాషోద్యమ సమాఖ్య సమావేశ కర్త డాక్టర్ వెనిశెట్టి సింగారావు తెలుగుబాష జనబాహుళ్యంలోకి చొచ్చుకుని వెళ్ళేందుకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటి నుండి తెలుగుబాష మాట్లాడే విధానం తెలుగులో సంతకం పెట్టే విధానం, వ్యాపార సంస్థలకు విద్యా సంస్థల పేర్లను తెలుగులోనే వ్రాయించే విధానాన్ని తెలియజెప్పే కార్యచరణ గురించి వివరించారు. సభలో ఎన్‌సిసి ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ తెలుగు బాషా ఔన్నత్యాన్ని చాటుతూ ఆలపించిన గేయం సభికులను అలరించింది. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు బాష అభిమానులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ సామలలక్ష్మణబాబు, యట్టంశెట్టి హనుమంతరావులు పర్యవేక్షించారు.

# తెలుగు నాటకాన్ని బ్రతికించుకోవడం మనందరి బాధ్యత

**తెనాలి,మే 27, ప్రభాత వార్త :** నటన పట్ల ఆసక్తి పెరగడానికి తనకు స్పూర్తి నందమూరి తారక రామారావు నటించిన చిత్రాలేనని వాటి ద్వారానే ప్రేరణ పొంది నటుడిగా, రచయితగా దర్శకుడిగా రాణించగలిగానని ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నటుడు, దర్శకుడు, రచయిత సంజీవి తమ స్పందనను వ్యక్తం చేశారు. స్థానిక కొత్తపేటలోని దేవిశ్రీ ఫంక్షన్ హాలులో శనివారం సాయంత్రం ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కార ప్రధానోత్సవ సభ ప్రముఖ సినీ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ నాటకం చూడటం ద్వారా ఆలోచనా శక్తి పెరుగుతుందని అన్నారు. నాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ శకపురుషుడు శత జయంతి మహోత్సవాలను గత సంవత్సర కాలంగా నిర్వహిస్తూ తెలుగు నాటక రంగంలో విశిష్టతను సంతరించుకున్న రంగస్థల నటులను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించే సంస్కృతికి సూత్రదారి అయిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభినందనీయులని అన్నారు. తెనాలిలో కళాకారులకు పండుగ వాతావరణాన్ని సృష్టించి పెమ్మసాని థియేటర్ ద్వారా ఎన్టీఆర్ చిత్రాలను ప్రదర్శిస్తూ స్థానిక కళాకారులను ప్రతిరోజు ఒకరిని సత్కరించే విధానం చరిత్రలో నిలిచిపోయే అంశమని అన్నారు. ఆ మహానీయుని స్మరించుకుంటూ చేపట్టే కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతాయని భావనను వ్యక్తం చేశారు. అదే విధంగా సత్కార గ్రహీతలు నాటక రంగానికి అందించిన సేవలు వివరించారు. ఈ క్రమంలో సత్కార గ్రహీతలు రచయిత, నటుడు, సంజీవి ఆహార్య రూపశిల్పి మల్లాది గోపాలకృష్ణ, రంగస్థల నటి రత్నకుమారిలను శకపురుషుడు శత జయంతి మహోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీత సంజీవి మాట్లాడుతూ బాల్యం నుండి ఎన్టీఆర్ నటనకు దాసోహం పలికిన తాను తన నట జీవితంలో ఓనమాలు దిద్దుకున్నాని అన్నారు. ఎన్టీఆర్ రంగస్థల నటుడిగా విజయవాడలో రాణించిన నాటి సందర్భాలను వివరించారు. విశ్వనాథ సత్యనారాయణ ఎన్టీఆర్‌కు నటుడిగా తిలకం దిద్దారని, రాచమల్లు దౌత్యం నాటకంతో ఎన్టీఆర్ నట జీవితం ప్రారంభమయ్యిందని, అందులో నాగమ్మ పాత్రలో ఎన్టీఆర్ నటించారని, ఆ తరువాత బొబ్బిలి యుద్ధం నాటకలో తాండ్రపాపారాయుడు పాత్రలో నటించారని చేసిన పాపం నాటకం ద్వారా ఉత్తమ నటుడిగా అవార్డు కూడా అందుకున్నారని, నాటక రంగంతో ఎన్టీఆర్‌కున్న అనుబంధాన్ని వివరించారు. ప్రస్తుతం నాటక రంగ పరిస్థితి ఆశాజనకంగా లేదని చెబుతూ తెనాలిలో నాటక రంగానికి కళల కాణాచి సంస్థ ద్వారా చేయూతనిస్తున్న సాయిమాధవ్ బుర్రా సేవలను ప్రశంశించారు. అనంతరం మల్లాది గోపాలకృష్ణ, ప్రముఖ రంగస్థల నటి రత్నకుమారిసత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, కనక రాంబాబు, గోపరాజు విజయ్, కళలకాణాచి చెరుకుమల్లి సింగారావు, భవాని, గోపాలకృష్ణమూర్తి, బుర్రా నరసింహా, వేమూరి విజయభాస్కర్, సుభాష్‌చంద్రబోస్ తదితర కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి అంజుమన్ కమిటీ ఆర్థికసాయం



**పొన్నూరు,మే 27,ప్రభాతవార్త:** పేద ముస్లీం విద్యార్థుల విద్యాభ్యాసానికి అంజుమన్ కమిటి సహాయ సహకారాలు అందిస్తుందని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) అన్నారు . పట్టణానికి చెందిన అతి సామాన్య స్థాయి కుటుంబంలో జన్మించిన పఠాన్ అర్షియాకు స్కాలర్‌షిప్‌ను అందజేశారు. అర్షియా పదవ తరగతిలో 530మార్కులు సాధించిందని, అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 460మార్కులు సాధించిందన్నారు. పై చదువుల కోసం ఆర్థికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో అంజుమన్ కమిటి తరపున ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ మస్తాన్, కోశాధికారి షేక్ కరీముల్లా, కమిటి డైరెక్టర్లు పఠాన్ గపూర్‌ఖాన్, షేక్ సిలార్‌బాషా, సయ్యద్ జిలాని, పఠాన్ జమాల్‌ఖాన్, మైనార్టీ నాయకులు షేక్ మొహమ్మద్, షేక్ జానిబాష తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు పోలీసుల తీరుపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన ధూళిపాళ్ళ

**పొన్నూరు,మే 27,ప్రభాతవార్త:** ప్రజలకు రక్షణ కల్పించి, బాధితులకు అండగా నిలవాల్సిన పొన్నూరు పోలీసులు పక్షపాత ధోరణి,అవినీతి అక్రమార్కులకు అండగా ఉంటున్నారని ఇటీవల కాలంలో పోలీసులు వ్యవహరించిన తీరును జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు(ఎస్పీ)కు వ్రాత పూర్వకంగా రిజిష్టర్డు పోస్టు ద్వారా తెలియజేశారు. ఇటీవల పట్టణంలో జరిగిన దిష్టిబొమ్మల దగ్ధం కేసులో టిడిపి తరపున వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, వైకాపా నాయకులపై కేసు నమోదు చేయకుండా ఒక్క టిడిపియకులపైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మునిసిపల్ కార్యాలయంలో నిరసన తెలిపేందుకు వెళితే అక్కడ కూడా పోలీసులు వ్యవహరించిన తీరు సక్రమంగా లేదన్నారు. పేకాట, అక్రమ మద్యం, గంజాయి, సింగిల్‌నెంబర్ ఇలా అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నవారికి అండగా ఉంటున్నారన్నారు. పొన్నూరు పోలీసుల తీరు ప్రజల్లో నానాటికి దిగజారిపోతుందన్నారు. పోలీసుల తీరుతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. నానాటికి దిగజారిపోతున్న పోలీసుల ప్రతిష్టను పాడేందుకు జిల్లా ఎస్పీ పొన్నూరు పోలీసుల వ్యవహార శైలిపై దృష్టి సారించాలని నరేంద్రకుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు కార్మికులు మృతి

**రేపల్లెరూరల్, మే 27, ప్రభాతవార్త :**నాపరాయి లోడుతో మాచర్ల నుండి రేపల్లెకు వస్తున్న ఇటుకరాయి లోడు లారీ బోల్తా పడటంతో ముగ్గురు కార్మికులు మృతి చెందగా, ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయా య్యి. వివరాలలోకి వెళ్ళితే... సి.ఐ విజయ్‌చంద్ర మాట్లాడుతూ శనివారం తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో మాచర్ల నుండి రేపల్లెకు వస్తున్న లారీ డ్రైవర్ నిద్రావస్థలో ఉండటంతో పెనుమూడి పంచాయితీ శివారు రావిఅనంతవరం గ్రామం వద్ద లారీ బోల్తా పడటంతో క్యాబిన్‌పై ఉన్న ముగ్గురు కార్మికులు కాలువలో పడటంతో వారిపై నాపరాయి పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. క్యాబిన్‌లో ఉన్న ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కార్మికులను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వవైద్యశాలలో ఉన్న మార్చురికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తామన్నారు. మృతి చెందినవారి వివరాలు పాసర్లపాడుకు చెందిన చినపల్లి చెన్నకేశవులు, అదే గ్రామానికి చెందిన సాంబయ్య, వలి ముగ్గురు మృతి చెందగా గాయపడిన వారు చల్లా చిన్నకాసాల, మిట్టగుడిపాడుకు చెందిన సైదారావులకు గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహాశీల్దారు మల్లిఖార్జునరావు కుటుంబ సభ్యులకు తెలియచేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందచేస్తామన్నారు.

# అనాధ శవ దహన సంస్కార సేవలో శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృందం

**తెనాలి,మే 27, ప్రభాత వార్త :** శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి కరోనాకు ముందు నుండి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న నేపధ్యంలో కరోనా సమయంలో అనాధ శవదహన సంస్కారాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించింది. ఈ క్రమంలో శనివారం స్థానిక నాజరుపేటలో మేడిశెట్టి వారి వీధిలో నివాసం ఉంటున్న మేడూరి వీరమ్మ (70)వృద్ధాప్యంతో మృతి చెందగా ఆమెకు బంధువులెవ్వరూ లేకపోవడంతో మృతురాలి అన్న వెంకటేశ్వర్లు శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి సహాయం కోరడంతో తక్షణమే సంస్థ నిర్వాహకులు కుర్రా శ్రీను స్పందించి తమ కమిటీ సభ్యులను కలుపుకుని బుర్రిపాలెం రోడ్డులోని మహాప్రస్థానం నందు సాంప్రదాయ పద్ధతిలో వీరమ్మ దహన సంస్కారాలు నిర్వహించారు. సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల మహాప్రస్థానం సేవా సమితి అధ్యక్షులు జెట్టి శివరామకృష్ణ మాట్లాడుతూ కుర్రా శ్రీను మిత్ర బృందం సామాజిక బాద్యతగా చేస్తున్న సేవలు స్పూర్తిదాయకమన్నారు. మల్లెల వాసు మాట్లాడుతూ గుంటూరు పట్టణానికి చెందిన స్వామి జ్ఞాన ప్రసన్న పిలుపు మేరకు తెనాలిలో గత నాలుగు సంవత్సరాలుగా సేవా సమితి ద్వారా ఆకలి ఉన్న వారికి అన్నం పెట్టడం, అనాథలు, నిస్సహాయులు మరణించిన సందర్భంలో ఉచిత దహన సంస్కారాలు నిర్వహించడం ఓ కార్యచరణగా కొనసాగిస్తున్నామన్నారు.



# క్రీడా స్పూర్తి నిదర్శనం కొసన సుబ్బారావు



**భట్టిప్రోలు,మే 27, ప్రభాత వార్త :** ఎందరికో విద్యార్థులకు క్రీడా స్పూర్తిని నెలకొల్పిన నేషనల్ డిసిప్లేన్ స్కీమ్ (ఎన్‌డిఎస్)దివంగత ఉపధ్యాయులు కొసన సుబ్బారావు చిరస్మరణీయులని విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి కరీంశెట్టి సుబ్బారావు కొనియాడారు. ఎస్‌ఎన్‌డిఎస్ ప్రదమ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఆయన గృహం వద్ద జరిగిన కార్యక్రమంలో కోసనా చిత్రపటానికి పలువురు పలూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫాస్ట్‌బాల్, కబడి, తదితర ఆటలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా మారిన ఆయనను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.రమేష్, రఘు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, బాక్సింగ్ వేణు, వంగర శేషగిరిరావు, రాగ్యాల వెంకటేశ్వరరావు, అల్లాభక్షు, బోడపాటి సత్యనారాయణ, యర్రంశెట్టి మస్తాన్‌రావు, కంకాల రాజేంద్రప్రసాద్, కోసన కృష్ణారావు, సంకటి ఉదయభాస్కరరావు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, నాగయ్య, బట్టు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు గ్రంధాలయాలు ఉపయోగం



**కొల్లిపర,మే 27 ప్రభాతవార్త:** విద్యార్థుల పోటీ పరీక్షలకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సి అన్నారు.శనివారం మండల పరిధిలోని వల్లభాపురం,మున్నంగి, కొల్లిపర, తూములూరు శాఖా గ్రంధాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిభిరాలను ఆమె తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సి మాట్లాడుతూ మహానుభావుల కృషి ఫలితమే గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలుగా వెలుగొందుతున్నాయన్నారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఆయా కార్యక్రమాల్లో గ్రంధాలయాల అధికారులు బి.సుబ్బారావు,నాగసాంబశివనాయక్,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి



**కొల్లివర,మే 27 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ఉపాద్యక్షుడు బొల్లిముంత పోతురాజు అన్నారు.శనివారం మండల పరిధిలోని అత్తోటలో అంగన్‌వాడీ కార్యకర్తలు రెడ్‌నెస్ కార్యక్రమంలో బాగంగా ర్యాలీ నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కేంద్రాల గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జి.శకుంతల,సుజాత,కార్యకర్తలు లక్ష్మీకుమారి,లక్ష్మీశ్రీ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఘనత సిఎం జగన్‌దే

**కారంపూడి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఒప్పిచర్లలో గల చింతలపాలెం, యర్రపాలెంలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి కూడా ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫి, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ సెక్రటరీ కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్లను రక్షిందాం...పర్యావరణాన్ని కాపాడుద్దాం

**దుర్గి, మే 27, ప్రభాతవార్త :** చెట్లను రక్షించి పర్యావరణాన్ని కాపాడుదామని అటవీశాఖా దుర్గి సెక్షన్ కాకిరాల బీట్‌ఆఫీసర్ వెంకయ్య అన్నారు. లైఫ్‌స్టైల్‌లో భాగంగా శనివారం కాకిరాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అడవుల ను పరిరక్షించి పర్యావరణ రహిత జీవనశైలిని కొనసాగించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. అడవులను సంరక్షించుకుంటే వాతావరణంలో మార్పులు అనుకూలంగా ఉండి సకాలంలో వర్షాలు కురుస్తాయనా న్నరు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు వెంకయ్య, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రహదారి నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

**నకరికల్లు, మే 27 ప్రభాతవార్త :** నకరికల్లు గ్రామం నుండి శివాపురం గ్రామం వరకు వెళ్ళే రహదారి నిర్మాణాన్ని అధికారులు శనివారం పరిశీలించారు. రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయితీరాజ్ అధికారులు సంయుక్త ఇన్‌స్పెక్షన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 560 మీటర్ల నిడివి గల రహదారికి సంబంధించిన భూమి ఫారెస్ట్ వారిదా, రెవిన్యూ వారిదా అని నిర్ధారించుకునేందుకు ఇన్‌స్పెక్షన్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయశాఖల అధికారులతో పాటు సర్వేయర్లు, గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కారులు అద్దెకు తీసుకొని చోరీకి పాల్పడుతున్న నిందితుని అరెస్ట్

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** కారులు అద్దెకు తీసుకొని చోరీకి పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో శనివారం సి.ఐ.లు అశోక్‌కుమార్, పి.వీరేంద్రబాబులతో కలిసి తెలియజేశారు. షేక్.మస్తాన్‌వలి ట్రావెల్స్ లో డ్రైవర్‌గా పని చేశాడని తెలిపారు. ఇన్నోవా క్రిస్టా కారును చోరీ చేసి పారిపోవడం జరిగిందన్నారు. ఈ నెల 20వతేదీన బాడుగ కారును మాట్లాడుకొని డ్రైవర్‌తో గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి బయల్దేరారని తెలిపారు. నరసరావుపేట రైల్వేస్టేషన్ రోడ్డులోని గాంధీపార్కు వద్ద కారుతో వచ్చిన నిందితుడు డ్రైవర్‌ను రెస్టారెంట్‌లో బిర్యాని తీసుకురమ్మని చెప్పి కారుతో సహా మాయమయ్యాడు. కారు నెంబర్ మార్చి తిరుగుతున్నాడు. ఈ కేసులో 27వతేదీ శనివారం ఉదయం 10 గంటలకు వినుకొండరోడ్డులోని 60 అడుగుల రోడ్డు వద్ద కారుతో సహా నిందితుడు మస్తాన్‌వలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఐదు రోజుల్లో కారుతో సహా నిందితుడిని అరెస్ట్ చేసిన సి.ఐ. అశోక్‌కుమార్, పి.వీరేంద్రబాబు, ఎస్.ఐ.లు నిమ్మకూరి వెంకటేశ్వరరావు, వారి సిబ్బంది శంకరయ్య, వీరాంజనేయులు, తిరుమలరావు, సైదా తదితరులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు.



# కోర్సు పూర్తి చేసుకున్న చిన్నారులకు ఎమ్మెల్యే బహుమతులు

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** ఇస్లామిక్ బేసిక్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన వస్త్రాలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోర్సు పూర్తి చేసుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం మతంలో ఉన్న గొప్పతనం, మంచి విషయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాలన్నారు. చిన్న వయస్సులోనే మంచి విషయాలను, క్రమశిక్షణను చిన్నారులకు అలవాటు చేయాలన్నారు. పెద్ద అయిన తర్వాత చిన్నారుల్లో మార్పు తీసుకురావడం కష్టమవుతుందన్నారు. ఏ మతమైనా, ఏ కులమైనా ఇచ్చే సందేశం ఎదుటివారిని ప్రేమగా చూడాలని, సోదరభావంతో మెలగాలని చెప్తుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశ అభివృద్ధిలోనూ మైనార్టీల పాత్ర మరువలేనిదని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో కోర్సు పూర్తి చేసుకున్న 60 మంది చిన్నారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్.ఖాజావలి, న్యాయవాది చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ కౌన్సిల్ మెంబర్‌గా నబి బాజీ

**నరసరావుపేట టౌన్, మే 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన ఎల్ఐసి ఏజెంట్ షేక్.నబిబాజీ ఎల్ఐసి ఏజెంట్స్ ఏఐవో యూనియన్ సెంట్రల్ కమిటీ కౌన్సిల్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 23న విశాఖపట్నంలో జరిగిన యూనియన్ అఖిలభారత మహాసభలో ఆంధ్రప్రదేశ్ తరపున మచిలీపట్నం డివిజన్ నుండి నబిబాజీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఏపి స్టేట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవికిషోర్ తెలియజేశారు. ఏఐవో యూనియన్ అధ్యక్షులుగా పని చేస్తున్న నబిబాజీ యూనియన్ అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. వీరితో పాటు మచిలీపట్నం డివిజన్ తరపున ఏఐవో యూనియన్ కౌన్సిల్ మెంబర్‌గా మచిలీపట్నం ప్రాంతానికి చెందిన రామకృష్ణ కూడా కౌన్సిలర్ మెంబర్‌గా ఎన్నికయ్యారన్నారు. కౌన్సిల్ మెంబర్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూనియన్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నబిబాజీ తెలిపారు.

# సాతులూరులో రీ సర్వేపై రైతులకు అవగాహన

**నాదెండ్ల, మే27, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో శనివారం తహసిల్దార్ ఎవి రమణ ఆధ్వర్యంలో గ్రామసభను సచివాలయంలో ఏర్పాటు చేశారు. గ్రామసభలో రీ సర్వే పనులపై తహసిల్దార్ సమీక్ష నిర్వహించారు. సభలో పాల్గొన్న రైతులకు రీ సర్వే గురించి అవగాహన కల్పించారు, అనంతరం సాతులూరు మండలం రీ సర్వే పనుల గురించి సంబందిత సిబ్బందిత తగు సూచనలు,సలహాలు అందచేసి రీసర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# విప్పర్ల రెడ్డిపాలెంలో రూ.17 కోట్ల సంక్షేమం... రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు

: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**రొంపిచర్ల, మే 27 ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో రూ.17 కోట్లతో సంక్షేమ పథకాలు గ్రామస్తులకు అందించామన్నారు. అదే విధంగా రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. శనివారం మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో పర్యటించి గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ప్రధానంగా అవసరమైన మంచినీటిని గుంటూరు బ్రాంచ్ కెనాల్ నుండి నేరుగా గ్రామానికి తీసుకువచ్చేందుకు రూ.19 లక్షల వ్యయంతో టెండర్లు పిలిచామన్నారు. గ్రామంలో ఎం.పి.అయోధ్యరామిరెడ్డి రూ.50 లక్షలు, విర్కో ల్యాబోరేటరీ సంస్థ ఛైర్మన్ వెంకటరెడ్డి రూ.50 లక్షలు సహకారంతో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.కోటి 47 లక్షలతో గ్రామంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో నాడు -నేడు కార్యక్రమం ద్వారా పూర్తిగా అభివృద్ధి చేశామన్నారు. ఏ గ్రామంలో లేని విధంగా డిజిటల్ లైబ్రరీని, ఆర్‌బికేని, పాల సేకరణ కేంద్రాన్ని గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పసుపు పండుగ మహానాడు విజయవంతం

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** పసుపు పండుగ మహానాడు తొలిరోజు పూర్తిస్థాయిలో విజయవంతమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం తెలిపారు. మహానాడులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడుకు పల్నాడు జిల్లా నుండి భారీగా జిల్లా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా ఆదివారం జరిగే బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు పల్నాడు జిల్లా నుండి తరలివస్తున్నారని ఆయన తెలియజేశారు. ఎటువంటి ఏర్పాట్లకు సంబంధం లేకుండానే స్వచ్ఛందంగా ఎవరికి వారు వాహనాలు ఏర్పాటు చేసుకొని మహానాడుకు తరలి వస్తున్నట్లు తెలిపారు. మహానాడు ప్రాంగణం అంతా వేల సంఖ్యలో వచ్చిన పార్టీ శ్రేణులతో నిండిపోయిందని తెలిపారు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు మహానాడుకు ట్రావెల్స్ వాహనాలు వెళ్లకుండా అడ్డుకోవడం శోచనీయమన్నారు. ఎన్ని రకాలుగా అడ్డంకులు పెట్టినా ఖచ్చితంగా మహానాడును విజయవంతం చేసుకుంటామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. ఆంజనేయులు, ఇన్‌చార్జిలు జూలకంటి బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు తదితరులు తనతో పాటు ఉన్నట్లు డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.



# డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌లో రికార్డుస్థాయిలో గుండె శస్త్ర చికిత్సలు

**నరసరావుపేట టౌన్, మే 27 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ నందు వెయ్యి మందికి రికార్డు స్థాయిలో గుండెకు స్టంట్ వేసినట్లు ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోనే మొదట సారిగా చిన్నారుల గుండె వైద్య విభాగాన్ని హాస్పటల్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. వెయ్యి మందికి స్టంట్‌లు అమర్చగా వారిలో 25 మందికి 3 నుండి 5 స్టంట్‌లు వేసిన సందర్భాలు ఉన్నట్లు తెలిపారు. చిన్న పిల్లలకు సంబంధించిన గుండె వ్యాధులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోవాలని కోరారు. ఉచిత గుండె వైద్య శిబిరం ప్రతి రెండవ సోమవారం, నాల్గవ శనివారం ఉంటుందని వినియోగించుకోవాలని ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



# ముగిసిన 170వ ఉచిత యోగా శిక్షణా తరగతులు

**నకరికల్లు, మే 27 ప్రభాతవార్త :** పట్టణంలోని పట్టాభిరామస్వామి దేవస్థానంలో శనివారం 170 వ ఉచిత యోగా ముగింపు శిక్షణా తరగతులు శనివారం జరిగాయి. యోగా గురువు చిత్రపటాన్ని జనార్ధన్‌గురూజీ బహుమతిగా శిక్షణకు హాజరైన వారికి అందజేశారు. యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకులు వెంకటేశ్వర యోగి గురూజీ మాట్లాడుతూ మానవ జన్మ ప్రత్యేక లక్షణం కలిగి ఉందని తెలిపారు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే ఏవైనా మంచి పనులు చేసే అవకాశం లభిస్తుందన్నారు. శరీరాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. యోగా అభ్యాసం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో కూనిశెట్టి వెంకట జనార్ధన్, అనురాధ, గెల్లి శ్రీనివాసరావు, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా హై స్కూల్‌లో సిబిఎస్‌ఇ సిలబస్‌కు అనుమతి

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న ఆంధ్రా హై స్కూల్‌కు ఈ విద్యా సంవత్సరం నుండి సిబిఎస్‌ఇ సిలబస్‌కు అనుమతి లభించిందని హెచ్‌ఎం ఎ.ఇందిరాదేవి శనివారం తెలిపారు. తమ పాఠశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణం, తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, ఎటువంటి ఒత్తిడి లేని, రాజీ లేని విద్యను బోధిస్తున్నట్లు తెలియజేశారు. పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి తమ పాఠశాలలో మానసిక, శారీరక వికాసానికి ఉపాధ్యాయుల బోధన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అకడమిక్ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత వికాసానికి పాఠశాల విద్య ఎంతో ముఖ్యమైందన్నారు. ఆంధ్రా హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు డైరెక్టర్ కంచర్ల నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయాణికులకు ఆర్వో వాటర్ ప్లాంట్

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కొరకు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం తెలియజేశారు. మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఆర్వో వాటర్ ప్లాంట్‌కు, వాటర్ కూలర్‌కు సహకారం అందించిన ఆఫీస్ అటెండర్ పి.వి.రమణమ్మను డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి

**రొంపిచర్ల, మే 27 ప్రభాతవార్త :** ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేళం మధుబాబు అన్నారు. శనివారం మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి మండల అధ్యక్షులు కె.అంజనారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాయకులు మధుబాబు మాట్లాడుతూ అన్ని వర్గాలలో బిజెపిపై ఆదరణ పెరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం తన పథకాలుగా ప్రచారం చేస్తూ లబ్ది పొందుతుందన్నారు. మండలంలో బిజెపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని మధుబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శామ్యూల్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ గ్రామంలో ఆయుష్ వైద్య శిబిరం

**నూజెండ్ల, మే27, ప్రభాతవార్త:** మండలంలోని పువ్వాడ గ్రామ పంచాయితీ పరిధిలో గల పువ్వాడ ఎస్సీ కాలనీ నందు ఉపాధి కూలీలకు వేసవి జాగ్రత్తలపై ఆయుస్ వైద్యాధికారి ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. వేసవి దృష్ట్యా మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీరు అధికంగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆయుష్ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**వినుకొండ, మే27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఉద్యోగ సంఘం రాష్ట్ర సంఘం నాయకత్వం పిలుపు మేరకు వినుకొండ తాలుకా యూనిట్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శనివారం చేపట్టారు. ఏపీజీసీఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణచిన్నరామిరెడ్డి, కార్యదర్శి ఎన్. రవి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, జిల్లా యూనిట్ నుంచి జోజయ్య, వినుకొండ తాలుకా యూనిట్ కార్యవర్గం తదితరులు హాజరయ్యారు. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 9 డిమాండ్లను ప్రస్థావించారు.



# బాల్య వివాహాలు అరికట్టడంపై అవగాహన సదస్సు

**వినుకొండ, మే27, ప్రభాతవార్త:** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐసీఇఎస్ ప్రాజెక్టు వినుకొండ ఆధ్వర్యంలో స్థానిక జాషువా కళా ప్రాంగణం నందు బాల్య వివాహాల నిషేధన చట్టంపై నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ బత్తుల పద్మావతి, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమీషనర్ పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 ఏళ్ళు నిండకుండా వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని చెప్పారు. బాల్య వివాహాల వల్ల అనేక దుష్ప్రభావాలు ఉత్పన్నమవుతాయని వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో అందరు భాగస్తులు కావాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి, ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, ఎంపిపిలు, జెడ్పి సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీలో చేరికలు

**వినుకొండ, మే27, ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలం పలుకూరు తండా గ్రామంలోని 15 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీను రాయల్ పార్టీలో చేరిన వారికి జనసేన కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కష్టపడి పని చేసి జనసేన పార్టీ బలోపేతానికి, విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు యాదాల వెంకటేష్, శావల్యాపురం అధ్యక్షులు అడపాల అనిల్, వినుకొండ మండల అధ్యక్షులు సాల్మన్‌రాజు, పార్టీ సీనియర్ నాయకులు గండికోట మణికంఠ, తెల్లమేకల రమేష్‌యాదవ్, తుమ్మా అనిల్, పారెళ్ళ అభిమన్యు పాల్గొన్నారు.



# రోడ్డు దాటుతున్న యువకుడిని ఢీకొన్న బస్సు

**మాచర్ల క్రైం, మే 27 ప్రభాతవార్త:** రోడ్డు దాటుతున్న యువకుడిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన మాచర్ల పట్టణ శివారులో శివారం జరిగింది. మాచర్ల మండలం హస్నాబాద్‌తండాకు చెందిన సిద్ధునాయక్ మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. మాచర్ల పట్టణ శివారుకు రాగానే మంచినీరు తాగేందుకని కిందకు దిగి రోడ్డు దాటుతుండగా మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సు వెనుకగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయాలపాలైన సిద్ధునాయక్‌ను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు రిఫర్ చేశారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ దుర్మరణం

**మాచర్ల క్రైం, మే 27 ప్రభాతవార్త:** బైకు అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ దుర్మరణం చెందిన సంఘటన శనివారం మాచర్ల పట్టణంలో జరిగింది. వెల్దుర్తి మండలం శ్రీరాంపురంతండాకు చెందిన సుమారు 30 మంది కూలీ సాయంత్రం సమయంలో మిర్చి కోతలకు వెళ్లారు. కోతలు ముగించుకొని ట్రాక్టర్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. కాగా ఆంజనేయులు నాయక్, కాండ్లావత్ పూనీబాయి (50), లక్ష్మీబాయిలు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. కాగా డొంకరోడ్డులో ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేయబోయి బైకు అదుపుతప్పి ట్రాక్టర్ ట్రక్కు కింద పడ్డారు. ఈ సంఘటనలో లక్ష్మీబాయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. గాయాలపాలైన ఆంజనేయులు నాయక్, లక్ష్మీబాయిలను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# హెచ్‌ఆర్‌పీవీఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయలక్ష్మి

**మాచర్ల, మే 27 ప్రభాతవార్త:** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవైర్‌నెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాచర్ల పట్టణానికి చెందిన చెన్నుపాటి విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షుడు గురజాల అప్పారావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజ్యాంగం ప్రకారం హక్కులు సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. హక్కుల విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగితే తమను సంప్రదించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.



# అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం

**మాచవరం, మే 27 ప్రభాతవార్త:** ప్రజలు ఏవైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొస్తే న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. మండలంలోని చెన్నాయపాలెంలో సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శనివారం ప్రజావేదిక నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి హాజరైన జేసీ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణానికి యాజమాన్యం అంగీకరించిందని, ఏవైనా సమస్యలుంటే తమకు తెలియజేస్తే ఫ్యాక్టరీ, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. ఫ్యాక్టరీ డైరెక్టర్ సీఆర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. జడ్పీటీసీ శివ యాదవ్ మాట్లాడుతూ వేమవరం, చెన్నాయపాలెంలో జూనియర్ కళాశాల నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు రామిరెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం హర్షణీయమన్నారు.

## గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, మే 27 ప్రభాతవార్త :** సత్తెనపల్లి వైకాపా నాయకులు, ప్రముఖ న్యాయవాది, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిట్టా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిదన్నారు. వారికి రుణపడి ఉంటానన్నారు. పుట్టినరోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



## బాటసారులకు మజ్జిగ పంపిణీ

**సత్తెనపల్లి, మే 27 ప్రభాతవార్త :** వేసవి తాపం తీవ్రంగా ఉండటంతో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్డీవో రాజకుమారి శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త లక్ష్మయ్య, కొల్లిపర కుమార్, కాశీవిశ్వనాథం, రాఘవ, హరి, మాచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటసుబ్బమ్మకు టిడిపి నాయకులు నివాళి

**సత్తెనపల్లి, మే 27 ప్రభాతవార్త :** పాకాలపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు తోరటి వెంకట్రావు సతీమణి వెంకటసుబ్బమ్మ శనివారం ఆకస్మికంగా మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు భీమవరం గ్రామంలో ఉన్న వెంకట్రావు స్వగృహానికి వెళ్లి సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామమల్లేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ సయ్యద్ రాంబో బుడే, పలువురు ఉన్నారు.

## ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, మే 27 ప్రభాతవార్త :** పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదివారం బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద సాయంత్రం 4 గంటలకు వాలంటీర్లకు జరిగే సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే రాత్రి 7 గంటలకు హసానాబాద్‌లో వివాహ వేడుకకు హాజరౌతారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## బుర్రి బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అంబటి

**సత్తెనపల్లి, మే 27 ప్రభాతవార్త :** ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతిచెందిన యువ న్యాయవాది బుర్రి బాలయ్య కుటుంబాన్ని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. కుటుంబసభ్యులతో మాట్లాడారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ నాయకులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## ప్రధాని మోడీ పదవీకాలం పూర్తైన సందర్భంగా అభివృద్ధిపై చర్చ

**పెదకూరపాడు, మే 27 ప్రభాతవార్త :** అమరావతి మండలంలో శనివారం సాయంత్రం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు ఆదేశాల మేరకు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిది సంవత్స రాల పదవీకాలం పూర్తైన సందర్భంగా అభివృద్ధి విషయాలపై గ్రామ గ్రామంలో చర్చించడం జరిగింది. అలాగే ప్రతి గ్రామంలో బూత్ కమిటీల విషయంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోలా వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గోగినేని వెంకటరమణ, కార్యవర్గ సభ్యుడు, స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ మద్ది ధాత్రి నారాయణ, నేరెళ్ళ హనుమంతరావు, అమరావతి మండల యువమోర్చా అధ్యక్షుడు నరసింహారావు, అమరావతి మహిళా మండల అధ్యక్షురాలు బంక స్వాతి, నేలపాటి జైకుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు హనుమంతరావు, జిల్లా నాయకులు మేకల రామారావు, బంక సువార్త పాల్గొన్నారు.



## రైతులకు ఉపయోగపడేలా యార్డు అభివృద్ధి జరగాలి

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, మే 27 ప్రభాతవార్త :** అన్నదాతలకు అన్ని రకాలుగా ఉపయోగపడేలా క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని వ్యవసాయ మార్కెట యార్డు పాలకవర్గ సమావేశంలో శనివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు పరిధిలో రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్‌ను నిర్మించాలని సూచించారు. అక్కడి నుంచి పంట కొనుగోలు, అమ్మకాలు జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సంతలు, ఇతర మార్గాల ద్వారా మార్కెట్‌యార్డు ఆదాయం పెరిగే మార్గాలను చూడాలన్నారు. నియోజకవర్గంలోని రైతులకు మరింత ఉపయోగపడేలా యార్డును అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## కారుమూరు వెంకటరెడ్డి నోటిని అదుపులో పెట్టుకోవాలి

**సత్తెనపల్లి, మే 27 ప్రభాతవార్త :** జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్‌కుమార్‌పై వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్ హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో శనివారం విజయ్‌కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ న్యాయమూర్తి ఉద్యోగాన్ని విడిచిపెట్టి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో శ్రావణ్‌కుమార్ ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టారన్నారు. నేటికి బహుజనులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా పురోగతి లేకపోవడంతో వారి తరపున పోరాటాలు చేస్తూ అండగా ఉన్న శ్రావణ్‌కుమార్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమన్నారు. విమర్శలు మానుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు మాతంగి సుధాకరరావు, జడా కమల్‌కుమార్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో హనుమంతరావు మృతి

**పెదకూరపాడు, మే 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బలుసుపాడు గ్రామానికి చెందిన చిన్నం హనుమంతరావు నియోజకవర్గ పరిధిలోని సత్తెమ్మతల్లికి మొక్కు చెల్లించేందుకు వెళ్ళి వస్తుండగా శుక్రవారం టాటా మ్యాజిక్ వాహనం బోల్తా పడింది. ఈ సంఘటనలో హనుమంతరావు గాయపడ్డారు. ఆయనను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య చికిత్స చేస్తుండగా మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా హనుమంతరావు మృతితో బలుసుపాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వాలంటీర్లే సంక్షేమ రథసారధులు

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, మే 27 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నడిపిస్తున్న సంక్షేమ రథాన్ని నాలుగేళ్ళుగా ఎక్కడా ఆగకుండా ప్రతి ఇంటికి చేరవేస్తున్న సైనికులు వాలంటీర్లు అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో పాటు సన్మానించి నగదు పురస్కారాలు అందజేశారు. గాదెవారిపాలెంకు చెందిన గాదె వెంకట్రావు అనే వాలంటీరుకు సేవా వజ్ర అవార్డుతో పాటు రూ.30 వేలు నగదు, ఐదుగురు వాలంటీర్లకు సేవా రత్న అవార్డుతో పాటు రూ.20 వేలు నగదును అందించారు. మరో 269 మంది వాలంటీర్లకు సేవా మిత్ర అవార్డుతో పాటు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది జగనన్న సైనికులు వాలంటీర్ల రూపంలో ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. జగనన్న ఆలోచనను, చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేస్తున్న వాలంటీర్లు జగనన్నకు మద్దతు పెరిగేలా ప్రయత్నించాలని సూచించారు. పేదలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలన్నారు. తద్వారా జగనన్న చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి ప్రచారం చేసి వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపులో కీలకపాత్ర వహించాలన్నారు. అప్పుడే వాలంటీర్ వ్యవస్థ నిలబడుతుందని చెప్పారు. ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని చంద్రబాబు వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తానంటున్నారని అదే జరిగితే పేదల పక్షాన నిలబడే వారుండరన్నారు. గతంలో ఏదైనా పథకం అందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ సిఎం జగన్ అమల్లోకి తెచ్చిన వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధుల కంటే ముఖ్యమంత్రి జగన వాలంటీర్లనే నమ్ముతున్నారన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.



## సమస్యలపై గళమెత్తిన అధికారపార్టీ కౌన్సిలర్లు-

**గెలిచి 2 రెండేళ్లవుతున్నా వార్డుల్లో తీరని సమస్యలు : ఛైర్మన్‌పై ప్రశ్నల దాడి**

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** తాము వార్డులలో అధికారపార్టీ తరుపున కౌన్సిలర్లుగా గెలిచి రెండు సంవత్సరాలవుతున్నా వార్డులలో సమస్యలు పరిష్కారం కావడంలేదని శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారపార్టీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభం కాగానే 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా కుక్కలు, కోతులు సమస్య అధికంగా ఉందన్నారు. సమస్యలను అడుగుతుంటే స్వపక్ష కౌన్సిలర్‌వై ఉండి సమస్యలను అడగటం ఏమిటని అంటున్నారని, ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో మాత్రమేనని తెలిపారు. కుక్కలను పట్టుకోమంటే మాకు సంభందం లేదని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపికి చెందిన మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డు పరిధులలో కూడా కోతులు నిత్యం ప్రజలపై దాడులు చేస్తున్నాయని, పనికి వెళుతున్న మహిళల చేతులలోనుంచి క్యారేజిలు కూడా లాక్కు వెళ్లిన సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. వీటికి శాశ్వత పరిష్కారం చేయమని ఛైర్మన్‌ను కోరారు. పసుమర్రుకు చెందిన కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మాట్లాడుతూ తమ గ్రామం కూడా ఇప్పటివరకు మున్సిపాలిటీలో అధికారికంగా చేరినప్పటికి అది కోర్టులో ఇంకా తేలవలసిఉంది. గ్రామంలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించమని ఎప్పటికప్పుడు సమావేశాలలో అడుగుతూనే ఉన్నా, ఇంతవరకు అవి పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గణపవరంకు చెందిన 1వ వార్డు కౌన్సిలర్ సాగర్‌బాబు మాట్లాడుతూ తమ గ్రామం కూడా మున్సిపాలిటీలో ఉందా, పంచాయితీలో ఉందా అనేది నాకే అర్థం కావటంలేదన్నారు. పంచాయితిని అడిగితే ఇది మున్సిపాలిటీలో చేరింది సమస్యలన్ని మున్సిపాలిటీనే పరిష్కరించాలని అక్కడి అధికారులు చెపుతున్నారు. ప్రధానంగా గణపవరంలో మంచినీటి సమస్య ఉన్నదని, ఈ సమస్యను కౌన్సిల్ సమావేశంలో గతంలో తెలియచేశానని, కానీ మున్సిపాలిటీనుంచి వచ్చే మంచినీటి ట్యాంకర్లు ప్రజలకు సరిపోవడంలేదని, ఇంకా మరికొన్నింటిని తప్పనిసరిగా పంపిస్తేకానీ సమస్యలు తీరవని తెలిపారు. అదేవిధంగా స్మశాన నిర్మాణం కూడా తన వార్డు పరిధిలో చేయవలసి ఉందని కౌన్సిలర్ సాగర్‌బాబు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నింటిని విన్న మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ తప్పనిసరిగా అన్ని వార్డులలో సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కాగా కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు ఎవరూ పాల్గొనలేదు. వారందరూ రాజమండ్రిలో జరుగుతున్న మహనాడు కార్యక్రమానికి వెళ్లారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు కూడా శనివారం జరిగిన సమావేశానికి వ్యక్తిగత కారణాలవల్ల హాజరు కాలేదు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛసర్వేక్షణ' పురస్కారాలు

చిలకలూరిపేట,మే27, ప్రభాతవార్త: పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పలు రంగాలలో సేవలు అందించిన వారికి పురపాలక సంఘం తరుపున అవార్డులను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావులు అందచేశారు. శనివారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రగతి నర్సింగ్ హోం అధినేత డాక్టర్ కొల్లా అమర్‌కు, పద్మనాభ హోటల్ యజమానికి, ఎయంజితో పాటు సేవా రంగంలో దత్తసాయి పీఠం పూసపాటి బాలాజీ, చుక్కా విన్సెంట్‌పాల్, తన్నీరు శ్రీనివాసరావులను సత్కరించి అవార్డులను అందచేశారు.

## ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలి

**గుంటూరు కల్చరల్, మే 27, ప్రభాతవార్త :** సినీ,రాజకీయ రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయిన స్వర్గీయ ఎన్టీ రామారావుకి వేంటనే భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు డిమాండ్ చేశారు.సంస్థ కార్యాలయంలో పలువురు గాయకులు,కళాకారులు పాల్గొని నివాళులర్పించారు.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పిఎస్‌మూర్తి మాట్లాడుతూ కళారంగం రాజకీయ రంగం రెండింట్లో విశిష్ట సేవలించి ఎంతగానో ప్రజాభిమానం చూరగొన్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా 100ప్రదేశాల్లో ఘనంగా జరుగుతున్నాయంటే ఆయన్ను ప్రజలు ఎంతగా ఆరాధిస్తున్నారో అందరికీ అర్థమవుతుందన్నారు.33ఏళ్ళ వెండితెర జీవితంలో ఆంధ్రుల అభిమాన నటుడిగా,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా,19ఏళ్ళ రాజకీయ జీవితంలో నిస్వార్థ ప్రజాసేవకుడిగా రాజకీయ దురంధరుడి కీర్తి ప్రతిష్టలు అందుకున్న వ్యక్తి ఎన్టీఆర్ కి భారత రత్న ఇవ్వాలన్నారు.పలువురు గాయనీ గాయకులు ఎన్టీఆర్ సినిమాల్లో పాటలతో ఆయనకు స్వరనీరాజనం అర్పించారు.గాయనీ గాయకులు మల్లేశ్వరరావు,రాజ్యలక్ష్మి,మొగిలి,సీతారామ్,గోవిందమ్మ, తదితరులు గీతాలాలపించారు.

## ఆధునిక భారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ

**గుంటూరు కల్చరల్, మే 27, ప్రభాతవార్త :** ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన నెహ్రూ లౌకికవాదిగా,మానవతా వాదిగా ,ప్రజాస్వామ్య వాదిగా దేశప్రజలందరి మనస్సుల్లో నిలిచిపోయారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో మాజీప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్థంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ అర్థశాస్త్ర అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమనేతగా ప్రసిద్ధి గాంచిన నెహ్రూ భారతదేశ సమగ్రాభివృద్ధికి దాదాపు 17ఏళ్ళు ప్రధానమంత్రిగా కృషిచేశారన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో 9సంవత్సరాలు జైలు జీవితం గడిపారన్నారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ నెహ్రూ భారత దేశం లౌకికతత్వంతో సోషలిస్టు భావజాలంతో ముందుకు వెళ్ళడానికి తోడ్పడ్డారన్నారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,రవికుమార్ ప్రసంగించి నివాళులర్పించారు.



## ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు లేనిరోజున కౌన్సిల్ సమావేశం ఏర్పాటు అన్యాయం

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు లేకుండా కౌన్సిల్ సమావేశం ఎర్పాటు చేయడం ఏమిటని మహనాడులో పాల్గొన్న టిడిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మహనాడుకు తరలివెళ్లిన టిడిపి కౌన్సిల్ సభ్యులు శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహనాడు కార్యక్రమం జరుగుతుందని అందరికి తెలిసిన విషయమేనని అన్నారు. కాగా 26వతేది సాయంత్రం 27వ తేదీ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ఎజెండాను మా ఇళ్లకు మున్సిపల్ అధికారులు పంపించారని, అయితే మహనాడుకు హాజరుకావలసి ఉన్నందున కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయమని అధికారులకు, ఛైర్మన్‌కు తెలియచేసే ప్రయత్నం చేసినా ఎవరూ స్పందించలేదని అన్నారు. తాము లేని సమయంలో కౌన్సిల్ సమావేశాన్ని ఎర్పాటుచేసి అధికార పక్షానికి కావలసిన అంశాలను ఆమోదింపచేసుకునే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశాన్ని ఎర్పాటు చేశారని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు విమర్శించారు. ప్రతినెల 30లేదా,31 వతేదీలలో నిర్వహించే సమావేశాన్ని ఈనెలలో ముందుగా ఎర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించుకుంటే ప్రజల పక్షాన మిమ్మల్ని ప్రశ్నించే వారే ఉండరని, మీ ఇష్టం వచ్చినట్లు పురపాలక సంఘాన్ని దోచుకునే ఉద్దేశ్యంతో సమావేశాన్ని ఎర్పాటు చేశారని గంగా శ్రీనివాసరావు దయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కొత్తకుమారి, కనమర్లపూడి లక్ష్మి తిరుమల, కూనల ప్రమీల, కంచర్ల కరుణ కుమారి, రాయని హరిత, పాములపాటి శివకుమారి, జంగా సుజాత తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా 'మహానాడు'లో నియోజకవర్గ తెలుగు మహిళా నేతలు

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** రాజమండ్రిలో జరుగుచున్న మహనాడు ప్రతినిధుల సమావేశానికి నియోజకవర్గం నుండి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ టిడిపి అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి తదితరులు శనివారం మహనాడు టిడిపిప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

## మహిళకు ఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆర్థికసాయం

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన ఎడ్లూరి రూతు భార్య మరియమ్మ ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంఆర్ ఫౌండేషన్ అధినేత మల్లెల రాజేష్ నాయుడు మరియమ్మకు రూ10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొంతా రమణయ్య, గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, సంఘ పెద్దలు బొంతా అబ్రహం, బొంతా రవి, జీవరత్నం, స్టీరింగ్ కమిటి సభ్యులు అంకయ్య, యోహను, వినయ్‌కుమార్, నతానియేలు, లక్ష్మయ్య, ధనరాజ్, సుబ్బారావు, సురభిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్ భాషా వైద్యసేవలకు భూషణ్ పురస్కార్ అవార్డు

**గుంటూరు విద్య, మే 27, ప్రభాతవార్త :** ఏపి నుంచి తొలిసారిగా భూషణ్ పురస్కార్ అవార్డును అందుకున్న జిజిహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగూర్‌భాషాను సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి దుశ్శాలువా కప్పి అభినందించారు.ఈనెల 21న హైదరాబాద్‌లోని గ్లోబల్ స్కాలర్స్ ఫౌండేషన్ నిర్వహించిన సమావేశంలో పద్మశ్రీ డాక్టర్ సాయిబాబా గౌడ్ చేతుల మీదుగా డాక్టర్ నాగూర్ భాషా ఈ అవార్డును అందుకున్నారు.ప్రజాసేవే ధ్యేయంగా ప్రభుత్వ ఆస్పత్రిలో అనేకమంది పేద ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందిస్తూ అనక సందర్భాల్లో తన సొంతి నిధుల ద్వారా కూడా వైద్య సేవలు అందించినందుకు ఆయన సేవలను గుర్తించి రోగులకు ఉత్తమ సేవలు అందించినందుకు ఫౌండేషన్ ఈ అవార్డును ప్రకటించింది.రాబోయే రోజుల్లో అవార్డు గ్రహీత రోగులకు మరింతగా సేవలు అందించాలని డాక్టర్ ప్రభావతి ఆకాంక్షించారు.

## రైతుల అభివృద్ధికోసం ప్రత్తిలో సమగ్ర యాజమాన్య రైతు ప్రదర్శన క్షేత్రాలు

**గుంటూరు విద్య, మే 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ గుంటూరు ఆధ్వర్యంలో 2023సీజన్‌లో ప్రత్తిలో వచ్చే గులాబి రంగు పురుగును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఉత్పాదకాలను ఉచితంగా అందిస్తూ అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో వ్యవసాయ శాఖ సలహాలు సూచనలతో ప్రతి మోడల్ ప్లాట్ 25 నుంచి 29ఎకరాల విస్తీర్ణంలోని గుంటూరు,కృష్ణ,పల్నాడు జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను ఎంపికచేసి వారికి సూచనలు సలహాలు అందిస్తూ ప్రత్తి సాగులో రైతుల అభివృద్ధి చెందే విధంగా గుంటూరు జిల్లా కాటన్ అసోసియేషన్ సహకరిస్తుందని అన్నారు.శనివారం గుంటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దీనిలో భాగంగా సోమవారం ప్రత్తిలో సమగ్ర యాజమాన్య రైతు ప్రదర్శన క్షేత్రాలు కార్యక్రమం నిర్వహిస్తూ గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలు సందర్శించి ప్రత్యక్షంగా అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులతో సూచన సలహాలు అందించడం జరుగుతుందని ఎకరాకు 20క్వింటాళ్ళ దిగుబడి సాధించేందుకు రైతులకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటు అందించడమే కాటన్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు.ఈ సమావేశంలో రాఘవరావు,సామినేని కోటేశ్వరరావు,రఘురామిరెడ్డి,రామారావు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

**గుంటూరు, మే 27, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి చిన్నప్పటినుంచే శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక,చిల్డ్రన్స్ క్లబ్ గుంటూరు నగరాలు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించబడుతున్న వేసవి వినోద శిక్షణ కార్యక్రమానికి నేతాజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది చేసే అద్భుతాలు వెనుక మాయలు,మంత్రాలు ఉన్నాయని చెబుతూ ఉంటారని,కానీ దాని వెనుక ఎటువంటి మాయలు మంత్రాలు లేవని ఉన్నది కేవలం సైన్స్ సూత్రాలేనని ఉద్ఘాటించారు.నమ్మకాలకు,మూఢనమ్మకాలకు మధ్య తేడా తెలుసుకొని ప్రతి విద్యార్థి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు.జన విజ్ఞానవేదిక జిల్లా ప్రతినిధి వల్లభాపురం ప్రసాద్ మాస్టారు పాల్గొని విద్యార్థులకు రంగు పేపర్లతో వివిధ రకాల పువ్వులు,గ్రీటింగ్ కార్డులు,అలాగే దినపత్రిక పేపర్లతో రకరకాల టోపిలు ఏ విధంగా చేయాలో చేసి చూపించారు.వీటితోపాటు విద్యార్థులకు మ్యాజిక్కును కూడా చూపించాడు.నగరాలు చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షురాలు రమణ మాట్లాడుతూ ఈనెల 22వ తేది నుండి విద్యార్థులకు జన విజ్ఞానవేదిక,చిల్డ్రన్స్ క్లబ్ నగరాలు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ,వినోద కార్యక్రమం ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇలాంటి ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్,చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ (ఐద్వా),విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు

**మేడికొండూరు, మే 27, ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీల చెల్లింపులకు ఆదివారం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసినట్లు మండల ఏఈ నాగరాజు కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ చార్జీల చెల్లింపులు సకాలంలో చెల్లించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

## ఆధునిక పోకడలతో నూతన ఉత్తేజం

**గుంటూరు విద్య, మే 27, ప్రభాతవార్త :** నూతన ట్రెండ్స్ నుండి అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందని,అలాగే ఈ స్టోర్ బాపట్ల ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగినవిధంగా,అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రిలయన్స్ ట్రెండ్స్ నుంచి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చని,కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారని వెల్లడించారు.

# బ్రిజ్‌భూషణ్ మాటలు అర్థం లేనివి..

## అతన్ని అరెస్టు చేయాలి:

## రెజ్లర్లకు రామ్‌దేవ్ బాబా సపోర్ట్



**న్యూఢిల్లీ, మే 27:** లైంగిక వేధింపుల ఆరోపణలపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలంటూ గత కొంతకాలంగా స్టార్ రెజ్లర్లు ఢిల్లీలో నిరసన కొనసాగిస్తున్నారు. తాజాగా దీనిపై ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా స్పందించారు. కుస్తీ యోధులకు తన మద్దతు ప్రకటించారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ రెజ్లర్లు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. ఈ పరిస్థితి రావడం సిగ్గుచేటు. వేధింపులకు పాల్పడే వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి, జైల్లో పెట్టాలి. ఆ వ్యక్తి మహిళల గురించి చెత్తగా మాట్లాడుతున్నాడు. అతడి తీరు ఖండించదగినది అని అన్నారు. అలాగే ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, ఇంకా అరెస్టు చేయకపోవడంపై మీడియా ప్రశ్నించగా, తాను కేవలం ప్రకటనలు మాత్రమే చేయగలనని, అతడిని జైల్లో పెట్టే అధికారం లేదని బదులిచ్చారు. నేను అన్ని ప్రశ్నలకు రాజకీయంగా బదులివ్వగలను, నేనేమీ మానసిక వికలాంగుడిని కాదు. దేశం పట్ల నాకో విజన్ ఉంది. నేను రాజకీయంగా ఏదైనా ప్రకటనలు చేస్తే, అవి ఎన్నో మలుపులు తిరుగుతాయి అని బాబా వ్యాఖ్యానించారు.



## అమెరికాలో దీపావళి సెలవు: కాంగ్రెస్‌లో బిల్లు

**వాషింగ్టన్, మే 27:** అగ్రరాజ్యం అమెరికాలో దీపావళి పర్వదినానికి సెలవు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ వెలుగుల పండుగను సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ చట్టసభ్యురాలు గ్రేస్ మెంగ్ యుఎస్ కాంగ్రెస్ దిగువ సభ అయిన ప్రతినిధుల సభలో శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టారు.' దీపావళి డే యాక్ట్' పేరుతో తీసుకొచ్చిన ఈ బిల్లును అమెరికా వ్యాప్తంగా పలు కమ్యూనిటీలు స్వాగతించాయి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి దీపావళి చాలా ముఖ్యమైన రోజు. చీకటిపై వెలుతురు, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను నిర్వహించడం విశేషం. న్యూయార్క్‌లోని క్వీన్స్ ప్రాంతంలో పలు కమ్యూనిటీలు ఈ పండుగను వైభవంగా నిర్వహిస్తాయి. దీపావళిని ఫెడరల్ ప్రభుత్వ సెలవు దినంగా అధికారికంగా ప్రకటిస్తే, కుటుంబాలు కలిసి వేడుకలు చేసుకునేందుకు వీలుంటుంది. అంతేకాకుండా విభిన్న సంస్కృతులకు ప్రభుత్వం ఇచ్చే విలువను చాటుతుంది అని మెంగ్ తన బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొంది, అధ్యక్షుడు సంతకం చేసిన తర్వాత అగ్రరాజ్యంలో దీపావళి సెవలు దినంగా ప్రకటించేందుకు వీలు లభిస్తుంది. అది జరిగితే, అమెరికాలో ఫెడరల్ గుర్తింపు పొందిన 12వ సెలవుగా దీపావళి నిలువనుంది. ఈ బిల్లును భారత సంతతి చట్టసభ్యులు, పలు కమ్యూనిటీల నేతలు స్వాగతిస్తున్నారు. కాగా దీపావళిని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ 2021లోనూ యుఎస్ కాంగ్రెస్‌లో ఓ బిల్లును ప్రవేశపెట్టగా, పలు కారణాలతో అది కార్యరూపం దాల్చలేదు.

### మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో

## ఉగ్ర కుట్రను ఛేదించిన ఎన్ఐఎ

### 13 చోట్ల దాడులు.. ముగ్గురు నిందితులు అరెస్టు

**న్యూఢిల్లీ, మే 27:** మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్‌లోని 13 ప్రాంతాల్లో రాత్రివేళ ఎన్ఐఎ దాడులు నిర్వహించి ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న ఓ ఉగ్రవాద వ్యవస్థను బట్టబయలు చేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ దాడులను ఉగ్రవాద వ్యతిరేక బృందం (ఎటిఎస్) సహకారంతో ఎన్ఐఎ నిర్వహించింది. ఈ దాడులు శుక్రవారం రాత్రి నిర్వహించారని, ఈ సందర్భంగా అరెస్టు చేసిన నిందితులను సయ్యద్ మమూర్‌అలీ, మహమ్మద్ అదిల్‌ఖాన్, మహమ్మద్ షహీద్‌గా గుర్తించారు. నిందితుల నుంచి అనేక ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలను జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఎ) స్వాధీనం చేసుకుంది. ఐఎస్ఐఎస్ అనుకూల కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితుడు అదిల్‌ఖాన్‌పై ఈ నెల 24న ఎన్ఐఎ కేసు నమోదు చేసింది. నిందితుడు అదిల్‌ఖాన్, అతడి అనుచరులు సామాజిక మాధ్యమాల ద్వారా ఐఎస్ఐఎస్ ప్రచారాన్ని వ్యాపింపజేస్తున్నారని ఎన్ఐఎ గుర్తించింది. అలాగే వీరంతా స్థానిక మసీదులు, ఇళ్లల్లో సమావేశాలు నిర్వహించడమే కాకుండా, దేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి ప్రణాళికలు, కుట్రలు చేస్తున్నారని శనివారం ఎన్ఐఎ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఈ ముగ్గురు నిందితులు తీవ్రమైన ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, జిహాద్ పేరిట హింసాత్మక చర్యలను చేపట్టాలని, వాటిని దేశంలో అమలు చేయాలని నిర్ణయించుకున్నారని ఎన్ఐఎ ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా నిందితులు ఉగ్రకార్యకలాపాల కోసం నిధులను సమీకరించడం, ఐఎస్ఐఎస్ ప్రచార సమాగ్రిని సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చేయడం, అందుకు యువతను ఈ ఉచ్చులోకి వారికి దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా ప్రేరేపిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టడమే లక్ష్యంగా నిందితులు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సమకూర్చునేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించిందని ఆ ప్రకటనలో వివరించారు. నిందితుడు మమూర్ అలీ 'ఫిసబిల్లా' పేరుతో తన్‌జీమ్ అనే ఓ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాడు. అదే పేరుతో ఓ వాట్సాప్ గ్రూప్‌ను నిర్వహిస్తూ తన అనుచరులతో కలిసి పిస్టళ్లను సేకరించేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ పేర్కొన్నది. అలాగే జబల్‌పూర్‌లోని అక్రమంగా ఆయుధాలు సరఫరా చేసే వ్యక్తితో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. ఐఎస్ఐఎస్‌కు తీవ్ర మద్దదారుడైన అదిల్ భావసారూప్యం కలిగిన జబల్‌పూర్‌కు చెందిన ఓ క్రియాశీలక గ్రూపు ఏర్పాటు చేసి ఆ గ్రూపు ద్వారా తాము లక్ష్యంగా చేసుకున్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎన్ఐఎ గుర్తించింది. జిహాద్ పేరిట దేశంలో హింసాత్మక చర్యలు చేపట్టడానికి స్థానికంగా ఓ సంస్థను ఏర్పాటు చేయడానికి అతడి అనుయాలు ప్రయత్నిస్తున్నారని ఎన్ఐఎ తెలిపింది. యువతను తన ఉగ్రమార్గంలోకి మళ్లించడానికి నిందితుడు ఖాన్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ చానళ్లను నిర్వహిస్తున్నాడని, అలాగే ఆయుధాలు, పిస్టళ్లు, గ్రెనేడ్లు, ఐఇడిలను సేకరించేందుకు యత్నిస్తూ దేశంలో ఉగ్ర దాడులకు షహీద్ అనే నిందితుడు యత్నిస్తున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

# ఉత్తర కొరియాలో రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు

**ప్యాంగాంగ్, మే 27:** ఉత్తరకొరియా పేరు వింటేనే అందరిలో ఒకింత భయం పుట్టుకొస్తుంది. ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు ఊహించడానికి కూడా అందని విధంగా దారుణంగా ఉంటాయి. ఆయనను వ్యతిరేకించేవారు లేకుండా ప్రశ్నించేవారిని, విమర్శించేవారిని ఎలా శిక్షిస్తారో అందరికీ తెలిసిందే. అయితే కిమ్ జోంగ్ ఉన్ తాజాగా తీసుకున్న నిర్ణయం వింటే ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఉత్తరకొరియాలోని ఓ రెండేళ్ల చిన్నారిని అరెస్టు చేసి జీవితఖైదు విధించారు. ఈ ఘటన ఉత్తరకొరియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంచలనం రేపుతోంది. ఉత్తరకొరియాలో జరుగుతున్న అకృత్యాలపై అమెరికా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బయటపడింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు, విధించే శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. చిన్న చిన్న నేరాలకే అక్కడ ప్రాణాలు తీసే శిక్షలు విధిస్తారనే విషయం ప్రపంచదేశాలకు తెలుసు. తాజాగా కిమ్ సర్కారు తీసుకున్న అరాచక నిర్ణయం ఒకటి బయటికి వచ్చింది. క్రైస్తవులపై ఉత్తరకొరియా ప్రభుత్వం చేస్తున్న ఆగడాల గురించి అమెరికా విదేశాంగ శాఖ తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. క్రైస్తవులు తమ పవిగ్ర గ్రంథంతో కనిపిస్తే అక్కడ కఠిన శిక్షలు విధిస్తున్నారని అందులో తెలిపింది. అందులో భాగంగానే ఓ రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు విధించినట్లు ఆ నివేదిక వెల్లడించింది. అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల అంతర్జాతీయ మత స్వేచ్ఛ 2022 పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. ఉత్తర కొరియా ప్రభుత్వం అక్కడి ప్రజలపై పాల్పడుతున్న దారుణాలను అందులో వెల్లడించింది. ఇతర మతాల వారి పట్ల కిమ్ ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని తెలిపింది. ఇప్పటివరకు అక్కడ దాదాపు 70 వేల మంది క్రైస్తవులను జైలుకు పంపినట్లు నివేదిక పేర్కొంది. ఇందులో ఓ రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నట్లు తెలపడం ఇప్పుడు అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. మత గ్రంథాన్ని కలిగి ఉండటం, మతపరమైన కార్యకలాపాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో 2009లో ఆ చిన్నారి కుటుంబాన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత రెండేళ్ల చిన్నారి సహా కుటుంబ సభ్యులందరికి జీవిత ఖైదు విధించినట్లు అమెరికా విదేశాంగశాఖ నివేదిక వెల్లడించింది. మతపరమైన కార్యకలాపాలకు యత్నించినందుకు గాను అనేక మంది క్రైస్తవులను అరెస్టు చేసి పొలిటికల్ జైలు శిబిరాలకు తరలించారని నివేదిక తెలిపింది. అయితే ఆ శిబిరాల్లో ఖైదీల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వెల్లడించింది. అక్కడ ఉన్న ఖైదీలను శారీరకంగా హింసించడం, జీవించే హక్కును తిరస్కరించడం, పారదర్శక విచారణ జరపకపోవడం, లైంగిక వేధింపులకు పాల్పడటం వంటి అకృత్యాలు ఆ శిబిరాల్లో జరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. 2021 డిసెంబర్‌లో కొరియా ఫ్యూచర్ అనే సంస్థ కూడా కిమ్ ఆగడాలపై ఓ నివేదిక విడుదల చేసింది.



ఉత్తరకొరియాలో మతస్వేచ్ఛను కోరుకునే వారు అత్యంత తీవ్రమైన వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక తెలిపింది.

అత్యాచారం, అవయవాల దోపిడీ, హత్యలు గూఢచర్యానికి పంపించడం వంటి దారుణాలకు ఉత్తరకొరియా అధికారులు పాల్పడుతున్నారని పేర్కొంది.

## సిద్ధరామయ్య కీలక ఉత్తర్వులు వివాదాస్పదం - బిజెపి ఆందోళన

**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద నిర్ణయాని తీసుకున్నారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. ప్రతిపక్ష భారతీయజనతా పార్టీ విమర్శల దాడి మొదలుపెట్టింది. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామంటూ హెచ్చరించింది. గత ఏడాది జులైలో దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలుకా బెళ్లారపేటెలో దారుణ హత్యకు గురైన బిజెపి యువ మోర్చా నాయకుడు ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమారిక బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చిన విషయం తెలిసిందే. బెంగళూరులో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆమెకు గ్రూప్ సి హోదాతో ఉద్యోగాన్ని కల్పించింది. ఇది కాంట్రాక్ట్ ప్రాతిపదికన కల్పించిన ఉద్యోగం. ఈ ఉద్యోగాన్ని రద్దు చేసింది ప్రస్తుత ప్రభుత్వం. బొమ్మై ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న కొన్ని కీలకమైన కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించింది. కర్ణాటకలో ఇకపై కాషాయీకరణ ఉండబోదని, మోరల్ పోలిసింగ్ వ్యవస్థను కూడా రద్దు చేస్తున్నామంటూ ఇదివరకే సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బొమ్మై ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని కీలక శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమార్ కూడా ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. నూతన్‌కుమార్‌ని ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఆమెను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తోంది. పిఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభత్వం అండగా నిలుస్తోందంటూ ధ్వజమెత్తింది. ప్రవీణ్ నెట్టారును హత్య చేసిన పిఎఫ్ఐ కార్యకరతల ఒత్తిడితోనే సిద్ధరామయ్య ఈ నిర్ణయాన్ని తీసుకున్నారంటూ ఆరోపిస్తోంది. దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలూకా బెళ్లారపేటకు చెందిన ప్రవీణ్‌నెట్టార్ గత ఏడాది హత్యకు గురయ్యారు. స్థానికంగా పౌల్ట్రీ షాప్‌ను నిర్వహిస్తోన్న ఆయనను బైక్‌పై వెంటాడి మరీ నరికి చంపారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

# ౯౬ యేళ్ల పాత పార్లమెంట్‌కు వీడ్కోలు

**న్యూఢిల్లీ, మే 27:** దేశ రాజధానిని 1911లో కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించాలని బ్రిటిష్ ప్రభుత్వం కొత్త ఢిల్లీని ప్రత్యేకంగా నిర్మించింది. 1913లోనే కొత్త ఢిల్లీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆ సమయానికి పార్లమెంటులాంటి ఆలోచనే ఆంగ్లేయులకు లేదు. గవర్నర్ జనరల్ నివాసంలోనే లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశమందిరం కూడా ఏర్పాటు చేస్తే సరిపోతుందని అనుకున్నారు. ఎందుకంటే కౌన్సిల్ చాలా చిన్నది. వేసవిలోనైతే సిమ్లాలోని వైస్రాయ్ లాడ్జ్‌లో సమావేశం నిర్వహించేవారు. చలికాలంలో ఢిల్లీలోని ప్రభుత్వ సెక్రటేరియట్ భవంతిలో భేటీ అయ్యేవారు. అందుకే పార్లమెంటుకు ప్రత్యేక భవంతి అనే ప్రస్తావన రాలేదు. కానీ 1918 మాంటెగు చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలతో చట్టసభల ప్రాధాన్యంతో పాటు సంఖ్యా పెరిగింది. ఎగువ, దిగువ సభలు అమల్లోకి వచ్చాయి. వీటి నిర్వహణతో పాటు సభ్యులు, పరిపాలన సిబ్బంది పెరిగారు. దీంతో బ్రిటిస్ ప్రభుత్వం రెండు ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. ఒకటి షామియానాలో సభను నిర్వహించడం. రెండోది భవంతిని నిర్మించడం. షామియానా కింద నిర్వహిస్తే పరువు పోతుందనే ఉద్దేశంతో రెండో ప్రతిపాదనకే మొగ్గు చూపి 1921లో సెక్రటేరియట్ బిల్డింగ్‌లోనే ఓ భారీ ఛాంబర్ కట్టారు. అదే సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి భవంతి. ఇంతలో కొత్త ఢిల్లీ రూపశిల్పులైన బ్రిటిష్ ఆర్కిటెక్టులు ఎడ్విన్ ల్యూటెన్, హెర్బర్ట్ బేకర్‌లు ఎగువ, దిగువ చట్టసభలకు శాశ్వత భవన నిర్మాణాలను ప్రతిపాదించారు. ల్యూటన్ వృత్తాకారంలో, బేకర్ త్రికోణాకారంలో ప్రణాళికలు తయారుచేశారు. చివరకు ల్యూటన్ దానికే బ్రిటిష్ సర్కార్ మొగ్గు చూపింది. 1921 ఫిబ్రవరి 12న డ్యూక్ ఆఫ్ కానాట్ ప్రిన్స్ ఆర్థర్ కొత్త పార్లమెంటు భవనానికి శంకుస్థాపన చేశారు. ఆరేళ్లలో తయారైన ఈ భవనాన్ని 1927 జనవరి 19న అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో 144 పిల్లర్లతో తయారైన ఈ అందమైన భవంతి మధ్యలో సెంట్రల్‌హాల్, దాని పక్కనే మూడు అర్ధవృత్తాకార ఛాంబర్లు, చుట్టూ ఉద్యానవనంతో ఆకట్టుకునేలా నిర్మించారు. ఈ భవంతి ఆకృతికి మధ్యప్రదేశ్‌లోని చౌసత్ యోగిని దేవాలయాకృతి స్ఫూర్తి అంటారు. ఆ కాలంలో ఈ పార్లమెంటు భవనం దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. సెంట్రల్ హాల్ చుట్టూ ఉండే ఒక ఛాంబర్‌లో సంస్థానాధీశుల సభ, మరోదాంట్లో స్టేట్‌కౌన్సిల్, మూడోదాంట్లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉండేవి. ఈ లెజిస్లేటివ్ అసెంబ్లీలోనే 1929లో విప్లవకారుడు భగత్‌సింగ్, ఆయన సహచరుడు బతుకేశ్వర్‌దత్‌లు బాంబు విసిరి సంచలనం సృష్టించారు. స్వాతంత్ర్యానంతరం బ్రిటిస్ నుంచి అధికార మార్పిడి ఈ పార్లమెంటులోనే జరిగింది. అంతేకాదు కొత్త ఏర్పాట్లు జరిగేదాకా సుప్రీంకోర్టు కూడా ఛాంబర్ ఆఫ్‌ప్రిన్సెస్‌నుంచే కార్యకలాపాలు నిర్వహించింది. యూపిఎస్సీ కార్యాలయం కూడా పార్లమెంటులోనే ఉండేది. స్థలాభావాన్ని అధిగమించటం కోసం 1956లో పాత పార్లమెంటులో మరో రెండు అంతస్తులు నిర్మించారు. అయినా స్థలం సరిపోక అవస్థలు పడేవారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి ఈ భవనం కన్నీరు కారుస్తోందని వాపోయేవారు. 2001లో పాకిస్థాన్ దన్నుతో లష్కరే తోయిబా తీవ్రవాదుల దాడిని ఎదుర్కొందీ భవంతి.



## మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ

### మంత్రులకు శాఖల కేటాయింపు

**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. కొత్తగా 24 మంది శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బెంగళూరులోని రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఆరంభమైంది. గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లాట్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికెశివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తొలిదశలో వారిద్దరితో పాటు ఎనిమిదిమంది డాక్టర్‌జిపరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజెజార్జ్, ఎంబిపాటిల్, సతీష్ జార్కిహోలి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, జమీర్ అహ్మద్‌ఖాన్ మంత్రలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారికి శాఖలు ఇంకా కేటాయించలేదు. ఈ రోజు మంత్రివర్గాన్ని విస్తరించారు సిద్ధరామయ్య. కొత్తగా 24 మందిని తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. సిద్ధరామయ్య, డికె శివకుమార్ సహా ఇదివరకే ప్రమాణం చేసిన ఎనిమిది మందిని పరిగణలోకి తీసుకుంటే మొత్తం మంత్రుల సంఖ్య 34కు చేరినట్లయింది.



మంత్రివర్గ విస్తరణలో సిద్ధరామయ్య, డికెశివకుమార్ వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రమాణ స్వీకారం ముగిసిన కొద్దిసేపటికే వారికి శాఖలను కేటాయించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన మంత్రిత్వశాఖ జిఓ జారీ చేసింది. ఆర్థిక మంత్రిత్వశాఖను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన వద్దే ఉంచుకున్నారు. ఈ శాఖను వేరే వారెవరికీ కేటాయించలేదు. పాలన సంస్కరణలు, సమాచారం, ఇంటెలిజెన్స్ విభాగాలు, ఎవరికీ కేటాయించని శాఖలు ముఖ్యమంత్రి ఆధీనంలోనే ఉంటాయి.

## భారత్‌లో కాంబోడియారాజు మూడురోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మే 27:** కాంబోడియా రాజు నరోదామ్ సిహమోని భారత్‌లోమూడురోజులపర్యటనకు వస్తున్నారు. ఈనెల 29 నుంచి 31వ తేదీవరకూ ఆయన భారత్‌లోపర్యటిస్తారు. కాంబోడియా, భారత్‌లమధ్య దౌత్యసంబంధాలకు 70ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ఆయన పర్యటన ఇపుడు అత్యంతప్రాధాన్యతను సంతరించుకుంది.



విదేశాంగశాఖ కార్యదర్శి తూర్పుదేశాల వ్యవహారాల ప్రతినిధి సౌరభ్‌కుమార్‌మాట్లాడుతూ కాంబోడియన్ రాజుతోపాటు 27 మందిసభ్యులున్న ఉన్నతస్థాయి ప్రతినిధులబృందం, రాయల్‌ప్యాలెస్ మంత్రి, వియత్నాం సెనేట్ ఉపాధ్యక్షుడు, విదేశాంగశాఖ మంత్రి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. 1952నుంచి ఈ రెండుదేశాలమధ్య దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయి. 70 ఏళ్లపూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీతో భేటీ కావడంతోపాటు అనేక కీలక అంశాలపై చర్చలుజరుపుతారని తేలింది. సుమారు 60 సంవత్సరాల తర్వాత మొదటిసారి కాంబోడియా రాజు పర్యటన జరుగుతోంది. ప్రస్తుతరాజు తండ్రి 1963లో భారత్‌ను సందర్శించిన తర్వాత ఆదేశంనుంచి రాజకుటుంబీకులెవరూ భారత్‌లో పర్యటించలేదు. రాష్ట్రపతిభవన్‌లో ఆయనకు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలుకుతారు. 30వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే విందులో ఆయన పాల్గొంటారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులతో రాజు సమావేశాల్లో పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌లు కూడా కాంబోడియారాజును మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ స్మృతివనం వద్ద కాంబోడియా రాజు నివాళులర్పిస్తారని విదేశాంగ ప్రతినిధి తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు, ఆర్థికవనరులపరంగా రెండుదేశాలమధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ వెల్లడించింది. ఆర్థికవృద్ధి, రక్షణ, భద్రత రంగాల్లో పరస్పరసహకారం ఇప్పటికీ కొనసాగుతోందని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై పరస్పర అవగాహనతో ముందుకు పోతున్నట్లు కేంద్రం ప్రకటించింది. మానవ వనరుల వృద్ధి, సామర్థ్యం పెంపు అంశాలపైనా భారత్ కాండోడియాకు మద్దతిస్తోంది. కాంబోడియా అభివృద్ధి ప్రాజెక్టులకు భారత్ రాయితీతోకూడిన రుణాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా ఇస్తోంది. ప్రాచీన దేవాలయాలు అంగ్‌కార్‌వాట్, టాప్రోహ్మ్, ప్రీవిహార్ వంటి వాటి పునరుద్ధరణ, ఆధునీకరణకు భారత్ సహకారం అందిస్తోంది. భారత్ 1.5 మిలియన్ డాలర్ల నిధులు మైనింగ్ యంత్రాల కొనుగోలుకు గ్రాంట్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్లను రక్షణరంగ కొనుగోళ్లకుగాను ఎల్ఒసి ఇచ్చింది. రెండు దేశాల మధ్య వాణిజ్యం ఈ ఆర్థిక సంవత్సరంలో 366 మిలియన్ డాలర్లుగా ఉందని అంచనా. కాంబోడియాలో పెట్టుబడులుకూడా 11.5 కోట్ల డాలర్లుగా ఉంది. ఫార్మా, ఆటోమొబైల్స్, మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు ఎక్కువ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 424, మృతులు ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,89,341

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 424 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,341కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,223మంది కోలుకోగా 5259 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,859కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,110కి చేరగా, 80,20,185మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,740కి చేరింది. అందులో 68,31,785మంది కోలుకున్నారు. 71,924మంది మరణించారు.

## రాష్ట్రం మీదుగాహైదరాబాద్-కటక్‌లమధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

### - మరికొన్ని రైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 27 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్- కటక్- హైదరాబాద్‌ల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07165 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30, జూన్ 06, 13, 20, 27 తేదీల్లోమంగళవారం రాత్రి 8:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం సాయంత్రం 5:45 గంటలకు కటక్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కటక్ నుంచి హైద రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07166 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 31, జూన్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం రాత్రి 10:30 గంటలకు కటక్ నుంచి బయల్దేరి, గురువారం రాత్రి 9:00 గంటలకు హైదరాబాద్ చేరుకుటుంది. మార్గమధ్యంలో, సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూ రు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దు వ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పల స, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇల్లు వేలం!

**కీవ్, మే 27: రష్యా,** ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాదిన్నర కావస్తోంది. ఇప్పటివరకు ఇరు దేశాలు భీకరంగా పోరాటం సాగిస్తున్నాయి. యుద్ధంలో రష్యా బలగాలకు ఉక్రెయిన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో అలవోకగా విజయం సాధించవచ్చన్న పుతిన్ ఆకాంక్షలు నెరవేరలేదు. దీనికి తోడు యుద్ధాన్ని ఖండిస్తూ ప్రపంచదేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో పుతిన్ ఒంటరి వాడయ్యాడు. ఆర్థికంగానూ రష్యా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రష్యా విరాళాలు సేకరిస్తోంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌కు చెందిన వారి ఆస్తులను విక్రయించడం ప్రారంభించింది. వీటిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నివాసం కూడా ఉండటం గమనార్హం. ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో రష్యా దళాలు ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం రష్యా విక్రయించాలని భావిస్తున్న జెలెన్‌స్కీ నివాసం ఈ క్రిమియా ప్రాంతంలోనే ఉంది. అందుకే పుతిన్ ఈ సాహసం చేస్తున్నారు. క్రిమియాను ఆక్రమించుకున్న రష్యా దాన్ని పాలించేందుకు క్రిమియాకు చెందిన నేతను నియమించింది. ప్రస్తుతం ఆ క్రిమియా నేత విడుదల చేసిన వీడియోపై అంతర్జాతీయ మీడియా సంస్థ ఓ కథనాన్ని వెలువరించింది. క్రిమియాలో ఉక్రెయిన్ ఆస్తులను జాతీయ చేయాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ నిర్ణయించినట్లు ఆ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు చెందిన 57 ఆస్తులను జాతీయం చేయాలని స్థానిక ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వీడియోలో వెల్లడించారు. క్రిమియాలో ఉన్న ఆస్తులన్నింటిపైనా స్థానిక ప్రభుత్వానికే హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. క్రిమియాలో రష్యా శత్రువులకు ఆస్తులు ఉండకూడదని పేర్కొన్నారు. 2013లో క్రిమియాలోని తీరప్రాంతమైన లివాడియాలో జెలెన్‌స్కీ ఓ ఇంటిని కొనుగోలు చేశారు. దాన్ని ఆయన భార్య ఒలెనా జెలెన్‌స్కా పేరు మీదరిజిస్ట్రేషన్‌చేయించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో నివసించే జెలెన్‌స్కీ అప్పుడప్పుడూ విడిది కోసం క్రిమియాలోని ఇంటికి వెళ్లేవారు. క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత అక్కడికి వెళ్లడం సాధ్యం కాకపోవడంతో ఆ ఇల్లు ప్రస్తుతం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం దాని విలువ రూ.6.5 కోట్లకు పైగా ఉంటుందని అంచనావేశారు. జెలెన్‌స్కీ ఇంటితోపాటు మొత్తం 57 ఆస్తులను వేలం వేయనున్నారు. వాటి విక్రయం ద్వారా వచ్చిన నిధులను రష్యా ప్రారంభించిన ప్రత్యేక సైనిక చర్య కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.



## విపక్షాల బాయ్‌కాట్ నిర్ణయానికి నేను వ్యతిరేకం

### ఆజాద్‌పార్టీ చీఫ్ గులాంనబీ ఆజాద్



**రాజౌరి(కాశ్మీర్), మే 27:** పార్లమెంటునూతన భవన ప్రారంభోత్సవానికి 20 విపక్షాలు హాజరుకాకూడదన్న నిర్ణయం సమంజసం కాదని మాజీ కేంద్ర మంత్రి ప్రగతిశీల ప్రజాస్వామ్య ఆజాద్‌పార్టీ చీఫ్ గులామ్‌నబీ ఆజాద్ పేర్కొన్నారు. తానుకాని ఢిల్లీలో ఉండి ఉంటే కచ్చితంగా ప్రారంభోత్సవానికి హాజరయి ఉండేవాడినని చెప్పారు. ప్రతిపక్షాలు కూడా రికార్డు వ్యవధిలో ఈ పార్లమెంటు భవనం పూర్తిచేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసించాల్సింది పోయి బాయ్‌కాట్‌చేయడం సరైన నిర్ణయం కానేకాదని అన్నారు. విపక్షాలు బాయ్‌కాట్‌నిర్ణయానికి తాను పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగా ఉన్న కాలంనుంచి కూడా పార్లమెంటుకు కొత్త భవనం అవసరమని ప్రతిపాదించామని, 23 ఏళ్లక్రితం తాము కావాలనుకున్న భవనం ఇపుడు తమ కలలు సాకారం అయ్యాయన్నారు. అప్పటిప్రధాన మంత్రి పివి నరసింహారావు, శివరాజ్‌పాటిల్‌లతో చర్చించానని అన్నారు. ఒక మ్యాప్‌ను కూడా రూపొందిం చామని, అయితే పనులు మాత్రం ముం దుకు సాగలేద న్నారు. అతి పెద్ద పార్లమెంటు భవన సముదాయం రికార్డు కాలంలో పూర్తి చేయడం అందరూ ప్రశంసించాల్సిన విషయమన్నారు. ఎంపిలు కూడా పెరుగుతున్నారని, పాత భవనం ఎటూ సరిపోవడం లేదన్నారు. పార్లమెంటుభవనాలు వంటి వాటి నిర్మాణాలు సహజం గానే సుదీర్ఘ వ్యవధిలో నిర్మాణం అవుతాయని, అటువంటిది రికార్డు కాలంలో నిర్మించారని ఆజాద్ పేర్కొన్నారు. పార్లమెంటుభవనాన్ని ఎవరు ప్రారంభిస్తారన్నది ముఖ్యం కాదని, ప్రజలసమస్యలకు సంబంధించి విపక్షాలు లేవనెత్తాలని పేర్కొన్నారు. బిజెపియే రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపదిముర్మును ప్రతిపాదించిందని, విపక్షాలు అంతగౌరవమే ఉంటే ఆమెపై పోటీకి అభ్యర్థిని ఎందుకు దించారని ఆజాద్ ప్రశ్నిం చారు. అర్థం పర్థంలేని అంశాలను విపక్షాలు లేవనెత్తుతున్నాయన్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనకే రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థ

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను




సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, పక్కన జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకే వాలంటీర్ల వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నూతన సంప్రదాయాన్ని అమలుచేస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. సభలో విప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 280 మంది వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. సేవా వజ్ర అందుకున్న దారా వసంత్‌కుమార్, గాదె నాగమణిలను సభలో ఘనంగా సత్కరించారు. అలాగే సేవా మిత్ర అవార్డులు అందుకున్న ఐదుగురు వాలంటీర్లను ప్రశంశించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో కన్పించే అభివృద్ధి అంతా తన హయాంలో చేసినదేనని, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య హయాంలో జరిగిందేమీ లేదని ఉదయభాను విమర్శించారు. తాను ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడే మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసి బస్టాండ్, ఉక్కుకళా వేదిక, ధనంబోడులో మోడల్ కాలనీ, ప్రభుత్వవైద్యశాలను 30 పడకల నుండి 50 పడకలకు పెంపుదల, ముగ్గురు డాక్టర్ల నుండి 13 మంది డాక్టర్ల పెంపు, రూ.14 కోట్లతో జగ్గయ్యపేట-చిల్లకల్లు ఫోర్‌లైనర్ ప్రధాన రహదారి నిర్మాణం, పర్యాటక కేంద్రంగా రూ.10 కోట్ల నిధులతో ఊరచెర్వు ఆధునీకరణ, అభివృద్ధి, రూ.90 లక్షల వ్యయంతో రెండు అర్బన్‌హెల్త్ సెంటర్లను ఏర్పాటుచేసినట్లు గుర్తుచేశారు. టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, పట్టణంలో రెండు మినీ బైపాస్ రోడ్లను ఏర్పాటుచేశామని అన్నారు. టిటిడి కళ్యాణ మండపం, ఉక్కు కళావేదిక నిర్మించలేని అసమర్ధుడు మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య అంటూ ప్రత్యర్ధిని ఎత్తిపొడిచారు. విప్ ఉదయభాను సహకారంతో పట్టణంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కమిషనర్ నాగమల్లేశ్వరరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# అరెస్టు చేయొద్దు

≫వివేకానంద రెడ్డి హత్య కేసును సిబిఐ తన పద్ధతిలో సాగిస్తుందని, అవినాష్ రెడ్డి కోరుకున్నట్లుగా జరగదని అదనపు సోలిసిటర్ జనరల్ హైకోర్టుకు తెలిపారు. కేసు విచారణను ఆలస్యం చేయడం ద్వారా ఈ కేసులో లబ్ది పొందేందుకు అవినాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు సిబిఐ అనేక మందిని విచారించిందని, ఇందులో కొందరిని అరెస్టు చేసిందని, ఇందులో ఎవరికి ఎలాంటి ప్రత్యేకతను ఇవ్వలేదని, వీరికి లేని ప్రత్యేకత అవినాష్ రెడ్డికి మాత్రం ఎందుకు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు లో రకరకాల పిటిషన్లు వేస్తూ సిబిఐ విచారణకు ఆటంకాలు కలిగించడమే అవినాష్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు జోక్యం చేసుకుంటూ వివేకా హత్య విషయం అలావుంచితే సామాన్యుల విషయంలోనూ సిబిఐ ఇలాగే చేస్తుందా...? అని ప్రశ్నించింది. వివేకా హత్యకు అనేక ఉద్దేశాలే చెబుతు న్నారని, ఇందులో ప్రధాన కారణం ఏమిటని ప్రశ్నించింది. దీనికి సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ రాజకీయ ఉద్దేశాలవల్లే వివేకా హత్య జరిగిందని తెలిపారు. హత్యకు నెలరోజుల ముందుగానే కుట్ర ప్రారంభమయ్యిందని ఆయన హైకోర్టుకు తెలిపారు. వివేకానంద రెడ్డితో అవినాష్ రెడ్డి కుటుంబానికి విబేధాలున్నాయని, అప్పట్లో కడప ఎంపి టికెట్ విజయమ్మ లేదా షర్మిలకు ఇవ్వాలని వివేకానంద రెడ్డి అడిగారని, అయితే వివేకానంద రెడ్డిపై రాజకీయంగా పైచేయి సాధించాలని అవినాష్ రెడ్డి భా వించారని సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. ఎంఎల్‌ఎసి ఎన్నికల్లో వివేకానంద రెడ్డి ఓటమి వెనుక కుట్ర జరిగిందని, ఒకవేళ అవినాష్ రెడ్డి రాజకీయంగా శక్తిమం తుడే అయితే వివేకాను చంపాల్సి న అవసరం ఏమిటని సిబిఐ అదనపు సోలిసిటర్ ప్రశ్నించారు. ఇదే సమయంలో హైకోర్టు మరోసారి జోక్యం చేసుకుని వివేకా హత్య కే సులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేశారని, వీరి నుంచి ఎలాంటి సమాచారం తెలుసుకున్నారని ప్రశ్నించింది. దీనికి సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ కుట్రలో ప్రమేయం దృష్ట్యా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడిడ్లను అరెస్టు చేయడం జరిగిందని, అయితే వీరిద్దరు కస్టడీ విచారణకు సహకరించడం లేదని ఆయన తెలిపారు. శివశంకర్ రెడ్డి, గంగిరెడ్డిల ద్వారా అవినాష్ రెడ్డి ఈ కుట్రను అమలు చేశారని సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. వివేకానంద రెడ్డిపై కోపం వున్న వారిని గంగిరెడ్డి కుట్రలో లాగి ఆయను హత్య చేయించాడని ఆయన తెలిపారు. శత్రువుకు శత్రువు మిత్రుడనే విధానంలో భాగంగా కొం దరు కుమ్మక్కయ్యారని సిబిఐ అదనపు సోలిసిటర్ హైకోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డి నుంచే డబ్బులు వచ్చాయని, దస్తగిరి చెప్పాడని, అవినాష్ రెడ్డి డబ్బులు శివ శంకర్ రెడ్డికి ఇస్తే అతను గంగిరెడ్డి ఇచ్చాడని ఆయన తెలిపారు. నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి న అవసరం శివ శంకర్ రెడ్డికి ఏమి అవసరమని ఆయన ప్రశ్నించారు. అసలు శివశంకర్ రెడ్డి స్తోమత కూడా అంతకాదని సిబిఐ అదనపు సోలిసిటర్ వాదించారు. వివేకనంద రెడ్డి హత్య జరిగిన తరువాత ఆయన గదిని శుభ్రం చేశారని, సాక్ష్యాలు చెరిపేశారని ఆయన తెలిపారు. ఆ గదిలో రక్తాన్ని తుడిచివేసి, వివేకా ఒంటిపై గాయాలకు కట్లు కట్టారని ఆయన తెలిపారు. గాయాలు చూస్తే ఎవ రైనా హత్య అని చెబుతారని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. కాగా ఈ కేసులో సహ నిందితుడుగా చెబుతున్న అవినాష్ రెడ్డి ఫోన్ ను స్వాధీనం చేసుకు న్నారా...? అని హైకోర్టు సిబిఐని ప్రశ్నించింది. హత్య జరిగిన రోజున తెల్లవారుజామున అవినాష్ రెడ్డి ఎవరితో మాట్లాడారు...? అవినాష్ వాట్సాప్‌లో వున్న సమయ ంలో గంగిరెడ్డి వాట్సాప్ కూడా బిజీగా వుందా...? అని హైకోర్టు ప్రశ్నించిం ది. అవినాష్ రెడ్డి ఫోన్‌ను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు. విచారణ ఇంత నత్తనడకన ఎం దుకు సాగుతోందని హైకోర్టు ప్రశ్నించింది. దీనికి సిబిఐ సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ అవినాష్ వాట్సాప్ వాడినట్లు మాత్రమే గుర్తించమని, ఇందులోని నిజాల ను వెలికితీసేందుకు ఆయనను విచారించాలని అనుకుంటున్నట్లు సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బె యిల్‌పై ఈ నెల 31వ తేదీన తీర్పును ఇస్తామని, అప్పటి వరకు అవినాష్ రెడ్డిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సిబిఐని ఆదేశించింది.



# స్దానిక పరిస్థితులను బట్టే రాజకీయ పార్టీలతో పొత్తు

### సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

## - పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతే ప్రారంభించాలి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త పార్లమెంటు రాజ్యాంగబద్ధంగా రా ష్ట్రపతితో ప్రారంభించాలని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేసారు.ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలను పాటించకుండా ప్రధాని నరేంద్రమోడీ ప్రారభించడం దారుణమన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిరసనగానే సీపీఎంతో సహ 19 రాజకీయ పక్షాలు ఈ నెల 28న జరిగే పార్లమెంటు ప్రారంభ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామన్నారు.జాతీయ స్దాయిలో ఒక విధానంతో పనిచేసే సీపీఎం ఎన్నికల సమయాల్లో రాష్ట్రాల్లో ఉన్న స్దానిక పరిస్దితులకు అనుగుణంగా పొత్తులు పెట్టుకుంటుందని స్పష్టం చేసారు.విజయవాడ సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలకు సీతారాం ఏచూరి హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీతో పొత్తు అంశంపై ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ఇంకా స్పష్టత లేదన్నారు.చంద్రబాబు ఉదయం ఓ పార్టీతో, సాయంత్రం మరో పార్టీతో పొత్తులో ఉంటారన్నారు.ఆయన ఎప్పుడు ఏ పార్టీతో కలిసి ముందుకు నడుస్తారో ఆయనే స్పష్టత ఉండదన్నారు.గతంలో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనరుగా ఉన్న చంద్రబాబు తమతో ఉదయం సమావేశం నిర్వహించారన్నారు.సాయంత్రానికి వాజ్‌పేయ్‌తో కలిసి పొత్తు మాట్లాడుకున్నారు,ఆ తరువాత చంద్రబాబు వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నారన్నారు.ఆయన ఎప్పుడు ఎలా ఉంటారో చెప్పడం కష్టమన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్నారు.ఈ పరిస్దితుల్లో బిజెపిని వ్యతిరేకించే పార్టీలు సంఘటితంగా ముందుకు వెళ్ళవలసి వుందన్నారు.రూ.రెండువేలు నోట్లు రద్దు ఒక తుగ్లక్ చర్యగా సీతారాం ఏచూరి అభివర్ణించారు.దీనికి వెనుక బిజెపి కుట్ర ఉందన్నారు.త్వరలో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రాజకీయ కుట్రల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఆ పార్టీ ఎన్ని అక్రమాలు చేసినా ఈ పర్యాయం అధికారంలోకి రాదని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలపైన సీపీఎం పార్టీ నిర్దిష్టమై పోరాటాన్ని నిర్వహిస్తుందన్నారు,దేశ వ్యాప్తంగా సీపీఎం,సీపిఐ తదితర వామపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్వహిస్తున్నాయన్నారు.

# జూన్ 10 వరకు బదలీలు పొడిగించి న్యాయం చేయండి

## విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, ఏప్రియల్ 27, ప్రభాతువార్త' :**గ్రేడ్-2 విఆర్వోలు, పదిహేను వేల రూపాయలు జీతంతో దూరప్రాంతంలో పనిచేస్తూ ఇబ్బందులకు గురవుతున్నందున ఈ బదిలీల్లో తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, స్పష్టమైన ఆదేశాలిస్తూ బదిలీలు జూన్ 10 వరకు పొడిగించి అందరికి న్యాయం జరిగేలాగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏపి రాష్ట్ర విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జీవో నెంబర్ 71 ఇవ్వడం జరిగిందని, ఈ నెల 22 నుంచి 31వ తారీఖులోగా బదిలీలపై నిషేదం ఎత్తివేయడం జరిగిందన్నారు. 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకున్న వారికి తప్పనిసరిగా బదిలీలు చేయాలని, అలాగే రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకున్న వారికి కూడా రిక్వెస్ట్ బదిలీలకు అవకాశం కల్పించాలని విధి విదానాల ఖరారు చేస్తూ జీవో నెంబరు 71 ఇవ్వడం జరిగిందని తెలిప్పారు. గ్రామ రెవెన్యూ అధికారులకు బదిలీల్లో సరైన స్పష్టత లేకుండా ఇవ్వడంతో గ్రేడ్-1, గ్రేడ్-2 అని విభజిస్తూ జిల్లా అధికారులు బదిలీల విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రేడ్ 2 విఆర్వోలు బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటే మీకు బదిలీలకు అవకాశం లేదని గ్రేడ్-2 ఖాళీలు లేవని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ సిబ్బంది చెబుతున్నారని, ఈ మధ్యకాలంలో ఉమ్మడి జిల్లాలో బదిలీలకు అవకాశం కల్పించి ఎవరి సొంత జిల్లాలో దగ్గర మండలాల్లో విఆర్వోలకి బదిలీల్లో న్యాయం చేయాలని ఇప్పటికే సంఘం ఉన్నతాధికారులైన సిసిఎల్ఎ వారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. సిసిఎల్‌ఏ నెండు అన్ని జిల్లాల కలెక్టర్లకు 71 జీవో ప్రకారం బదిలీల్లో డిప్యూటీ తహసీల్దార్ నుండి గ్రేడ్ వన్ గ్రేడ్-2 విఆర్వోలు అందరికి బదిలీలకు అవకాశం ఇస్తూ మేము జారీ చేసిన ది.24-05-2023న మెమో ఇవ్వడం జరిగిందన్నారు. ఇపుడు బదిలీల విషయంలో గ్రేడ్1 వాళ్ల గ్రేడ్1కి, గ్రేడ్-2 వాళ్ళ, గ్రేడ్-2కు పోస్ట్ వేయాలని తెలిపి అవకాశం కల్పించకుండా అధికారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎవరి సొంత జిల్లాల్లో దగ్గరి మండలాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలని ఏపి విఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు కోరారు.

# నీతి ఆయోగ్‌కు 9 మంది సిఎంలు డుమ్మా

## వారు ప్రజల వాణిని వినిపించలేదన్న బిజెపి

**న్యూఢిల్లీ, మే 27:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి తొమ్మిది మంది ముఖ్యమంత్రులు హాజరుకాలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఆరోగ్యకారణాలరీత్యా హాజరుకాలేకపోతున్నట్లు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరుకాకపోవడానికి ఎలాంటిప్రత్యేక కారణాలను కూడా చూపించలేకపోయారు. అరవింద్‌కేజ్రీవాల్‌ప్రధాని లేఖరాస్తూ కేంద్రం ఇటీవల జారీచేసిన ఆర్డినెన్స్‌పట్ల నిరసన తెలుపుతూ ఈ సమావేశాన్ని బాయ్‌కాట్‌చేస్తున్నట్లు తెలిపారు. సహకార సమాఖ్యతత్వం అనేది దేశంలో ఒక జోక్‌గా మారిందని వివాదాస్పద ఆర్డినెన్స్‌ను బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం తీసుకురావడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈనెల 11వ తేద ఈసుప్రీంకోర్టు ఢిల్లీప్రభుత్వానికే కార్యనిర్వాహక నియంత్రణ ఉంటుందని, అధికారులపై పర్యవేక్షణ కూడా వారికే ఉంటుందని తీర్పుచెప్పింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్‌సమావేశానికి హాజరుకాకపోవడాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ కూడా లేఖరాసారు. పంజాబ్ పట్ల కేంద్రం ఎలాంటిశ్రద్ధచూపించడంలేదని, అందువల్లనే తాను హాజరు కావడంలేదని అన్నారు. గత ఏడాది సమావేశంలోముఖ్యమంత్రి గ్రామీణా భివృద్ధి నిధులు, వరిదుబ్బుల దగ్ధం, రైతుల ఆందోలన వంటి వాటిని లేవనెత్తామని, కేంద్రం ఎలాంటి చర్యలుచేపట్టలేదని ఆయన అన్నారు. ఈ సమావేశం కేవలం ఫోటోసెషన్‌గా మాత్రమే మారుతోందని ఆయన అన్నారు. అందువల్లనే ఈసమావేశానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నట్లుమాన్ తెలిపారు. ఇక తెలంగాణ సిఎం కెచంద్రశేఖర్‌రావు, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బీహార్ సిఎం నితీష్‌కుమార్‌లు కూడా ఈ సమావేశానికి హాజరుకాలేదు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకు ఈ మూడుపార్టీలు ఇతర విపక్షాలతోకలిసి కూటమి ఏర్పాటుకు కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎన్‌డిఎ, విపక్షాలకు రెండింటికీ దూరంగానే ఉంటున్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఆయన కూడా హాజరుకాలేదు. ఆయనకు ముందుగా ఏర్పాటుచేసుకున్న కీలక కార్యక్రమాలున్నందున ఈ సమావేశానికి రాలేదని సిఎం కార్యాలయం ప్రకటించింది. గైర్హాజరయిన ముఖ్యమంత్రులు ప్రజల వాణిని ఈ కీలక సమావేశంలో వినిపించలేకపోయారని, సుమారు వందకుపైగా అంశాలను ఈసమావేశంలో చర్చించాలని జాబితాచేసారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అంటేనే దేశ అభివృద్ధి ప్రాధాన్యతలు కలిగిన సంస్థ అని అర్ధమని, దేశ వ్యాప్తంగా అమలుచేసే విధివిధానాలకు రూపకల్పనచేసే సంస్థ అని ఇలాంటి కీలక సమావేశానికి హాజరుకాకపోవడం ప్రజల సమస్యలను పక్కనపెడుతున్నట్లేనని ఎద్దేవాచేసింది. నీతిఆయోగ్ సమావేశానికి రావడంలేదదంటే రాష్ట్ర అభివృద్ధిని బాయ్‌కాట్‌చేస్తున్నట్లనని కేంద్రమాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌పేర్కొన్నారు. వికసిత్‌భారత్ 2047, ఎంఎస్ఎంఇలపరిపుష్టికి ప్రత్యేకకార్యాచరణ, మౌలికవనరులు, పెట్టుబడులు, అనుమతులకు అతితక్కువ దరఖాస్తులు, మహిళ ఆసాధికారత, ఆరోగ్యం, పౌష్ఠికాహారం, వృత్తినైపుణ్యం, గతిశక్తి ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక మౌలిక వనరులు వంటివాటిపై ఈ సమావేశంలో కీలక చర్చలుజరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జరిపిన చర్చలు, నిర్ణయాల వివరాలను ఈ గైర్హాజరయిన రాష్ట్రాలకు అందే అవకాశం లేకుండాపోతోందన్నారు. ఉద్ధవ్‌థాకరే శివసేన ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ బిజెపియేతర ముఖ్యమంత్రులే ఈ సమావేశానికి హాజరుకావడంలేదన్నారు. దీని అర్థం కేంద్రం వారిని పట్టించుకోవడంలేదన్నారు.

# విషం చిమ్మిన కెమికల్ ఫ్యాక్టరీ

≫ఇన్‌స్పెక్టర్ రాజు, పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ప్రసాద్ ఆటోనగర్‌లోని ఎస్ఎల్ ఫార్మాసిటికల్ కెమికల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. తహసీల్దార్ నాగరాజు, పోలీస్ సిఐ జానకీరామ్, ఏఎస్ఐ శంకర్‌బాబు అధికారులకు తమ పరిశీలనలోని పలు అంశాల గురించి తెలియపర్చారు. అనంతరం ఆర్‌డిఓ రవీంద్రరావు, డిప్యూటి ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదకరమైన క్లోరిన్ వాయువును ట్రయల్ రన్ పేరుతో వినియోగిస్తుండా ఈప్రమాదం జరిగిందన్నారు. అధిక మోతాదులో గ్యాస్ లీక్ కావటంతో కార్మికులు అస్వస్థతతకు ప్రమాదానికి గురయ్యారన్నారు. అగ్నిమాపక అనుమతులు, ఫ్యాక్టరీస్‌కు సంబంధించిన అనుమతులు తీసుకోకుండా ఫ్యాక్టరీని రెండు నెలలుగా రన్‌చేస్తున్నారని వారు తెలిపారు. కనీసం ఫ్యాక్టరీ పేరుతో బోర్డు కూడా ఏర్పాటుచేయకుండా ప్రమాద నివారణ, భద్రతా నియమాలు పాటించకుండా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, యాసిడ్ కెమికల్ వేపన్‌ఱు న్యూట్రల్‌చేసే స్క్రబ్బర్‌ను కూడా ఏర్పాటుచేసుకోకుండా ఫైర్ హైడ్రేట్ లేకుండా ఫ్యాక్టరీని నడుపటం చట్టవ్యతిరేకమన్నారు. కార్మికులకు, సిబ్బందికి కనీస నైపుణ్యాలు కూడా లేవన్నారు. రసాయన పదార్ధాల ఎంఎస్‌డిఎస్, రక్షణ జాగ్రత్తల ఎస్ఒపిలు, కనీస జాగ్రత్త చర్యలు తీసుకోకుండా చివరికి ప్రధమ చికిత్స చేసే కిట్స్ కూడా లేకుండా కంపెనీని నిర్వహిస్తున్నారని అధికారులు తమ పరిశీలనలో నమోదుచేసుకున్నారు. సమగ్ర వివరాలతో నివేదిక అందిన అనంతరం అవసరమైతే ఈఫ్యాక్టరీని మూసివేస్తామని, అప్పటి వరకు ఫ్యాక్టరీ పనులు నిలుపుదలచేస్తూ ఆదేశాలిచ్చినట్లు వివరించారు. కాగా సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో నిబంధనలు పాటించని ఫ్యాక్టరీలపై అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ ప్రజలు అనేకమార్లు ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వదృష్టికి కాలుష్యం సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. చట్టవ్యతిరేకంగా కొనసాగుతున్న ఫ్యాక్టరీలపై ఇకనైనా కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కావన్నారు. తమ ప్రాంతంలోని గ్రీన్‌టెక్ కెమికల్ ఫ్యాక్టరీ కూడా విద్యార్ధులతో సహా గ్రామాస్తులకు తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. అధికారులు సహకరించి అనుమతుల్లేని, కనీస జాగ్రత్తలు పాటించని ఫ్యాక్టరీలపై అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విభిన్న రంగాల్లో విస్తృత పరిశోధకుడు సురవరం

- వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి
- వైభవంగా సురవరం ప్రతాపరెడ్డి జయంత్యుత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** సాహిత్య, పరిశోధన రంగాలతోపాటు సాంఘిక, రాజకీయ జీవనంలో ఆయన పాత్ర చాలా గొప్పదని, తరచి విశ్లేషించి లోతులకు పోతే ఒక వ్యక్తి తక్కువ సమయంలో ఎన్నో శాఖోపశాఖలుగా, విభాగాల్లో పనిచేయవచ్చని రుజువు చేశారని, భూగోళం నుండి ఖగోళం వరకు విభిన్నరంగాల్లో అధ్యయనం, పరిశోధనలు




సభలో ప్రసంగిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, శివారెడ్డి, చెన్నయ్య, కృష్ణవర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు

చేసిన ఏకైకవ్యక్తి సురవరం ప్రతారెడ్డి అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శ్లాఘించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ సారస్వత పరిషత్తు 80వ వార్షికోత్సవ సందర్భంగా 4రోజులపాటు పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి జరిగిన తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి జయంత్యుత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు సురవరం కుమారుడు, డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, విజ్ఞాన సురోవర ప్రచురణల అధిపతి కొండా లక్ష్మీకాంతరెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తదితరులతో కలిసి సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రసంగించారు. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యంలో ఎన్నో పరిశోధనలు జేశారని, రాజకీయవ్యవస్థను మదింపు జేశారని, తాను జీవిస్తున్న కాలానికి చాలా వందల సంవత్సరాల సాంఘిక జీవనాన్ని అధ్యయనంచేసి పండగలు, ఆచారాలు జీవనశైలి, పనిముట్లు, పాటలు ఆటలు కులాలు, వాటి వైషమ్యాలు రూపుమాపి మనుషులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చే మార్గాలపై కృషిచేశారన్నారు. ఆయనలోని సామాజిక కోణాన్ని అర్ధం జేసుకొంటేనే ఆయన్ను నూటికినూరువాళ్లు అర్ధం జేసుకొన్నట్లని స్పష్టం జేశారు. ప్రతాపరెడ్డి సాహిత్య శిఖరమేకాదు భిన్నరూపాల్లో ఎన్నో అధ్యాయాలు చేశారని, విజ్ఞానాన్ని ఆర్జించారని, సమ్మిళితమైన జ్ఞానంతో సమాజమార్పు కోసం పాటుపడ్డారని, సామాన్యుల కోసం పరితపించారని తెలివారు. ఆయనలోని భిన్నమైన కోణాలను, త్యాగాలను తెలుసుకున్ననాడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఎంతో ప్రతిభ కలిగిన ప్రతాపరెడ్డిని పరిగణనలోకి తీసుకోకుండా విస్మరించడం వల్లనే ఆయన మానసికక్షోభ, ఆవేదనకులోనై అకాల మరణం చెందారని స్పష్టం జేశారు. వందేళ్ల తెలంగాణకు ఒక సమగ్రమైన స్వరూపం ప్రతాపరెడ్డి జీవితచరిత్రపై మూడు గ్రంథాలను చదివితే భావితరాలకు పూర్తిగా అర్ధమవుతుందని, విజ్ఞన గ్రంథాలుగా ఉపయుక్తంగా ఉంటాయని నిరంజన్‌రెడ్డి తెలివారు. త్వరలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో ఒకరోజు వేలమంది సమక్షంలో వనపర్తిలోని పెద్దవేదికపై సురవరం మూడవ గ్రంథాన్ని పెద్దయెత్తున ఆవిష్కరింపజేసుకొందామన్నారు. ముందుగా జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఆధునిక తెలంగాణ అభ్యుదయానికి ప్రతాపరెడ్డి వైతాళికపాత్ర పోషించారన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ప్రతాపరెడ్డి ఒకరని, సురవరం జీవితం సాహిత్యంపై తాను పరిశోధన చేసిన సందర్భంలో ఆయన అసాధారణ ప్రతిభా సంపత్తిని తెలుసుకున్నానని పేర్కొన్నారు.

# ఖాతాదారులకు ఎస్‌బిఐ ఆఫర్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** దేశీయ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల కోసం ఎన్నో రకాల సేవలను అందిస్తోంది. తాజాగా ఎస్‌బిఐ తన ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా ఎవరైనా హోమ్ లోన్‌ను తీసుకోవాలని అనుకుంటే వారికి ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వడ్డీ రేట్లను తగ్గిస్తూ బ్యాంకు కీలక నిర్ణయం తీసకుంది. దీంతో కొత్తగా లోన్ తీసుకునే వారితో పాటు, ఇప్పటికే ఉన్న రుణాలను రెన్యువల్ చేసుకునే వారికి తగ్గించిన వడ్డీనే వర్తిస్తుందని స్పష్టం చేసింది. హోమ్ లోన్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 45 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గిస్తోంది.

# 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని 51 కోర్సులకు ఎన్‌బిఎ గుర్తింపు

## మరో 4 కాలేజీల్లో తనిఖీలు జరగాల్సి ఉంది

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కొన్ని ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్(ఎన్‌బీఏ) గుర్తింపు లభించింది. 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని 51 కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపును ఇచ్చింది. ఒక కాలేజీలో ఒక కోర్సుకు ఎన్‌బీఏ గుర్తింపు ఉండగా.. ఒక కాలేజీలో రెండు, మూడు ఇలా రాష్ట్రంలోనే పేరున్న మాసబ్ టాంక్ పాలిటెక్నిక్ కాలేజీలోని 5 కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించింది. పాలిటెక్నిక్ కాలేజీల్లోని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు గనుక ఉంటే.. కేంద్రం స్పాన్సర్ చేసే కేంద్ర స్కీమ్స్‌లో ప్రాధాన్యత ఇస్తారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు తేవడానికి ఎంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. అలా కృషి చేయడం వల్లనే ఇప్పటి వరకు 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కొన్ని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించిందని తెలిపారు. ఎన్‌బీఏ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న 4 కాలేజీల్లో తనిఖీలు జరగాల్సి ఉందని తెలిపారు. అలాగే ఇప్పటికే తని ఖీలు పూర్తయిన 14 కాలేజీల్లోని కొన్ని కోర్సులకు త్వరలోనే ఎన్‌బీఏ గుర్తింపు లభించనుంది. ఎన్‌బీఏ గుర్తింపును సాధించిన కోర్సుల్లో ఎక్కువగా మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజ నీరింగ్, ఆటో మొబైల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి.

# అడవుల రక్షణ, పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత

- ప్రత్యామ్నాయ అడవుల పెంపకం, కొత్త ఫారెస్టు బ్లాక్‌ల నోటిఫికేషన్
- కోతుల బెడద నివారణకు స్టెరిలైజేషన్ సెంటర్ల పెంపు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడవుల రక్షణ, పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అటవీశాఖ పనితీరు, పురోగతిపై సచివాలయంలో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణాకు హరితహారం ద్వారా ప్రభుత్వం పర్యావరణ రక్షణకు, అడవుల పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శాఖపరంగా అన్ని రంగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు రావడం సంతోషకరంగా ఉందన్నారు. బిడి కార్మికులకు సేకరణ చార్జీలు, బోనస్ ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఖాతాలకు చెల్లింపు ప్రక్రియన అధికారులకు కలిసి మంత్రి ప్రారంభించారు. సుమారు లక్ష మంది లబ్ధిదారులకు రూ.220 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. హరితహారాన్ని విజయవంతం చేసి, గణనీయంగా పచ్చదనం శాతం పెరిగేందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బంది, భాగస్వాములు అవడంపై మంత్రి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ అభివృద్ధి పనులకు అటవీ భూములను వినియోగించుకున్నప్పుడు ప్రత్యామ్నాయ భూముల్లో కంపా నిధుల ద్వారా అడవులను అభివృద్ధి చేస్తున్న రాష్ట్రాల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామన్నారు. ఈ రంకంగా 135 కొత్త అటవీ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తూ సుమారు 14వేల ఎకరాల అడవిని సృష్టించడంతో పాటు, ఆ అటవీ బ్లాక్‌లను ప్రభుత్వం ద్వారా నోటిఫై కూడా చేయడం ఒక రికార్డు అన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో కోతుల బెడద అధికంగా ఉందని, రైతులు కూడా ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. నిర్మల్‌లో నెలకొల్పిన స్టెరిలైజేషన్ సెంటర్ తరహాలో దశల వారీగా అన్ని జిల్లాలకు విస్తరించాలన్నారు. అవసరమైతే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పిసిసిఎఫ్‌ను కోరారు. కవ్వాల్ టైగర్ రిజర్వు నుంచి గ్రామాల తరలిపు పురోగతి, గోదావరి పరీవాహక ప్రాంతాలలో టైగర్ కారిడార్ల విస్తృతిపై చర్చించారు. అటవీ నేరాల అదుపులో కఠినంగా ఉండాలని, అవసరం అయితే పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని పడి కేసులు పెట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు.

అటవీశాఖలో ఖాళీల భర్తీని టిఎస్‌పిఎస్‌తో సంప్రదింపులు ద్వారా త్వరగా రిక్రూట్‌మెంట్ జరిగేలా చూడాలన్నారు. వీలున్న అన్ని ప్రాంతాలలో బాధ్యతాయుతమైన ఏకో టూరిజాన్ని ప్రోత్సాహించాలన్నారు. శాఖా పరంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని, పదేళ్ల ప్రగతిని అన్ని వర్గాలకు వివరించాలన్నారు. జూన్ 19 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ హరితోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పిసిసిఎఫ్ ఆర్ఎం దోబ్రియాల్, అటవీ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖరరెడ్డి, అటవీ జాయింట్‌సెక్రటరీ ఎం. ప్రశాంతి, పిసిసిఎఫ్‌లు లోకేష్‌జైస్వాల్, ఎలూసింగ్ మేరు, ఎంసి పర్గెయిన్, అదనపు పిసిసిఎఫ్‌లు భగవత్, ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి సిఎం పెద్దపీట



కోకాపేట్‌లో జరిగిన పద్మశాలీ ఆత్మగౌరవ భవన భూమి పూజ సభావేదికపై ప్రసంగిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- ఘనంగా పద్మశాలీల ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమిపూజ

**హైదరాబాద్ (నార్సింగి), మే 27, ప్రభాతవార్త :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు కష్టపడుతున్నారని, బడ్జెట్‌లో ఈ వర్గాలకు పెద్దపీట వేశారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో పద్మశాలీ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీశ్‌రావు మాట్లాడుతూ రాజధాని నగరంలో పద్మశాలీలకు రూ.150 కోట్ల విలువచేసే రెండున్నర ఎకరాల భూమితోపాటు భవన నిర్మాణానికి రూ.5 కోట్లు సిఎం కెసిఆర్ కేటాయించారని స్పష్టం చేశారు.

పద్మశాలీలకు ఈ సంవత్సరం బతుకమ్మ చీరల కోసం రూ.350 కోట్లను కేటాయించామని, ఇప్పటివరకు నేత కార్మికుల సంక్షేమాభివృద్ధికి రూ.5,800 కోట్లను ఖర్చు చేశామని స్పష్టం చేశారు. నేతన్నలకు కార్పొరేషన్లు, బోర్డులు ఏర్పాటుచేసి బీమా, సబ్సిడీలు, పించన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం వారిపై జీఎస్‌టిని విధించ దంతోపాటు జాతీయ జెండాల తయారీలో ఆ కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన పదవులను వదులుకొని తుదిశ్వాస వదిలే వరకు పోరాడారని, ఆయన నుంచి స్ఫూర్తి పొందే సిఎం కెసిఆర్ తనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన అన్ని పదవులు వదులుకొని ఉద్యమించి, స్వరాష్ట్రం సాధించి పెట్టారన్నారు. బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి సముచిత స్థానం కల్పించామన్నారు. అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలువాలని, వచ్చే ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

అనంతరం మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ప్రభుత్వాలన్నీ బీసీ కులాల ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారని, సిఎం కేసీఆర్ మాత్రం ఆత్మగౌరవ భవనాలు కట్టిస్తూ, వేల కోట్ల రూపాయలను వారి సంక్షేమాభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. 350 గురుకులాలు ఏర్పాటుచేసి, అణగారిన వర్గాల బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తున్నారన్నారు.

ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతన్న, నేతన్నలు రెండు కళ్ల వంటి వారన్నారు. ఒకరు అన్నం పెడుతుంటే మరొకరు గుడ్డలు ఇస్తున్నారని తెలిపారు. ఉద్యమం సమయంలో సిఎం కెసిఆర్ నేతన్నల కోసం జోలె పట్టుకొని డబ్బులు తెచ్చి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు బతుకమ్మ చీరలు తయారుచేసే పనిని వారికి ఇచ్చి ఉపాధి పెంచారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వరంగల్ మేయర్ సుధారాణి, పలువురు పద్మశాలీ కుల సంఘం పెద్దలు, నార్సింగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్‌ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్‌లతోపాటు వందలాది మంది పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.



ముగింపు వేడుకల్లో ప్రసంగిస్తున్న చినజీయర్‌స్వామి

## రామకృష్ణ మిషన్ సేవలు మరువలేనివి

### త్రిదండి చినజీయర్‌స్వామి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 27, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా రామకృష్ణ మిషన్ అందిస్తున్న సేవలు మరువలేనివని పద్మభూషణ్ త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. శనివారం దోమలగూడలోని రామకృష్ణమఠంలో రామకృష్ణ మిషన్ 125 సంవత్సరాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చినజీయర్‌స్వామి మాట్లాడుతూ రామానుజాచార్యుడు ఆనాడే నిమ్న జాతులకు దేవాలయ ప్రవేశం చేయించి, అందరినీ సమానంగా ఆదరించారని గుర్తు చేశారు. భారత సనాతన సంప్రదాయాలను, సంస్కృతిని అందరికీ తెలియచేశారని అన్నారు. ఈ సందర్భంగా 11వ శతాబ్దిలో రామానుజాచార్యుడు ప్రతిపాదించిన వేదాంత దర్శనం విశిష్టాద్వైతం గురించి వివరించారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అద్వైతం సిద్ధాంతం గురించి అమెరికా ఆర్ష విద్య గురుకులం ఉపాధ్యక్షులు స్వామి తత్వవిదానంద సరస్వతి, ద్వైత సిద్ధాంతం గురించి కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య వీర నారాయణ, ఎన్.కే.పాండురంగి వివరించగా రామకృష్ణ వివేకానంద వేదాంత సంప్రదాయాల గురించి బేలూరు రామకృష్ణ మిషన్ వివేకానంద ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన స్వామి ఆత్మప్రియానంద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డీజీపీ అంజనీకుమార్, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటులో నిర్లక్ష్యం

### ప్రభుత్వ అధీనంలోనే విద్యుత్ సరఫరా

### బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** బీబీనగర్ ఏయిమ్స్ నిర్మాణం తుది దశకు చేరుకుందని, ఈ నేపథ్యంలో పేద రోగులకు ఆధునిక వైద్యం అందించే విషయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఉండాలంటే సబ్‌స్టేషన్ ఒక్కటే మార్గమని బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి, విద్యుత్ సరఫరా అనేది రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో 33/11 సబ్‌స్టేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్ తదితర పరికరాల సేకరణను యాజమాన్యం ప్రారంభించిందన్నారు. దీని కోసం రూ.1360కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ పరికరాలు సక్రమంగా పనిచేయాలనంటే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రత్యేక సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ఎయిమ్స్-బీబీనగర్ యాజమాన్యం ఇప్పటికే ప్రభుత్వానికి లేఖలు రాసిందని, అయినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. సబ్ ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగిన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

## కల్తీ లేని ఉత్పత్తులే ప్రభుత్వ లక్ష్యం

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** కల్తీ లేని ఉత్పత్తులే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో విజయ బ్రాండ్ వంట నూనెలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ఉత్పత్తులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన విజయ బ్రాండ్ వంట నూనెలను అందరూ ఆదరించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, రైతు బజార్లలో ఔట్ లెట్ల ఏర్పాకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయిల్ ఫెడ్ ఏటా వెయ్యి కోట్ల రూపాయల లావాదేవీలతో, 100 కోట్ల లాభాల్లో ఉందని తెలిపారు.

## గోబెల్స్ ప్రచారానికి వారసులు మీరు, సిఎం

### మంత్రి హరీశ్‌రావును ప్రశ్నించిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** గోబెల్స్ ప్రచారానికి అసలు సిసలు వారసులు మీరు, మీ ముఖ్యమంత్రి అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రగతిపై ప్రతిపక్షాలు చేసేది గోబెల్స్ ప్రచారం అయితే తొమ్మిది సంవత్సరాలుగా అబద్ధాల పాలన చేసే మిమ్మల్ని ఏమనాలి హరీశ్‌రావుగారూ అంటూ ప్రశ్నించారు. బంగారు తనక అని చెప్పి 4.50 లక్షల కోట్లు అప్పుల కుప్ప చేశారన్నారు. అంత అప్పు చేసినా రుణమాఫీకి డబ్బులేదు, డబుల్ బెడ్ రూం ఇళ్లకు డబ్బులేదు, కొత్త పెన్షనలకు డబ్బులేదు, చిరవకు జీతాలు ఇవ్వడానికి దిక్కులేని పరిస్థితి అన్నారు. మీరు చేసిన అప్పులకు రూ.30వేల కోట్ల మిత్తిలే కట్టాలన్నారు. వెనుకబాటు నుంచి రాష్ట్రాన్ని మీ ధనదాహంతో అంధకారంలోకి నెట్టారన్నారు. మీ అరాచకాలను ప్రశ్నిస్తే అరెస్టులు, గృహ నిర్బంధాలు అన్నారు. మీ గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టి దొంగల పాలనను అంతం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.



గండిపేటలోని యూనియన్ బ్యాంక్ పైఅంతస్తులో ఎగిసి పడుతున్న మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

### గండిపేట్‌లోని యూనియన్ బ్యాంక్‌లో

## భారీ అగ్నిప్రమాదం

### పెద్దఎత్తున ఆస్తి నష్టం

**హైదరాబాద్ (నార్సింగి), మే 27, ప్రభాతవార్త :** శనివారం ఉదయం రంగారెడ్డి జిల్లా గండిపేటలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగింది. అగ్నిమాపక, మున్సిపల్, పోలీసు విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే... గండిపేటలోని యూనియన్ బ్యాంక్ పైన ఉన్న 3,4.అంస్థులలలో యూజుడ్ ఎట్ డాట్ కామ్ ఆఫీసు ఉంది. ఈ ఆఫీసులో ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల రిపేయిర్, రీసేల్ నడుస్తుంటుంది. శనివారం ఉదయం ఒక్కసారిగా మూడో అంతస్థులో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడడంతో స్థానికులు గుర్తించి 100.కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన నార్సింగి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, నార్సింగి మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 4.ఫైర్ ఇంజన్‌లు పెద్ద ఎత్తున నీటిని చల్లి మంటలను అదుపులోకి తెచ్చాయి. కింది అంతస్థులోనే యూనియన్ బ్యాంక్ ఉండడంతో అధికారులు డబ్బులు ఎక్కడ కాలిపోతాయోనని ఆందోళన చెందారు. కిందికి మంటలు వ్యాపించకుండా పకడ్బంధీ చర్యలు తీసుకున్నారు. బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వచ్చి డబ్బులను హెడ్ ఆఫీసుకు తరలించినట్లు తెలిసింది. 3.4,అంతస్థులలోనే పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగింది. సకాలంలో అధికారులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం జరిగిన భవనానికి కేవలం ఒకే వైపు నుంచి ఫైర్ అధికారులు నీటిని చల్లగలిగారు. మిగితా మూడు వైపులకు వెళ్లే వీలు లేకపోవడంతో మంటలు అదుపులోకి తీసుకు రావడానికి సమయం పట్టింది.

### కర్ణాటకలో బిజెపి మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తేస్తామంటే

## సిఎం కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదు?

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** కర్ణాటకలో బిజెపి మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తేస్తామంటే సిఎం కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు వినోద్‌రెడ్డి, నిరంజన్, ఫిరోజ్‌ఖాన్, కార్పోరేటర్ విజయారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వి.హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీలో గొప్ప మార్పు కనిపిస్తుందన్నారు. లారీలో ప్రయాణించి వారి సాధక బాధకాలు తెలుసుకుంటున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ఉన్న సమస్యపై రాహుల్‌గాంధీ గొంతెత్తి మాట్లాడుతున్నారన్నారు. బిసి ప్రధానమంత్రి అని చెప్పుకునే మోడి కనీసం కేంద్రం బిసి శాఖను ఏర్పాటు చేయలేకపోయిందన్నారు. కుల గణన చేయడానికి బిజెపి బయపడుతుందన్నారు. మేము అధికారంలోకి రాగానే జనగణన చేపడతామని చెప్పారు. బిఆర్ఎస్ ఎందుకు కులగణన గురించి మాట్లాడటం లేదన్నారు. జీతాలకు డబ్బులు లేవు కానీ, బిసి బంధు ఇస్తాననడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రయోజనం కోసం ప్రభుత్వం డబ్బును కెసిఆర్ ఖర్చు పెడుతున్నారన్నారు. బిసిలకు 40శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. బిసి గర్జనకు రావాలని సిద్దరామయ్యను ఆహ్వానిస్తున్నామని, మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. కర్ణాటకలో రిజర్వేషన్లు ఎత్తేస్తామని ప్రకటిస్తే అసదుద్దిన్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కెసిఆర్, అసదుద్దిన్ ఇద్దరు ఒక్కటే అన్నారు.

## లిక్కర్ స్కాంపై చర్చకే కెసిఆర్‌తో కేజ్రీవాల్ భేటీ

### ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇక్కడ కెసిఆర్, అక్కడ మోడీ జిమ్మిక్కులు

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం గురించి చర్చించేందుకు తెలంగాణ సిఎం కెసిఆర్, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ భేటి అయ్యారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇక్కడ సిఎం కెసిఆర్, అక్కడ ప్రధాని మోడిలు జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. పార్లమెంటు వ్యవస్థపై బిజెపి చిత్తవుద్ధి ఏమిటో చర్చకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై మోడికి విశ్వాసం ఉందా అంటూ ప్రశ్నించారు. ప్రజలు తిరగడబడితే నల్ల చట్టాల విషయంలో బిజెపితోక ముడించిందో, భవిష్యత్తులో బిజెపి పరిస్థితి ఇక అంతే అన్నారు. బిజెపి పాలన మాకొద్దు అని జనం చేతులు ఎత్తి దండం పెడుతున్నారన్నారు. దేశంలో ఆర్డినెన్స్‌ల ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బిజెపి ప్రభుత్వం అన్నారు. పార్లమెంటు భవనం ఏదైనా బిజెపి అప్రజాస్వామిక పాలనలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నల్లధనం తెస్తామని చెప్పారు అది ఏమైందని ప్రశ్నించారు. పార్లమెంటులో నల్లధనం గురించి చర్చించే దమ్ము బిజెపికి ఉందా అన్నారు. ఉద్యోగాల గురించి డిబేట్ చేసే ధైర్యం మోడికి ఉందా అంటూ ప్రశ్నించారు. ఆదానీ కంపెనీలలో పెట్టుబడుల గురించి మాట్లాడట మంటే మోడికి ఎందుకు భయపడు తున్నారన్నారు. మోడి లాంటి వారికి పార్లమెంటుపై నమ్మకం లేని వ్యక్తికి పార్లమెంటు కొత్త భవనం అయితే ఏంటి? పాతభవనం అయితే ఏమిటనన్నారు. లిక్కర్ స్కాం గురించి చర్చించేందుకు కెసిఆర్, కేజ్రీవాల్ భేటీ అయ్యారని, కేజ్రీవాల్ పక్కనే ఉండే అన్న హజారే ఎటుపోయారంటూ ప్రశ్నించారు.

## బిసిలకు 40శాతం రిజర్వేషన్లపై పిఎసిలో నిర్ణయం హర్షణీయం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశంలో బిసిలకు 40శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ఈ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం హర్షించదగినదన్నారు. ఇటీవలే రాహుల్‌గాంధీ జనగణణ చేయాలని లేఖ రాశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని డిగమండ్ చేశారు. బీసి ప్రధానమంత్రి అని చెప్పుకునే మోడి కనీసం కేంద్రం బిసి శాఖను ఏర్పాటు చేయలేకపోయారు. కులగణణ చేయడానికి బిజెపి బయపడుతుందన్నారు. కానీ మేము అధికారంలోకి రాగానే జనగణన చేపడతామని రాహుల్‌హామి ఇచ్చారు. బిఆర్ఎస్ ఎందుకు కులగణన గురించి మాట్లాడటం లేదన్నారు. జీతాలకు డబ్బులు లేవు కానీ, బిసి బంధు ఇస్తాననడం కెసిఆర్ బిసిలను మోసం చేయడమే అన్నారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రయోజనం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ డబ్బును కెసిఆర్ ఖర్చు పెడుతున్నారన్నారు. కెసిఆర్‌కు, మోడికి చిత్తశుద్ది ఉంటే బిసిలకు 40శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.





సికిందరాబాద్ స్టేషన్ నుంచి ప్రారంభిస్తున్న ఐదో భారత్‌గౌరవ్ రైలు

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 5వ భారత్‌గౌరవ్ రైలు ప్రారంభం

**హైదరాబాద్ (మెట్టుగూడ), మే 27, ప్రభాతవార్త:** టూరిస్ట్ సర్క్యూట్ ట్రెన్‌గా రెండు తెలుగు రాష్ట్రాల ట్రైన్ ప్రాయాణికుల నుంచి మంచి ఆధరణ పొందుతున్న భారత్ గౌరవ్ రైలు ఐదవ ట్రిప్పును అధికారులు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి శనివారం ప్రారంభించారు. భారత్ గౌరవ్ ట్రైన్‌ను నాలుగు ట్రిప్పులు పంపి విజయవంతంగా నడుస్తుండటంతో మరో భారత్ గౌరవ్ ట్రైన్ ట్రిప్‌ను దక్షిణ మధ్యరైల్వే అధికారులు ప్రారంభించారు. ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.ఆర్.కె రెడ్డి జెండా ఊపీ ప్రారంభించారు. అంతకు ముందు ప్రయాణికులకు ఆన్ బోర్డు క్యాటరింగ్ సౌకర్యాలను ఆయన పరిశీలించి టూర్ ప్యాకేజీ వివరాలను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కాగా ఈ ట్రైన్ రెండు తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు దేశంలోని తూర్పు, ఉత్తర భాగంలోని కొన్ని పురాతన, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు రైల్వే ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుంది. కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట మొదలైన 8 ప్రదేశాల ప్రయాణికులు ఈ ట్రైన్ ద్వార ఎక్కేందుకు, దిగేందుకు సౌకార్యాన్ని అందిస్తుంది. 8 రాత్రులు 9 పగల్ల వ్యవధిలో పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ వంటి ఆధ్యాతిక ప్రదేశాలకు తీసుకెళ్లుతారు. ఈ సందర్బంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ భారత్ గౌర్ టూరిస్ట్ రైలుకు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. పర్యాటక ప్రయాణికుల కోరికలను అత్యత అనుకూలమైన రీతిలో ఈ ట్రైన్ నెరవేరుస్తుందన్నారు. సాంస్కృతికంగా, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు ప్రయాణికులకు ఈ ట్రైన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పాటు ఐఆర్‌సిటీసీ గ్రూప్ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అబద్ధాలు, దోపిడీకి తొమ్మిదేళ్లు

- ఏఐసిసి అధికార ప్రతినిధి కన్నయ్యకుమార్

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి అబద్ధాల ప్రభుత్వానికి, దోపిడీకి తొమ్మిది సంవత్సరాలు నిండిందని ఎఐసిసి అధికార ప్రతినిధి కన్నయ్యకుమార్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల శివసేనారెడ్డి, బెల్లయ్యనాయక్, రోహిన్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖరరెడ్డిలతో కలిసి మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది సవాళ్లు అనే పుస్తకాన్ని ఏఐసిసి తరుపున ప్రచురించామన్నారు. నౌ పాల్, నౌ సవాల్ అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. మోడీ మాట్లాఇన మాటల్లో నుంచే ఈ తొమ్మిది సవాళ్లను ప్రశ్నిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి ప్రభుత్వం అనడం కంటే మోడి ప్రభుత్వం అనడమే కరెక్టు అన్నారు. 100 రోజుల్లో నల్లధనం బయటకి తీస్తామనిఅన్నారు. అధికారంలోకి వస్తే 100 స్మార్ట్ సిటీలు నిర్మిస్తామన్నారు. మహిళల భద్రత ఉంటుందన్నారు. కానీ ఎక్కడా లేదన్నారు. తొమ్మిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం చేసింది ఏమిటని ప్రశ్నించారు. మేం వేసే తొమ్మిది ప్రశ్నలకు కేవలం మా తరుపున కాదు, దేశ ప్రజల తరుపున అడుగుతామన్నారు. తప్పులు చేసిన వాళ్లంతా బిజెపి వాషింగ్ మిషన్‌లోకి వెళ్లి పవిత్రంగా మారుతున్నారన్నారు. ఆధాని అభివృద్దే దేశ అభివృద్ధి అనుకుంటున్నారన్నారు. రైతులు అభివృద్ధి అవుతుంటే అమిత్ షా తన కొడుకుని రైతుగా ఎందుకు చేయలేదన్నారు. మేకిన్ ఇండియా విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మోడి ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతుందన్నారు. మోడి ప్రధాని అయిన తరువాత పేదవాళ్ల సంఖ్య పెరిగిందన్నారు. ఆదానీ షెల్ కంపెనీల్లో పెట్టుబడులు ఎవరివో ఎందుకు చెప్పడం లేదన్నారు.

తొమ్మిది సంవత్సరాలలో మోడి ఒక్క మీడియా సమావేశం నిర్వహించలేదన్నారు. బిజెపి వాళ్లు కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకం అంటామని, కానీ మిత్ర రాజకీయాలకు వ్యతిరేక అని చెప్పలేదన్నారు. పుల్వామా ఘటనకి ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించినా ప్రభుత్వం వినలేదన్నారు. ఓబిసి అని చెప్పుకునే ప్రధాని కులగణనకు ఎందుకు ఒప్పుకోవడం లేదన్నారు. మై పార్లమెట్ మై ఫ్రైడ్ అంటున్న మోడి మన పార్లమెట్ మన ఫ్రైడ్ అనలేకపోతున్నాడు అన్నారు. పిఎం కేర్ ఫండ్ పిఎం కోసమే ఏర్పాటు చేశారని, అందుకే వివరాలు బయటకు చెప్పడం లేదన్నారు.

కరోనా వ్యాక్సిన్ కోసం డబ్బులను పెట్రోల్ రేట్ల నుంచి లాగుతున్నారన్నారు. మోడి విశ్వగురువు అయ్యారనే నినాదంతో బిజెపి ఈసారి ఎన్నికలకు వెళ్తుందన్నారు.

# ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ?

- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్
- అమరవీరుల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు
- టిఎస్‌పిఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** తెలంగాణలో గత తొమ్మి దేళ్లకుపైగా నియంత పాలన, ఫామ్‌హౌస్ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయానికి రాకుండానే లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ప్రభుత్వం సీక్రెట్ జీవోలు, చీకటి ఒప్పందాలతో నడుస్తుందని, అసెంబ్లీ సాక్షిగా హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తానన్న హామీ గాలికి కొట్టుకుపోయిందని, అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో వారి కుటుంబాలకు న్యాయం జరుగనేలేదని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేస్తానన్న కెసిఆర్ అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లయినా రుణమాఫీ చేయలేదని, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్ర లీకేజీలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారుల హస్తం, ఆగని రైతుల ఆత్మహత్యలు, మత్స్యకార సంఘాలను బడా కాంట్రాక్టర్ల చేతిలోపెట్టి పేద ముదిరాజ్, గంగపుత్రుల పొట్ట కొట్టింది వాస్తవం కాదా అని శనివారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు.

ధరణి పోర్టల్ ఎవరి ప్రయోజనాల కోసం తెచ్చారు.. ఎంతమంది పేదల అసైండ్ భూమిని నిషేధిత జాబితాలో చేర్చారో తెలపాలని, గిరిజనులు, ఆదివాసీలకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతామన్న హామీ నెరవేర్చలేదని, వారి పోడు పట్టాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాకారమై గడచిన పదేళ్లలో ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలని నిలదీస్తూ వీటిని బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీలో కమిషన్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఎఐలను ఎందుకు అరెస్టుచేసి జైలుకు పంపలేదని ప్రశ్నిస్తూ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బోర్డును వెంటనే రద్దుచేయాలని, ఆ తర్వాతనే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించాలన్నారు. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం శ్వేపత్రం విడుదల చేయాలని, నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్న అమ్మకందారులపై ఎందుకు పిడి కేసులు నమోదు చేయడంలేదో సమాధానం చెప్పాలని ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. రైతుబంధు ద్వారా భూస్వాములకు ఎన్నికోట్లు ఇచ్చారో. పేదరైతులకు ఎంతిచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న దళితులను పోలీసులు చిత్రహింసలు పెట్టినమాట వాస్తవం కాదా అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ యుగంధర్‌పై ఎమ్మెల్యే అనుచరులు హత్యాయత్నానికి పాల్పడిందని, దీనివెనుక ప్రభుత్వ పెద్దల హస్తముందని ఆయన ఆరోపించారు. సాంస్కృతిక సారథి పేరుతో కవులు, కళాకారులు, రచయితలు కెసిఆర్ చేతిలో బంధీలయ్యారన్నారు. సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సాంబశివగౌడ్, డా. వెంకటేష్‌చౌహాన్, కొంగరి అరుణక్వీన్ తదితరులు పాల్గొన్నారు.





మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, సాంబశివగౌడ్, వెంకటేష్, అరుణ



# ధోనీ వర్సెస్ పాండ్యా

## తుదిపోరులో విజేత ఎవరు?

### నేడు అహ్మదాబాద్‌లో ఫైనల్‌మ్యాచ్

**అహ్మదాబాద్:** రెండునెలలుగాక్రికెట్ అభిమానులను ఎంతో అలరించిన ఐపిఎల్ 2023 16వ సీజన్ ముగింపుదశకు చేరిం ది. విజేతను వెల్లడించే మహాసమరం నరేంద్రమోడీ స్టేడి యంలో జరగబోతోంది. దిగ్గజ టీమ్‌లు చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ రెడీ అయ్యాయి. ఐదోసారి కప్‌గెలిచి ధోనీసేన ముంబయి రికార్డును సమంచేయాలనిచూస్తోంది. వరుసగా రెండోసారి కప్ గెలిచేందుకు హార్ధిక్‌సేన పట్టుదలతో ఉంది. గతసీజన్‌లో నిరాశపరిచిన చెన్నై జట్టు ఈసారి అనూ హ్యంగా పుంజుకుందంటే అందుకు ధోనీయే కారణం. తనదైన వ్యూహాలతో జట్టును విజయపథంలో నడిపించాడు. లీగ్‌దశలో రెండోస్థానంలో నిలిచిన ఆజట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు వచ్చింది. టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచింది. రుతురాజ్ గైక్వాడ్, డేవన్ కాన్వేల ఓపెనింగ్ భాగస్వామ్యమే చెన్నైకి అతిపెద్ద బలం. ఫైనల్‌లో గెలిచేందుకు ఈజంట మరోసారి అద్భుత ఆటను చూపించాలి. శివమ్‌దూబె రవీంద్రజడేజా, రహానెలతో మిడిల్ ఆర్డర్ పటిష్ఠంగా ఉంది. ఫినిషర్‌గా ధోనీ సత్తాచాటేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంది. క్వాలిఫయర్‌లో గుజరాత్‌ను ఓడించినా జట్టును తక్కువగా అంచనావేయలేం. షమీ మోహిత్‌శర్మ, అప్గాన్‌స్పిన్‌ద్వయం రషీద్‌ఖాన్, నూర్‌అహ్మద్‌ల బౌలింగ్ ఎదుర్కొనేందుకు మంచి ప్రణాళికలు అత్యవసరం. ఇక అరంగేట్రం సీజన్‌నుంచి ఇప్పటివరకూ అన్నివిభాగాల్లో రాణిస్తున్న గుజరాత్ జట్టు క్వాలిఫయర్‌వన్‌లో చెన్నైపైఓడిపోయినా తిరిగిపుంజుకుని ఆదే జట్టుతో ఫైనల్‌కు సిద్ధం అయింది. సులువుగా శతకాలు చేస్తూ రికార్డులు చెరిపేస్తూ మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌మరోసారి రాణిస్తే ఫైనల్‌లో తిరుగుండదు. ఇక వృద్ధిమాన్ సాహాకూడా సహకరిస్తున్నాడు. ముంబయి మ్యాచ్లఓ సాయిసుదర్శన్‌కూడా మంచి ట్యాలెంట్‌చూపాడు. విజయ్‌శంకర్, హార్ధిక్ పాండ్యకూడా విజయాల్లో భాగంగా ఉన్నాడు. గుజరాత్ బౌలింగ్ దాడి మెరుగ్గాఉంది. పర్పుల్‌క్యాప్‌రేసులో జిటి బౌలర్లే ఉన్నారు. షమీ 28 వికెట్లు, రషీద్‌ఖాన్ 27 వికెట్లు, మోహిత్‌శర్మ 24 వికెట్లతో ఈరేసులో ఉన్నారు. ఇక ముంబయితో మ్యాచ్‌లో మోహిత్‌శర్మ ఐదు వికెట్లతో సత్తా చూపించాడు. అరెంజ్‌క్యాప్ ఎటూ 851పరుగులతో శుభ్‌మన్‌గిల్‌వద్దనే ఉంది. అరంగేట్రం సీజన్‌తరహాలోనే గుజరాత్ ఈసీజన్‌లో సత్తాచూపింది. పదివిజయాలతో పాయింట్లపట్టికలోఅగ్రస్థానంలోనిలతిచి ప్లేఆఫ్స్‌కు దూసుకొచ్చింది. చెన్నైతో తొలిక్వాలిఫయర్ ఓడినా రెండో క్వాలిఫయర్‌లో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. ఇక చెన్నై క్వాలిఫయర్‌లో జిటిని ఓడించి టోర్నీ విజేత తన లక్ష్యంగా చాటిచెప్పింది. ఈసీజన్‌లో తొలిమ్యాచ్ గుజరాత్, చెన్నై జట్లమధ్యనే జరిగింది. అలాగే ఇపుడు ఫైనల్ మ్యాచ్‌కూడా ఈ రెండుజట్లమధ్యనే సాగుతోంది. ఎవరు విజేతగా నిలిచినా ఈసీజన్‌లో ఎన్నో అద్భుతఘట్టాలు ఆవిష్కృతం అయ్యాయని చెప్పగలం.

# అట్టహాసంగా ఐపిఎల్‌ముగింపు వేడుకలు

**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఫైనల్ వేడుకలను బిసిసిఐ అట్టహాసంగా ముగించేందుకు సన్నాహాలు చేసింది. సుమారు రెండునెలలపాటుసాగిన ఈ టోర్నీ ఇక ఫైనల్‌మ్యాచ్‌తో ముగుస్తుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో ఈ వేడుకలను అదిరిపోయేలా నిర్వహించాలనిచూస్తున్నారు. గత ఏడాది ఇదే స్టేడియంలో ఐపిఎల్ 15 ఫైనల్‌జరిగింది. రాజస్థాన్‌రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరులో గుజరాత్ జట్టు గెలిచింది. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీతకారుడు ఎఆర్‌రెహ్మాన్, బాలీవుడ్ నటుడు రణవీర్‌సింగ్‌లు స్టేడియంలోని ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించారు. ఈ ఏడాది వేడుకలు కూడా వారినిరిప్పించేందుకు బిసిసిఐ ప్రయత్నిస్తోంది. ఇప్పటివరకూ అయితే స్పష్టత రాలేదు. ఇక 16వ సీజన్ ఆరంభ వేడుకల్లో అరిజిత్‌సింగ్, తమన్నాభాటియా, రష్మిక మందన్నా ప్రేక్షకులను అలరించారు. ఐపిఎల్‌ముగింపు వేడుకలకు కనీసం ఎర్రగానీతితో సెల్రిటీలను తీసుకురావాలని ఇపుడు బిసిసిఐ యోచిస్తోంది. అయితే ఎవరెవరు హాజరవుతారన్నది మాత్రం నిర్ధారణకాలేదు. ర్యాపర్స్ కింగ్ డివైన్ డివిన్,న్యూక్లియ ఉదయన్‌సాగర్, కింగ్ అర్జన్‌కుమార్ వంటివారితోపాటు తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన జొనితా గాంధీలు కూడా వస్తున్నారు. గల్లిబాయ్‌ద్వారా డివిన్ గుర్తింపుపొందాడు. ముగింపు వేడుకలు మ్యాచ్‌ప్రారంభానికి ముందే జరుగుతాయి. కానీ ఈసారి మ్యాచ్‌ప్రారంభానికి ముందు కొన్ని ఇన్నింగ్స్ తర్వాత కొన్ని ప్రదర్శనలు ఉంటాయి. తొలుత డివిన్, న్యూక్లియర్‌ప్రదర్శన ఆ తర్వాత కింగ్, జొనితా గాంధీలు మరో ఇన్నింగ్స్ తర్వాత అలరిస్తారు.

# వర్షం వస్తే ఫైనల్ విజేత ఎలా?

## నేటి ఫైనల్‌మ్యాచ్‌పై నెటిజన్ల శోధన

**అహ్మదాబాద్:** ఐపిఎల్ సీజన్ ముగింపుదశకు చేరింది. ఆదివారం నగరంలోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ఐపిఎల్ విజేతమ్యాచ్ ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తలపడుతున్నాయి. ఎవరు గెలిస్తే వారిదే ట్రోఫీకైవసం అవుతుంది. క్వాలిఫయర్ వన్ మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి చెన్నైటీమ్ ఫైనల్‌కు చేరుకోగా, ముంబయి ఇండియన్స్‌ను క్వాలిఫయర్2లో ఓడించి తుదిపోరుకు గుజరాత్ టైటాన్స్ అర్హత సాధించింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ చెన్నై జట్లు ఢీకొడం ఇది మూడోసారి. ఇప్పటికే చెరొక మ్యాచ్‌లో గెలిచాయి. అహ్మదాబాద్‌పరిసరాల్లో ఆదివారం వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌జరిగే సమయంలో వర్షం 20శాతం మాత్రమే ఛాన్స్‌ఉన్ వాతావరణ శాఖ చెపుతోంది. కానీ ముంబయి గుజరాత్‌మ్యాచ్‌కు వర్షం కొంత అంతరాయం కలిగించింది. సుమారు 45 నిమిషాలు టాస్ ఆలస్యంగా వేసారు. అలాగే గేమ్‌ను కూడా అరగంట ఆలస్యంగాప్రారంభించారు.20 ఓవర్ల మ్యాచ్‌జరిగి గుజరాత్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచింది. ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తే పరిస్థితి ఏమిటన్న అంశంపై అంచనాలు జోరందుకున్నాయి. వర్షంతో 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే కనీసం ఐదు ఓవర్ల గేమ్‌ను ఆడిస్తారు. అలాకూడా సాధ్యపడకపోతే లీగ్‌దశలో మెరరగైన ప్రదర్శన చూపించిన గుజరాత్ టైటాన్స్ టీమ్ విజేతగా నిలుస్తుంది. ఐపిఎల్ 2022సీజన్‌లో గుజరాత్ జట్టు విజేతగా నిలిచింది. మబరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్‌కూడా ఇప్పటికే నాలుగు సార్లు టైటిల్ గెలిచింది.

# మొన్న రాహుల్... నిన్న ఇషాన్ కిషన్



## డబ్ల్యుటిసి ఫైనల్‌కు గాయాల బెడద

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ లీగ్‌ముగిసిన కొన్ని రోజుల్లోనే టీమిండియా ప్రతిష్ఠాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతోంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ఈ మ్యాచ్ జరుగుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కోసం ఇప్పటికే ఇరుదేశాలు తమ టీమ్‌లను ప్రకటించాయి. రోహిత్‌శర్మ సారథ్యంలో టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో ఆడుతుంది. ఇప్పటికే స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ మహ్మద్‌సిరాజ్‌సహా కొందరుక్రికెటర్లు లండన్‌చేరుకున్నారు.ఐపిఎల్‌పూర్తయితే అంతా ఈ మ్యాచ్‌కోసం వెళతారు. ఈమ్యాచ్‌కు ముందు భారత్‌జట్టును గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే ప్రధానపేసర్ బుమ్రా బ్యాటర్ కెఎల్‌రాహుల్ దూరం అయ్యారు. కొందరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది. ఈపరిస్థితుల్లో డబ్ల్యుటిసి ఫైనల్‌కుప్రకటించిన జట్టులో ఉన్న ఇషాన్‌కిషన్‌కూడా గాయపడటం టీమ్‌మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. క్వాలిఫయర్‌టు మ్యాచ్‌లో ఎడమచేతివాటం బ్యాటర్ ఇషాన్‌కిషన్ గాయపడ్డాడు. గుజరాత్ బ్యాటింగ్ సమయంలో 16వ ఓవర్ పూర్తయినతర్వాతస్ట్రైకింగ్ ఎండ్‌వైపు వెళుతున్న కిషన్‌ను అనుకోకుండా ముంబయి పేసర్‌క్రిస్ జోర్డాన్ ఢీకొట్టాడు. క్యాప్‌తలపైకి ఎత్తేందుకు జోర్డాన్‌చేయిపైకి ఎత్తగా అటుగా వస్తున్న కిషన్ కంటికి బలంగా తాకింది. దీనితో కిషన్ మళ్లీ మైదానంలోకనిపించలేదు. ఇక గాయపడిన కెఎల్‌రాహుల్‌స్థానంలో ఫైనల్‌కు కిషన్‌ను ఎంపికచేస్తే ఆతడుసైతం గాయాలబారినపడ్డాడు. గాయం తీవ్రతపై పూర్తిసమాచారం వచ్చాకే కిషన్ లండన్ వెళతాడని అంచనా. కాగా ఈ టెస్ట్‌ఫైనల్‌కోసం టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లను ఎంపికచేసిన సంగతితెలిసిందే. స్టాండ్‌బై ప్లేయర్లుగా రుతురాజ్ గైక్వాడ్, ముఖేష్‌కుమార్,సూర్యకుమార్ యాదవ్‌లను సెలక్టర్లు ఎంపికచేసారు.

# విజేతకు రూ.20 కోట్లు ప్రైజ్‌మనీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వజిఏతగా నిలిచిన జట్టుకు రూ.20 కోట్ల నగదు బహుమతి దక్కుతోంది. రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.13 కోట్లు అందచేస్తారు. క్వాలిఫయర్‌దశలో నిష్క్రమించిన ముంబయి, లక్నో జట్లకు కూడా క్యాష్‌ప్రైజ్ దక్కుతుంది. క్వాలిఫయర్2లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించిన ముంబయి ఇండియనన్స్ జట్టుకు రూ ఏడు కోట్లు, ఎలిమినేటర్‌లో పరాజయం పాలయిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు రూ.6.5 కోట్లు అందనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 ఎడిషన్‌కోసం మొత్తంగా రూ.46.5 కోట్లు కేటాయించారు. అందులోభాగంగా ఐపిఎల్ 16వ సీజన్‌లో ఏఏ టీమ్‌కు ఎన్నికోట్లు దక్కుతాయన్న వివరాలు కూడా వెల్లడి అయ్యాయి.

సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ హోల్డర్ ఎక్కువ పరుగుల వీరుడికి రూ.15 లక్షలు, అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్ పర్పుల్‌క్యాప్ హోల్డర్‌కు రూ.15 లక్షలు, సూపర్‌స్ట్రైకర్ అవార్డు గెలుచుకున్న బ్యాటర్‌కు రూ.15 లక్షలు, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్‌దిసీజన్‌కు రూ.20 లక్షలు, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్‌ది సీజన్‌కు రూ.12 లక్షలు అందుతాయి. ప్రారంభం సీజన్ 2008లో విజేతకు 4.8 కోట్లు ఇచ్చారు.రన్నరప్‌కు 2.4 కోట్లు దక్కాయి. ఈప్రైజ్‌మనీ మొత్తం నిర్వాహకులు క్రమంగాపెంచుకుంటూ వచ్చారు. గత ఏడాది టైటిల్ గెలిచిన గుజరాత్‌జట్టు 20 కోట్లు, రన్నరప్‌గా నిలిచిన రాజస్థాన్‌కు రూ.13కోట్లు వచ్చాయి.

# ఐపిఎల్‌ముంగిట ధోనీ అరుదైన రికార్డు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అరుదైన రికార్డుకు సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ ఒకే ఒక్క అడుగుదూరంలో ఉన్నాడు. ఇప్పటికే సిఎస్కే టీమ్ ఐపిఎల్ ఫైనల్‌కు చేరుకోగా ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో టైటిల్‌పోరులో తలపడుతోంది. ఆ మ్యాచ్‌లో ధోనీ ఒక రికార్డుకూడా సాధించనున్నాడు. 2008నుంచి ఐపిఎల్ ఆడుతున్న ధోనీ ఇప్పటివరకూ 249 మ్యాచ్‌లు ఆడాడు. ఆదివారం జరిగే ఫైనల్ వ్యక్తిగతంగా ధోనీకి 250వ మ్యాచ్.ఐపిఎల్ 16ఏళ్ల సీజన్‌లో 250 మ్యాచ్‌లు ఆడిన మొదటి క్రికెటర్ రికార్డును అందుకుంటున్నాడు. ఈ రికార్డులో ధోనీ తర్వాత రోహిత్‌శర్మ 243మ్యాచ్‌లు, దినేశ్‌కార్తీక్ 242, విరాట్‌కోహ్లీ 237, రవీంద్ర జడేజా 225 మ్యాచ్‌లతో వరుసగా టాప్‌ఐదులో కొనసాగుతున్నారు. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఇప్పటివరకూ నాలుగుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. 2010, 2011, 2018, 2021లో ధోనీ కెప్టెన్సీలోని సిఎస్కే ట్రోఫీని సాధించింది. ఇప్పటివరకూ ఐదుసార్లు ఒక్క ముంబయి జట్టు మాత్రమే గెలిచింది. ఇపుడు ఐదోసారి ట్రోఫీ గెలిచేందుకు సిఎస్కే పట్టుదలతో ఉంది. ఆదివారం మ్యాచ్‌లో చెన్నై గెలిస్తే రోహిత్‌శర్మ సరసన ధోనీకూడా నిలుస్తాడు. ఐపిఎల్ 2023 క్వాలిఫయర్2లో ఓడిపోయిన ముంబయి ఇండియనన్స టోర్నీనుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

# వాణిజ్యం

# మోడీ 9యేళ్ల పాలనలో స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలే..

**ముంబై, మే 27:** ప్రధానిగా మోడీ తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్ల పనితీరు ఎలా ఉంది. అసలు ఇన్వెస్టర్ల సంపద ఎంత మేర పెరిగిందో తెలుసుకుందాం.



పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి కరోనా మహమ్మారి వంటి అనేక కారణాల మధ్య దలాల్ స్ట్రీట్ 9 యేళ్ల ప్రయాణం గడిచింది. ఈ క్రమంలో ప్రధానిగా మోడీ రెండు పర్యాయాలు దేశానికి సేవలు అందించారు. ఈ కాలంలో నిఫ్టీ-50 సూచి దాదాపు రెండు రెట్లు పెరిగింది. ఇదే క్రమంలో మార్కెట్ కేపిటలైజేషన్ మూడు రెట్లు పెరిగి రూ.28 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే 2014-23 మధ్య కాలంలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీల్లో 49.21 బిలియన్ డాలర్ల మేర నికర కొనుగోళ్లు జరిపారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 9 యేళ్ల కాలంలో రూ.7 లక్షల కోట్లను కుమ్మరించారు. కేవలం 2020 సంవత్సరం మాత్రమే వారు నికర అమ్మకందారులుగా ఉన్నారు. ముఖ్యంగా ఈ కాలంలో కరోనా మహమ్మారి తెచ్చిన సవాళ్లను భారత్ అధిగమించి ముందుకు సాగుతున్న తరుణంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు చేపట్టిన చర్యలు ఫలితాలిస్తున్నాయి. వడ్డీరేట్ల పెంపు గరిష్టస్థాయికి చేరుకోవడం, అధిక ఫ్రీక్వెన్సీ సూచికలు సానుకూలంగా ఉండడంతో మనీ మేనేజర్లు భారత ఈక్విటీ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. మోడీ హయాంలో ఇన్వెస్టర్లకు అత్యుత్తమ రాబడినిచ్చిన రంగాలను పరిశీలిస్తే, ఐటి అగ్రస్థానంలో నిలిచింది. తొమ్మిదేళ్ల కాలంలో నిఫ్టీ ఐటి సూచి ఏకంగా 219శాతం పెరిగింది. ఈజాబితాలో బ్యాంకులు, ఆర్థిక సేవలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 9యేళ్లలో నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 216 శాతం, బ్యాంకు నిఫ్టీ 190 శాతం లాభ పడ్డాయి.

# రెండు వేల నోట్ల వినియోగం తక్కువే!

**న్యూఢిల్లీ, మే 27:** రూ.2వేల నోటును ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన తర్వాత, గతంలో నోట్ల రద్దు సమయంలో అంతటి ఇబ్బంది తలెత్తలేదు. దీనికి ప్రధాన కారణం ఏమిటో ఓ సర్వేలో తేల్చి చెప్పింది. భారతీయులలో మూడింట రెండు వంతుల మంది ప్రజల వద్ద కనీసం ఒక్క 2వేల కరెన్సీ నోటు కూడా లేదని అందులో తేలింది. అధికవిలువ కలిగిన నోటు వినియోగం తగ్గుతోందని ఆర్‌బిఐ చేసిన ప్రకటన కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తోంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 64శాతం మంది తమ వద్ద 2వేల నోటు లేదని తెలిపారు. 6శాతం మంది తమ వద్ద లక్ష కంటే ఎక్కువ పెద్దనోటు రూపంలో ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఈ సర్వేలో మొత్తం 12,121 మంది పాల్గొన్నారు. సమాధానమిచ్చిన వారిలో 15 శాతం మంది వద్ద 20వేల వరకు, 7శాతం మంది వద్ద 20నుంచి 40వేల మధ్య, 6శాతం మంది వద్ద 40వేల నుంచి లక్ష విలువైన 2వేల నోట్లు ఉన్నట్లు చెప్పారు. దేశంలోని 341 జిల్లాల్లోని భారతీయుల నుంచి తమ సర్వేకు 57వేలకుపైగా స్పందనలు వచ్చినట్లు లోకల్ సర్కిల్స్ తెలిపింది. వారిలో 64శాతం పురుషులు కాగా మిగిలినవారు మహిళలు. 2వేల నోటును ఉపసంహరణ కోసం మే 19న ఆర్‌బిఐ ప్రకటన విడుదలచేసిన తర్వాత 91శాతం మంది విక్రేతలు దానిని అంగీకరించడం కష్టంగా ఉన్నట్లు తన సర్వేలో తేలినట్లు పేర్కొంది.

# పిఆర్ సుందర్‌కు సెబి షాక్

**ముంబై, మే 27:** మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) రిజిస్ట్రేషన్ లేకుండా పెట్టుబడి సలహాలు ఇస్తూ, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల కారణంగా ఫైనాన్షియల్ ఫిన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్‌పై సెబి ఆగ్రహం వ్యక్తం చేసింది. పెట్టుబడి సలహా ఇవ్వడానికి, సెబి రెగ్యులేషన్ 2013 ప్రకారం ఒక వ్యక్తి లేదా సంస్థ పెట్టుబడి సలహాదారుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ పిఆర్ సుందర్ ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా సలహాలు ఇస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో రూ.6కోట్ల జరిమానా చెల్లింపుతో పాటు, ఒక యేడాది పాటు ఎలాంటి సెక్యూరిటీ లావాదేవీలు నిర్వహించకుండా సెబి నిషేధం విధించింది. ఈ వ్యవహారంలో పిఆర్ సుందర్, మార్కెట్ రెగ్యులేటరీతో ఒక సెటిల్‌మెంట్‌కు వచ్చారు. దీని ప్రకారం, పిఆర్ సుందర్‌కు చెందినటువంటి మూడు కంపెనీలు పొందిన లాభాన్ని మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లించేందుకు అంగీకరించాయి. మూడు కంపెనీలు ఒక్కోటి రూ.15 లక్షలకు పైగా అమౌంట్‌ను 12శాతం వడ్డీతో సహా మొత్తం రూ.6 కోట్లకుపైగా చెల్లించనున్నాయి. దీని గురించి గతంలో పిఆర్ సుందర్, అతని కంపెనీ మన్యుసన్ కన్సల్టింగ్, కో-ప్రమోటర్ మంగయార్‌కరసికి సెబి షోకాజ్ నోటీసులు జారీచేసింది. తాజాగా ఇప్పుడు చర్యలు తీసుకుంది. చెన్నైకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నాడు. టెలిగ్రాం, వివిధ సోషల్ మీడియా సైట్ల ద్వారా ప్యాకేజీలతో పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇస్తుంటారు. అయితే ఆయన తప్పుడు ట్రేడింగ్ కాల్స్ ఇస్తున్నారని, అలాగే దీనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని, పైగా సలహాల కోసం భారీగా ఫీజులు వసూలు చేస్తారని పలువురు సెబీకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతోపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తగిన శాస్తి జరిగిందని కామెంట్లు చేస్తున్నారు.



# క్షీణించిన క్రూడాయిల్ ధరలు

**ముంబై, మే 27:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్యారెల్ ఒక్కొంటికి 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇదివరకు 78 నుంచి 80 డాలర్ల వరకు ట్రేడింగ్ నమోదైంది. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్ ఒక్కొంటికి 77.12 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీ డియట్‌లో బ్యారెల్ రేటు 72.87 డాలర్లు. క్రూడాయిల్ బ్యారెల్ ధర 75-80 డాలర్ల మధ్యే కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్ప ట్లేదు. క్రూడాయిల్ ధర కదలికలకు అనుగుణంగా వాటి రేట్లను సవరించే అవకాశాలు లేకపోలేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్‌ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62 గా నమోదైంది. ముంబైలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.03, డీజిల్ ధర రూ.92.76గా నమోదైంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా రికార్డయింది. అహ్మదా బాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర లీటరుకు రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర 94.04 రూపాయలుగా నమోదైంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర 107.87 రూపాయలు, డీజిల్ ధర 96.67 రూపాయలు, నోయిడాలో పెట్రోల్ ధర 96.79 రూపాయలు,, డీజిల్‌ధర 89.96 రూపాయలు, గురుగావ్‌లో పెట్రోల్ ధర 97.18 రూపాయలు, డీజిల్ ధర రూ.90.05గా నమోదైంది.

# మొబైల్ యూజర్లకు 'దామ్' మాల్‌వేర్ పరేషాన్

**న్యూఢిల్లీ, మే 27:** ఆండ్రాయిడ్ మాల్‌వేర్ 'దామ్'తో ముప్పు పొంది ఉందని కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. ఈ వైరస్ మొబైల్ ఫోన్లలోకి చొరపబడిముఖ్యమైన సమాచారాన్ని హ్యాక్ చేస్తుందని, కాల్ రికార్డులు, కాంటాక్టులు, హిస్టరీ, కెమెరా తదితరాలను తన అధీనం లోకి తీసుకుంటుందని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు మొబైల్ వినియోగదారులు జాగ్రత్త వహించాలని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దని కోరింది. సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లను కూడా బోల్తా కొట్టించి, అందుకు అనుగుణంగా రాన్‌సమ్‌వేర్‌ను డెవలప్ చేసుకునే సామర్థ్యం ఈ మాల్‌వేర్‌కు ఉందని ది ఇండియా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు, ఫిషింగ్, హ్యాకింగ్‌ల నుంచి సైబర్ స్పేస్‌ను రక్షించేందుకు ఈ విభాగం కృషి చేస్తుంది. ఒకసారి దామ్ మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత మొబైల్ సెక్యూరిటీ వ్యవస్థను మభ్యపెడుతుంది. డేటాను తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స్ తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స్ తదితర కీలక సమాచారాన్ని దొంగలిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ ప్రాసెస్‌ను నిలిపేస్తుంది. కాల్ డేటాను కూడా హ్యాక్ చేస్తుందని సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తెలిపింది. సమాచారం మొత్తాన్ని తస్కరించిన తర్వాత దానిని 'ఇఎన్‌సి' ఫార్మాట్ ఎన్‌క్రిప్ట్ చేసుకొని, ఒరిజినల్ డేటాను డిలీట్ చేస్తుందని పేర్కొంది. దీని బారినపడకుండా ఉండాలంటే అనుమానాస్పద యుఆర్‌ఎల్స్‌ను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా మెసేజ్ చేస్తే స్పందించవద్దని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ కోరింది.




# తలకిందులైన ఝున్‌ఝున్‌వాలా స్టాక్స్

**ముంబై, మే 27:** దివంగత స్టాక్ మార్కెట్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆలోచనలు ఇన్వెస్టర్లను నడిపిస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ ఆయన ఇన్వెస్ట్ చేసిన కంపెనీలను, పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఫాలో అవుతూనే ఉన్నారు. ఈక్రమంలో రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఫ్యామిలీ పెట్టుబడులు పెట్టిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజే షేర్ల ధర ఏకంగా 10శాతం మేర పడిపోయింది. కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సంపద ఆవిరైంది. ఇన్సూరెన్స్ స్టాక్ క్షీణత కారణంగా రేఖా ఝున్‌ఝున్‌వాలా ఒక్క రోజే ఏకంగా రూ.500 కోట్లు పోగొట్టుకున్నారు. పైగా రేఖా సంస్థ ఈ కంపెనీకి అతిపెద్ద ప్రమోటర్లలో ఒకరుగా ఉన్నారు. వారాంతపు ట్రేడింగ్ ముగిసే సమయానికి స్టాక్ ధర రూ.534.95గా నిలిచింది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ మార్చి షేర్‌హోల్డింగ్ ప్రకారం, రేఖా ఝున్‌ఝున్‌వాలా తన భర్త రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 14.25 శాతంతో పాటు 3.07 శాతం వాటాలను కలిగి ఉన్నారు. అంటే ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి స్టార్ హెల్త్‌లో మొత్తంగా 17.32శాతం వాటా ఉంది.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 27:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. కొండెక్కి కూర్చున్న బంగారం ధరలు కాస్త దిగి వస్తున్నాయి. బంగారం ధరలు శనివారం వరుసగా మూడో రోజు తగ్గాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది మంచి అవకాశం అని చెబుతున్నారు నిపుణులు. ఇటీవల కాలంలో అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సంవత్సరం ధరలు దాదాపు ఆరంభం నుంచి కొండెక్కి కూర్చున్నాయి. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశీయంగా బంగారం ధరలు శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.55,550గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ట్రేడవుతోంది. రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,650, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,750గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,600లుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,650గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.60,600లుగా నమోదయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14